సాహితీ గత వారంరోజుల పై టెలిస్కోప్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-11-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 297, పేజీలు : 10+4 వెల : 8.00


వచ్చే బడ్జెట్‌లో 400 వందే భారత్ రైళ్లు

మహిళలపై రామ్‌దేవ్ బాబా వివాదాస్పద వ్యాఖ్యలు

5లో



## ఆర్టికల్ 3తోనే తెలంగాణ సాకారం

### రాజ్యాంగ దినోత్సవంలో గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్26:** రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 తోనే తెలంగాణ కల సాకారమైందని గవర్నర్ తమిళిసై అన్నారు. ఇతర దేశాలకు మన రాజ్యాంగం స్ఫూర్తిగా నిలిచిందని చెప్పారు. శనివారంనాడు రాజ్‌భవన్‌లో జరిగిన రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో గవర్నర్ తమిళిసై పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా మాట్లాడిన గవర్నర్ తమిళిసై మన దేశలో రాజ్యాంగమే సుప్రీం అని వివరించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువలను పాటించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన తమ హక్కులను పొందుతూ.. కాపాడుకుంటూ.. విధులను పాటించాలని గవర్నర్ తమిళిసై ప్రజలను కోరారు.



## 28 నుంచి సంజయ్ ఐదో విడత పాదయాత్ర

### 20 రోజులు, 222 కిలోమీటర్లు

### భైంసా నుంచి కరీంనగర్ దాకా

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర షెడ్యూల్ ఖరారైంది. ఈనెల 28న నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గం భైంసా నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. మొత్తం 5 జిల్లాలు, 3 పార్లమెంటు నియోజకవర్గాలు, 8 అసెంబ్లీ నియోజక వర్గాల మీదుగా సాగే పాదయాద్ర ≫2



## చత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

### ముగ్గురు మావోయిస్టులు మృతి

**చర్ల ప్రభాతవార్త:** చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా మిర్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పామ్రా అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు భద్రతా బలగాల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలావున్నాయి. దండకారణ్యంలో మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా నిత్యం కూబింగ్ ఆపరేషన్ చేపడుతున్నారు. అందులో భాగంగా పామ్రా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యారన్న పక్కా సమాచారంతో అటవి ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన డిఆర్‌జి ఎస్‌టీఎస్ సిఆర్‌పిఎఫ్ బలగాలకు శనివారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో మావోయిస్టులు తారసపడంతో ≫2

## పిఎస్ఎల్వి సి-54 ప్రయోగం సక్సెస్



**రెండు వేర్వేరు కక్ష్యల్లో 9 ఉపగ్రహాలు**

### షార్‌లో రెండు గంటలు పైగా ఉత్కంఠ

### ఇఓఎస్ 6 ఉపగ్రహంతో సముద్రాలపై అధ్యయనం

### ఇక అంతరిక్షం నుంచి చేపల సమూహాం గుర్తింపు

### భూటాన్ 'శాట్'తో బలపడిన బంధం

### ఇస్రో అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం : ప్రధాని మోడీ

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహారికోట**

అంతరిక్ష పరిశోధనలు, ప్రయోగాలు ఎన్నెన్నో జరుగుతున్నప్పటికీ శనివారం మధ్యాహ్నం ఇస్రో ఒక సరికొత్త చరిత్ర సృష్టించింది. పిఎస్ఎల్వి సి-54 రాకెట్ అంతరిక్షంలో ప్రవేశించిన తర్వాత ఒక పెద్ద ఉపగ్రహాన్ని క్షేమంగా కక్ష్యలో జారవిడిచి మళ్లీ దిశను మార్చుకొని కిందికి దిగి ఎనిమిది చిన్న ఉపగ్రహాలను వేరే కక్ష్యలోకి చేర్చింది. దీనితో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఎటువంటి సంక్లిష్టమైన ప్రయోగం అయినా సక్సెస్ సాధించి తీరుతామన్న నమ్మకాన్ని రెట్టింపు చేసుకున్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ ఈ ప్రయోగ విజయం తర్వాత మన అంతరిక్ష విజ్ఞానంలో కొత్త అధ్యాయం మొదలైందని సగర్వంగా ట్వీట్ చేశారు. శనివారం శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) నుంచి నాలుగు దశల నిర్మాణం కలిగిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 56వ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శాస్త్రవేత్తలు ముందుగా ప్రకటించినట్లుగానే సరగ్గా 11.56 గంటలకు ఈ రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలతో నిప్పులు చెరుగుతూ నింగికి ఎగిసింది. అక్కడికి ≫2

## ప్రాథమిక విధులు మరవొద్దు

### రాజ్యాంగ దినోత్సవ సభలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశం మరింత ఉన్నతశిఖరాలకు ఎదగాలంటే పౌరులు తమ ప్రాథమిక విధులను నిర్వర్తించడం ప్రథమ కర్తవ్యంగా భావించాలని పేర్కొన్నారు. భారత్ శతాబ్ది స్వాతంత్ర్య వేడుకలవైపు పయనిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరు రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక ≫2



న్యూఢిల్లీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో సిజెఐ, ప్రధాని మోడీ

# చరిత్ర లిఖించిన మన స్టార్టప్‌లు

### ఉపగ్రహాల ప్రయోగంపై సిఎం కెసిఆర్ హర్షం

### స్టార్టప్‌లకు ప్రోత్సాహం అందిస్తున్న టి హబ్

### స్కైరూట్ 'ధృవ'కు అభినందనలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్26:** తెలంగాణకు చెందిన 'ధృవ' స్పేస్ టెక్ ప్రైవేటు సంస్థ ద్వారా, శనివారం శ్రీహరికోట నుంచి ప్రయోగించబడిన రెండు నానో సాటిలైట్స్ (ఉపగ్రహాల) విజయవంతంగా అంతరిక్ష కక్షలోకి ప్రవేశించడం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు హర్షం వ్యక్తం చేశారు. ఇస్రోకు చెందిన 'పిఎస్ఎల్వీసీ-54'తో పాటు హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ 'ధృవ' సంస్థ పంపిన 'తై బోల్ట్ 1, తై బోల్ట్ 2' అనే రెండు నానో ఉపగ్రహాల ప్రయోగం విజయవంతం కావడం దేశ అంకుర సంస్థల చరిత్రలో ఓ శుభదినంగా సిఎం పేర్కొన్నారు. ప్రైవేటు రంగం ద్వారా ఉపగ్రహ ప్రయోగాల చరిత్రలో మరో మరో గొప్ప విజయంఅన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన టి-హబ్‌లో సభ్య సంస్థ 'స్కైరూట్' ఇటీవల ప్రయోగించిన విక్రమ్-ఎస్ ఉపగ్రహ(సాటిలైట్) ప్రయోగం విజయవంతం కావడం ద్వారా దేశ ఉపగ్రహ ప్రయోగాల చరిత్రలో తెలంగాణ స్టార్టప్ మొట్ట మొదటి సంస్థగా చరిత్ర లిఃంచిందని సిఎం అన్నారు. ఈ ప్రయోగాలతో భారత అంతరిక్ష రంగంలో హైదరాబాద్ అంకుర సంస్థలు ద్వారాలు తెరిచాయని సిఎం అన్నారు. ప్రపంచ స్పేస్ ఎకానమీలో భారత్ వాటాను పెంచేందుకు ఉద్దేశించిన ప్రైవేటు రాకెట్ల ప్రయోగానికి మొన్నటి 'విక్రమ్ ఎస్' నేటి 'తై బోల్ట్ 1, తై బోల్ట్ 2' ప్రయోగాలు విజయం శుభారంభాన్ని ఇచ్చిందని సిఎం అన్నారు. విజయం సాధించిన ఈ రెండు ఉపగ్రహ ప్రయోగాలు తెలంగాణ కీర్తిని దిగంతాలకు చాటాయన్నారు. ఈ ఉపగ్రహ ప్రయోగాల ద్వారా స్టార్టప్స్ సిటీగా హైదరాబాద్‌కు ఉన్న విశిష్టత రెట్టించిందని సిఎం అన్నారు. ఔత్సాహికుల ప్రతిభను వెలికితీయడం, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక సమాచార రంగాల్లో అవకాశాల సృష్టే లక్ష్యంగా ≫2

# విజయం బిజెపిదే

### తెలంగాణ ప్రజల నాడి నాకు తెలుసు: అమిత్‌షా

### మేలోగా అసెంబ్లీ ఎన్నికలంటున్న నేతలు

### ముమ్మరంగా సాగుతున్న ప్రచారం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్26:** తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జోస్యం చెప్పారు. భారీ మెజారిటీతో తెలంగాణలో విజయాన్ని కైవసం చేసుకోబోతున్నామని అన్నారు. తెలంగాణ ప్రజల నాడి తనకు తెలుసునని... రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిచి అధికారంలోకి వస్తామని అన్నారు. ఎన్నికలకు ముందు తాను తెలంగాణకు వెళ్తానని, బిజెపిన గెలిపించుకుంటామని చెప్పారు. బిజెపి సౌత్ ఎంట్రీకి తెలంగాణ గేట్ వే వంటిదని అన్నారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది కూడా ఎన్డీయే ప్రభుత్వమేనని.. మోడీ మరోసారి ప్రధాని పదవిని చేపట్టబోతున్నారని అన్నారు.టైమ్స్ నౌ సమ్మిట్ 2022 లో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2023 ఎన్నికలో టార్గెట్‌గా ప్రజల్లోకి వెళ్లాలని బిజెపి నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయటంపై దృష్టి పెట్టింది. శనివారం నుంచి బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా భరోసా యాత్రను ప్రారంభించింది. భరోసా యాత్ర పేరుతో నేతలంతా నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. జిల్లాల్లో బిజెపి నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. వచ్చే నెల 14వ తేదీ వరకు ప్రజా గోస-బిజెపి భరోసా యాత్ర నిర్వహించనున్నారు. ఇప్పటికే కొన్ని రూరల్ ప్రాంతాల్లో భరోసా యాత్రలో చేపట్టిన బిజెపి ఇప్పుడు మిగిలిన ప్రాంతాల్లో బైక్ ర్యాలీలు చేపడుతోంది. ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15 రోజుల పాటు 2 వందల బైక్‌లతో ర్యాలీలు చేసేలా నేతలు ప్లాన్ చేశారు. యాత్రలో భాగంగా బిజెపి నేతలు గ్రామాల్లోని సమస్యలపై ప్రజలను కలువనున్నారు. ప్రతి గ్రామంలో కార్నర్ మీటింగ్‌లు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల్లో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు. ఇదిలా ఉండగా, అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు జరగొచ్చుననే ఊహాగానాలు రావడంతో బిజెపి అప్రమత్తమైంది. వచ్చే ఎన్నికల్లో పార్టీకి కలిసొచ్చే ఏ అవకాశాన్నీ, అంశాన్నీ వదులుకోరాదనే పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.వచ్చే ఏడాది ప్రథమార్థంలో (మే లోగా) ఎన్నికలు ఉండొచ్చుననే అంచనా వేస్తున్న ≫7



భోపాల్‌లో శనివారం కొనసాగిన భారత్ జోడో యాత్రలో బాక్సర్ విజయేందర్‌సింగ్‌తో కలిసి సరదాగా మీసం మెలేస్తున్న రాహుల్

2లో

## మీసం మెలేసిన రాహుల్!

# ఇడి ఛార్జిషీటు కోర్టుకు

### ఢిల్లీ లిక్కర్ స్కాం మరో మలుపు

### విజయ్ నాయర్‌కు 13 రోజుల రిమాండు

**హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) మొద టి ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులో ఈడీ అధికారులు శనివారం నాడు ఈ అభియోగ పత్రాన్ని దాఖలు చేశారు. మొత్తం మూడు వే ల పేజీ లో కూడిన ఈ అభియోగ పత్రంలో ఈడీ అధికారులు అనేక అంశాలను పొందు పరిచారు. కాగా ఈ సందర్భంగా ఈడీ అధికారులు సాఫ్ట్ కాపీతో కూడిన హార్డ్ డిస్క్ ను కోర్టుకు సమర్పించారు. ఈ అభియోగ పత్రంలో ఎ1గా సమీర్ మహేంద్రును, ఎ2, ఎ3, ఎ4, ఎ5గా నాలుగు కంపెనీల పేర్లను ఈడీ పేర్కొంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టయిన వారిపై త్వరలో అదనపు ఛార్జిషీట్‌ను దాఖలు చేయనున్నట్లు ఈడీ కోర్టుకు వెల్లడించింది. ఈ కేసుపై విచారణ ఇంకా కొనసాగుతోందని ఈడీ తెలిపిం ది. కాగా ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీట్‌పై కోర్టు వ్యాఖ్యానిస్తూ అభియోగ పత్రంలో అనేక డాక్యుమెంట్లు వున్నాయని, వీటిని పరిశీలించేందుకు కొంత సమయం పడుతుం దని పేర్కొంది. ఈడీ దాఖలు చేసిన అభియోగ పత్రం తరువాత దీనిపై విచారణను డిసెంబర్ 12వ తేదీకి రోస్ అవెన్యూ కోర్టు వాయిదా వేసింది

ఇదిలావుంగా లిక్కర్ స్కాంలో ఈడీ అరెస్టు చేసిన విజయ్ నాయర్‌కు కోర్టు మరోదఫా రిమాండుకు తర లించింది. విజయ్ నాయర్ కస్టడీ ముగియడంతో అతన్ని ఈడీ అధికారులు శనివారం నాడ కోర్టులో హాజ రు పరచగా ఈ కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి రెండు వారాల రిమాండు విధించింది. అనంతరం నాయర్‌ను తీహాడ్ జైలుకు తరలించారు. కాగా లిక్కర్ స్కాంలో సిబిఐ అధికారులు శుక్రవారం నాడు ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. సిబిఐ ఏడుగురిని నిందితులుగా చూపు తూ పదివేల పేజిలతో ఛార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టులోనే దాఖలు చేయడం విదితమే. సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో నిందితులుగా హైదరాబాద్‌కు చెంది న బోయినపల్లి అభిషేక్ రావు, ఇండియా ఏహెచడ్ అధినేత ముత్తా గౌతం వున్నారు. అయితే గత ఆగస్టు నెల లో ఇదే కేసుకు సంబంధించి సిబిఐ నమోదు చేసిన ఎఫ్ ఐఆర్‌లో ఎ1గా ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసో డియా వుండగా సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో కానీ ఈడీ దాఖలు చేసిన అభియోగ పత్రంలో కానీ ఆయన పేరు ఎక్కడా లేక పోవడం గమనార్హం.




## త్వరలో ఫారెస్ట్ సిబ్బందికి ఆయుధాలు

### అటవీ సంరక్షణ ప్రధానాధికారి డోబ్రియాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 26:** ఎఫ్ఆర్వో శ్రీనివాసరావు హత్య తర్వాత రాష్ట్ర ప్రభుత్వం,అన్ని స్థాయిలో వేగంగా స్పందించి కుటుంబానికి అండగా నిలవడంతో పాటు,అటవీ సిబ్బందికి నైతిక మద్దతు ప్రకటించిందని అటవీ సంరక్షణ ప్రధాన అధికారి(పీసీసీఎఫ్, హెచ్ఓఓఎఫ్) ఆర్ఎం డోబ్రియాల్ అన్నారు. రాష్ట్ర స్థాయి అటవీ ఉద్యోగులతో అటవీసంరక్షణ ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ≫2

# రూ.100 కోట్లకు టోకరా




### హైదరాబాద్‌లో మరో గోల్‌మాల్ సంస్థ బాగోతం బట్టబయలు

### మల్టీ జెట్ స్కీం పేరిట వంచన

### సిసిఎస్‌కు చిక్కిన ఇద్దరు కేటుగాళ్లు

**హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** అమాయకులను ముంచుతున్న అమాంబాపతు కంపెనీలపై పోలీసులు ఎంతటి నిఘా వుంచినా హైదరాబాద్‌లో గోల్‌మాల్ సంస్థల కార్యకలాపాలు ఆగడం లేదు. అమాయకులు, అత్యాశపరుల అధిక వడ్డీ ఆశలనే అవకాశాలుగా మార్చుకుంటున్న ఓ గోల్‌మాల్ సంస్థ హైదరాబాద్‌లో ఏకంగా వంద కోట్ల రూపాయలను కొల్లగొట్టి వేలాది మందిని నిండా ముంచింది. 14 వేల రూపాయలు పెట్టుబడిగా పెడితే రోజు వారిగా లాభాలు ఇస్తామని నమ్మించిన మల్టీ జెట్ అనే ఓ కంపెనీ వేల సంఖ్యలో అమాయకులను నిండా ముంచి రాత్రికి రాత్రి బిచాణా ఎత్తేసిన వైనం ఇది. దీనిపై బాధితులు ఫిర్యాదు చేయడంతో రంగంలో దిగిన సిసి ఎస్ పోలీసులు కంపెనీ ఎండిగా వున్న టేకుల ముక్తి రాజుతో పాటు మార్కెటింగ్ విభాగం అధికారి జి. భాస్కర్‌ను శనివారం కటకటాల్లో నెట్టారు. అయితే పట్టుబడ్డ నిందితుల వద్ద ఇప్పటి వరకు ఎలాంటి నగదు పట్టుబడలేదు. వీరి వద్ద వున్న ఆస్తుల వివరాలను సిసిఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. నగరంలోని ముషీరాబాద్‌కు చెందినటేకుల ముక్తిరాజ్ (62) అనే వ్యక్తి హబ్సిగూడ కేంద్రంగా గత జూలై నెలలో మల్టీజెట్ ≫2

### లాసెట్ మొదటి విడతలో

## 5747 మందికి సీట్లు

### 30 నుంచి క్లాసులు ప్రారంభం

7లో



ఎన్‌సిసి 74వ వార్షికోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని వార్ మెమోరియల్ వద్ద నివాళులర్పిస్తున్న రక్షణశాఖ కార్యదర్శి గిరిధర్ అరమణే

# ఎపి కొత్త సిఎస్‌గా గిరిధర్ అరమణే!

**విజయవాడ, నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు తెరమీదకు వచ్చింది.1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం.ఇప్పటికే శనివారం సీఎంతో జగన్ గిరిధర్ అరమణ భేటీ అయ్యారు.రక్షణ శాఖ కార్యదర్శిగా ప్రస్తుతం పనిచేస్తున్న దిశలో ఆయన సమావేశానికి సంబంధించి వచ్చిన కథనాలకు భిన్నంగా ఆయన కాబోయే ఏపీ సీఎస్ అవుతున్నారనే వార్తలు బలీయంగ ప్రచారంలోకి వచ్చారు. మొదట ఈ పదవికి మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని నియమిస్తారనుకున్నారు.అయితే అనారోగ్య కారణాలు,అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఆమె పదవి విరమణ చేయాల్సివుండి.జవహర్‌రెడ్డి విషయంలో అనారోగ్య సమస్య లేకున్నా,పదవి విరమణ గడువు దగ్గరగా ఉండటున్నారు.ఈ సమస్య జవహర్‌కు ఎదురవుతున్న దృష్ట్యా సీఎం జగన్ గిరిధర్ అరమణే ప్రతిపాదనపై ఉన్నట్లు సమాచారం

# మీసం మెలేసిన రాహుల్!

## భోపాల్ జోడోయాత్రలో సరదా సన్నివేశం

**భోపాల్, నవంబరు 26:** కన్యాకుమారినుంచి కాశ్మీర్‌వరకూ ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడోయాత్రకు ప్రజలనుంచి విశేష ఆదరణ లభిస్తోంది. దీనికితోడు రాహుల్ కూడా విభిన్న శైలిని ప్రదర్శిస్తూ అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నారు. ప్రార్థనా మందిరాల్లో పూజలు, మతాధిపతుల ఆశీస్సులు పొందిన తీసుకోవడంతోపాటు ప్రతిరోజూ మీడియాతో ముచ్చటిస్తూ తనదైన శైలిలో వ్యాఖ్యలు చేస్తూ జోడోయాత్రకు ప్రాముఖ్యం పెంచారు. యాత్ర ప్రారంభంనుంచి రాహుల్ గాంధీ వార్తల్లో నిలుస్తున్నారు. స్థానిక ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తోంది. యాత్రకు సంబంధించి ఏదో ఒక వీడియో వైరల్ అవుతూ వస్తోంది. కొత్తగా ఇపుడు మధ్యప్రదేశ్‌లో పర్యటించిన రాహుల్ మీసాలు మెలేయడం కనిపించింది. ఈ వీడియో ఇపుడు నెట్‌లో చక్కర్లు కొడుతోంది. ఒలింపిక్స్ మెడలిస్టు బాక్సర్, కాంగ్రెస్‌నేత విజేందర్‌సింగ్ ఆయాత్రలో పాల్గొన్నారు. ఆదేసమయంలో ఇద్దరూ తమతమ మీసాలు తిప్పారు. వార్తాస్వేప్సైట్‌లో తమ మీసాలు తిప్పారు. అంతేకాదు బాక్సింగ్ పంచ్ ఇస్తున్నట్లు కూడా ఫోజు ఇచ్చారు. ఈ వీడియోను కాంగ్రెస్ పార్టీ తన ట్విట్టర్ హ్యాండిల్‌పై పోస్టుచేసింది. రాహుల్‌గాంధీ విజేందర్‌సింగ్‌తోపాటు ప్రియాక కూడా పక్కనే కనిపిస్తుంది వార్తానాలోని భివానిజిల్లాకు చెందిన విజేందర్‌సింగ్‌గత లోక్‌సభ ఎన్నికల్లో దక్షిణ ఢిల్లీ సీటునుంచి పోటీచేసి ఓటమిచెందారు. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో రజత పతకం గెలిచారు. జోడోయాత్ర చేపడుతున్న రాహుల్ గాంధీగడ్డం మీసాలుపెంచుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆయన వేషధారణపై బిజెపినేతలు పలు విమర్శలు ఫలోక్తులుచేస్తున్నారు. అస్సాం సీఎం హిమంతశర్మ రాహుల్‌గాంధీని చూస్తే సద్దాం హుస్సేన్ కనిపిస్తున్నారని ఎద్దేవాచేసిన సంగతి తెలిసిందే.

# కోట్లకు టోకరా

≫ అనే కంపెనీని స్థాపించారు. వాస్తవానికి ఈ కంపెనీ అసలుపేరు రియల్ లైఫ్ డెవలపర్స్. ఈ కంపెనీలో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు చెందిన మోతీలాల్ సర్కార్, ప్రశాంత్ ఏకనాథ్ బురాండే అనే వ్యక్తులు డైరెక్టర్లుగా వున్నారు. ఈ కంపెనీ వెబ్‌సైట్ ద్వారా కార్యకలాపాలు ప్రారంభించింది. తమ కంపెనీలో చిన్న మొత్తంలో పెట్టుబడులు పెట్టే వారికి రెండు నుంచి మూడు శాతం చెల్లింపులు రోజువారీగా ఇస్తామని నమ్మించారు. అమాయకులను నమ్మించేందుకు తమ కంపెనీ లో 14 వేల రూపాయలు పెట్టుబడిగా స్వీకరించారు. పెట్టు బడు లు పెట్టిన వారికి తమ వెబ్‌సైట్‌లో వున్న 11 రకాల వస్తువులను రోజు వారి చెల్లింపుల్లో భాగంగా వచ్చే నగదుకు బదులుగా మార్కెట్ నుంచి తీసుకోవచ్చని కంపెనీ ఎ ఐడి సహా డైరెక్టర్లు నమ్మించారు. ఇలా చేయడం వల్ల పెట్టుబడులు పెట్టేవారికి ఎలాంటి అనుమానం రాకుండా కంపెనీ ఎండి సహా ఇతర డైరెక్టర్లు జాగ్రత్త పడ్డారు. వీరి మాటలు నమ్మిన చేదాని మంది మల్లీ జెట్ కంపెనీలో పెట్టుబడులుగా పెట్టారు. కాగా ఈ గోల్‌మాల్ కంపెనీ మొదట్లో ప్రతీ రోజు లాభాలు పేరిట కొంతమేరకుచెప్పులను తమ ఖాతాదారులకు ఇచ్చింది. దీంతో డిపాజిట్ల సంఖ్య పెరగడంతో కొన్ని రోజుల నుంచి సర్వర్ డౌన్, సాంకేతిక కారణాల పేరిట డిపాజిటర్ల ఖాతల్లో రోజు వారి లాభాలను జమ చేయడాన్ని నిలిపి వేశారు. దీనిపై డిపాజిటర్లు ఆందోళన చెంది వాకబు చేయగా కంపెనీ బిచాణా ఎత్తేసినట్లు తేలింది. ఈ కంపెనీ మొత్తం మీద వందలకోట్ల రూపాయల వరకు అమాయకులను నిండా ముంచిందని తేలింది. దీంతో బాధి తులు ఈ నెల 10వ తేదీన సిసిఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దీనిపై విచా రణ చేబట్టి కంపెనీ ఎండి ముక్తి రాజుతో పాటు మార్కెటింగ్ విభాగం అధికారి బోడవుల్‌కు చెందిన భాస్కర్‌ను కటకటాల్లో నెట్టారు. మిగతా నిందితుల కోసం గాలిస్తున్నారు.

## చత్తీస్‌గఢ్‌లో ఎదురు కాల్పులు

≫ ఎదురు కాల్పులు జరిగాయి. ఇరువర్గాల మధ్య సుమారు గంటపాటు కాల్పులు జరిగినట్లు సమాచారం. కాల్పుల అనంతరం పరిసర ప్రాంతాల్లో ముగ్గురు మావోయిస్టుల హతమయ్యారు. ఇందులో ఇద్దరు పురుషులతో పాటు మరో మహిళా మావోయిస్టు ఉన్నట్లు తెలిసింది. ఘటనా ప్రాంతంలో 303 రైఫిల్ ఇతర ఆయుధ సామాగ్రి లభ్యమయ్యాయి. మావోయిస్టు కోసం కూంబింగ్ కొనసాగుతుండని, బీజాపూర్ ఎస్పీ వార్గవర్ణ తెలిపారు. ఈ ఎదురు కాల్పులను ఆయన ధ్రువీకరించారు.

# చరిత్ర లిఖించిన మన స్టార్టప్‌లు

≫ ప్రారంభించిన టీ-హబ్‌లు భవిష్యత్తులో మరెన్నో మైలురాళ్లు సాధిస్తాయనే నమ్మకం తనకుందని,ఇది ఆరంభం మాత్రమేనని సిఎం పేర్కొన్నారు. టీ-హబ్ ప్రోత్సాహంతో,తమ స్టార్టప్ సంస్థల ద్వారా ఉపగ్రహాలను రూపొందించి వాటిని విజయవంతంగా ప్రయోగించి తెలంగాణ కీర్తిని చాటిన స్కైరూట్,ధృవ స్పేస్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులకు సిఎం కెసిఆర్ శుభా కాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ యువత తమ మేధ సంపదను దేశ ప్రగతి కోసం వెచ్చించి భారత దేశ కీర్తిని ఇనుమడింపచేసే యువతీ యువకులకు వారి అద్భుతమైన ఆలోచనకు తమ అంకుర సంస్థల ద్వారా కార్యరూపమిచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని సిఎం కెసిఆర్ స్పష్టం చేశారు. శాస్త్ర సాంకేతిక ఐటీ రంగాల్లో ఔత్సాహికులైన యువతీ యువకుల ప్రతిభను వెలికితీసేందుకు కృషి చేస్తున్న యువనేత,ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును, ఉన్నతాధికారులను టీ-హబ్ సిబ్బందిని సిఎం కెసిఆర్ ఈసందర్భంగా అభినందించారు. తాజా ప్రయో గాలతో అంకుర సంస్థల నగరంగా పేరొందిన హైదరాబాద్ విశిష్టత మరింత పెరిగిందన్నారు. ఔత్సాహికుల ప్రతిభను వెలికి తీయడం, పరిశ్రమలు,శాస్త్ర సాంకేతిక సమాచార రంగాల్లో అవకాశాల సృష్టి లక్ష్యంగా ప్రారంభించిన టీ-హబ్ భవిష్యత్తులో మరెన్నో మైలురాళ్లు సాధిస్తాయనే నమ్మకం తనకుందని,ఇది ఆరంభం మాత్రమేనని సిఎం అన్నారు. తెలంగాణ కీర్తిని చాటిన స్కైరూట్ ధృవ స్పేస్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులకు సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ యువత భారత దేశ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రతిభను ప్రపంచానికి చాటుతూ భారత దేశ కీర్తిని ఇనుమడింపచేసే యువతీ యువకులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు.

అనతికాలంలోనే ప్రగతి ప్రస్థానంలో దూసుకుపోతూ ఇప్పటికే పలు రంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిన తెలంగాణ రాష్ట్రం... మరో అద్భుత ఘట్టాన్ని ఆవిష్కరించింది. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించడం ద్వారా రేపటి తరాల ప్రతిభను వెలికి తీసి,ఆకాశమే హద్దుగా తీర్చిదిద్దుతున్న తెలంగాణ రాష్ట్రం,దేశ స్టార్టప్ చరిత్రలో,అంతరిక్షంలోకి ప్రైవేట్ ఉపగ్రహ ప్రయోగ చరిత్రలో మరో రికార్డును సృష్టించింది. ఐటీ శాస్త్ర సాంకేతిక రంగాల్లో యువతను ప్రోత్సహించే దిశగా సిఎం కెసిఆర్ దార్శనికతతో, యువనేత మంత్రి కెటిఆర్ కృషితో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన టీ హబ్‌లో నభుతులైన యువత తమ ప్రతిభతో పలు రంగాల్లో అద్భుతాలను సృష్టిస్తున్నారు. మొన్న,నేడు విజయవంతమైన ఉపగ్రహ ప్రయోగాలు తెలంగాణ ఘనకీర్తిని అంతరిక్షంలోకి మోసుకుపోయాయి." స్కైరూట్ ఎరో స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్" అనే అంకుర సంస్థ,దేశంలో మొట్టమొదటిసారి రూపొందించి అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-ఎస్' ప్రయోగం మొన్ననే విజయవంతమైంది.ఇది తెలంగాణ హార్డవేర్ ఇంక్యుబేటర్ 'టీ వర్క్స్' సహకారంతో తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహకంతో అభివృద్ధి చెందిన హైదరాబాద్ టీ-హబ్ స్టార్టప్ సంస్థ. మొన్నటి ప్రయోగం విజయవంతం కావడాన్ని దేశమంతా చర్చించుకుంటుండగానే నేడు హైదరాబాద్‌కు చెందిన మరో తెలంగాణ స్టార్టప్ కంపెనీ దేశ అంతరిక్షంలో మరో అద్భుత ప్రయోగం పూర్తి చేసుకున్నది. శనివారం శ్రీహరి కోట నుంచి ధృవ స్పేస్ సంస్థ పంపిన మరో రెండు శాటిలైట్లు విజయవంతం అయ్యాయి. దీంతో మరోసారి దేశమంతా హర్షాతిరేకాలు మిన్నుముట్టాయి. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో స్టార్టప్ కంపెనీలు సాధించిన ఘనతను ప్రపంచమంతా కొనియాడుతున్నాయి.

## త్వరలో ఫారెస్ట్ సిబ్బందికి ఆయుధాలు

≫ ఎఫ్ఆర్వో కుటుంబానికి తక్షణ ప్యాకేజీ ప్రకటించిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు పీసీసీఎఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే అటవీ ఉద్యోగ సంఘాలు అన్నింటితో ఒకసారి చర్చించిన పీసీసీఎఫ్, శనివారంనాడు సుదీర్ఘ వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా క్షేత్ర స్థాయి సమస్యలపై మరోసారి అన్ని స్థాయిల ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఉద్యోగుల భద్రత,రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ విషయం ఇప్పటికే సిఎం స్పష్టం చేశారని, డీజీపీ కూడా పోలీస్ శాఖ సహకారంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఆయన తెలిపారు. సిబ్బందికి ఆయుధాలు, ఫారెస్ట్ స్టేషన్ల ఏర్పాటు(తొలి దశ ప్రతిపాదన 30 స్టేషన్లు,ఒక్కో దాంట్లో 18 మంది సిబ్బందితో),చెక్కపోస్టుల్లో మౌలిక వసతులు,పలు చర్యలు,కొత్త నియామకాలు,వాహనాలపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి, త్వరగా ఆమోదం పొందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గుత్తి కోయలతో విలువైన అడవికి జరుగుతున్న నష్టం,నివారణ చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంగా పోడు సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నందున ఆర్‌ఓఎఫ్‌ఆర్ చట్టం ప్రకారం సంబంధిత ప్రక్రియలో అటవీశాఖ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని పీసీసీఎఫ్, హెచ్ఓఓఎఫ్ ఆదేశించారు. క్షేత్ర స్థాయి సిబ్బంది సమస్యలు,భద్రతపై ఉన్నతాధికారులకు,ప్రభుత్వానికి సానుభూతి ఉందని,పరిష్కార మార్గాలు వీలైనంత త్వరగా అమలు అవుతాయనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. జంగల్ బచావ్-జంగల్ బడావ్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి,ప్రజాప్రతినిధులు,అన్ని వర్గాల మద్దతుతో అడవులను కాపాడాల్సిన బాధ్యత అటవీ అధికారులపై ఉందన్నారు. అడవులకు నష్టం కలిగేలా,సిబ్బందికి హాని కలిగించేలా ఎవరు వ్యవహరించినా చట్ట పరిధిలో చర్యలతో పాటు,ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని పీసీసీఎఫ్ తెలిపారు.



రాకెట్ ప్రయోగ విజయం తర్వాత షార్‌లో శాస్త్రవేత్తల విజయ దరహాసం

# పిఎస్‌ఎల్‌వి సి-54 ప్రయోగం సక్సెస్

≫ అతి దగ్గరలో వీక్షకుల గ్యాలరీలో పదివేల మందికి పైగా చప్పట్లు కేరింతలతో ఈ రాకెట్ ప్రయోగాన్ని తిలకించారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో భారత శాస్త్రవేత్తలతో పాటు కమర్షియల్ ఉపగ్రహాల రూపకర్తలు, భూటాన్ దేశానికి చెందిన ప్రతినిధులు, ఆ దేశ మంత్రి క్రిక్కిరిసి ఉన్నారు. సాధారణంగా పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలంటే భారత శాస్త్రవేత్తలకు సక్సెస్ సాధించడం అలవాటైన పని. అయితే ఈ సారి ఈ రాకెట్ ప్రయోగంలో సరికొత్త మార్గం ఎంచుకున్నారు.

**రెండు వేర్వేరు కక్ష్యలలో..**

పిఎస్ఎల్వి సి-54 రాకెట్ మోసుకెళ్లిన మన భారతీయ భూ పరిశీలన ఉపగ్రహం 1117 కిలోల బరువు ఉన్న ఇఒఎస్-06 మొదట ఒక కక్ష్యలో ప్రవేశించింది. ఈ రాకెట్ ప్రయోగం అప్పటికే సగానికి మించి విజయవంతమైనట్లు లెక్క. సముద్ర అధ్యయనాల కోసం ఇస్రో రూపొందించిన ఓషన్ శాట్ తరహా ఉపగ్రహం కక్ష్యలో చేరడంతో మొదటిసారి హర్షధ్వానాలు మిన్నంటాయి. అప్పుడే ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు మిషన్ డైరెక్టర్ ఎస్.ఆర్ బిజు, శాటిలైట్ డైరెక్టర్ టి.సెల్వం మిషన్ కంట్రోల్ సెంటర్ నుంచే మాట్లాడి ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. ఈ రాకెట్ మన ఉపగ్రహాన్ని 17 నిమిషాల 21 సెకన్లలో నిర్ణీత భూ నిర్ణీత సూర్యానువర్తన ధ్రువ కక్ష్యలోకి విడిచిపెట్టింది. అప్పటికి భూమికి 742 కిలోమీటర్ల దూరంలో ఈ దృశ్యం చోటుచేసుకుంది. రాకెట్‌లో అమర్చిన కెమెరాలు వీక్షించడమే కాక మరోసారి ఈ ఉపగ్రహం విడిపోయే దృశ్యాలను స్పష్టంగా చిత్రీకరించింది. అయితే ఆ తర్వాత అసలు పరీక్ష మొదలైంది. రాకెట్ వేగాన్ని నియంత్రిస్తూ వేరే దశకు మార్చి కిందికి రప్పించడం ఈ ప్రక్రియ. అప్పటికి మూడు దశలు ముగించుకొని కేవలం నాల్గవ దశ ఇంధన దశ హీట్‌షీల్డ్‌తో మిగిలిన ఎనిమిది ఉపగ్రహాలు మాత్రం ఉన్నాయి. శాస్త్రవేత్తలు సైతం ఊపిరిబిగబట్టి ఈ ప్రయోగాన్ని వీక్షించారు. క్రమేణా విజయతీరాల వైపు రాకెట్‌లోని నాల్గవ దశ శాస్త్రవేత్తల లక్ష్యం మేరకు నడిచింది. ఈ దశలో ట్విన్ ఫైరింగ్ మోటార్ల వల్ల ఇది సాధ్యమైంది. ఈ క్రమంలో ఆర్బిట్‌లను మార్చు చేస్తూ స్టార్ట్.. స్టాప్‌లు నిర్ణయిస్తుంటూ రాకెట్‌ను భూకేంద్రాల నుంచే నడిపించారు. మొదట ధ్రువ స్పేస్ వారు రూపొందించిన అతి చిన్న ఉపగ్రహం థైబోల్ట్ భూమికి 516 కిలోమీటర్ల దూరంలోని సూర్యానువర్తన ధ్రువకక్ష్యలో ప్రవేశించింది. ఆ తర్వాత వెంటవెంటనే మన రాకెట్ నుంచి యూఎస్ఏ స్పేస్ ఫ్లైట్ వారు ప్రయోగించిన ఆస్ట్రోకాస్ట్ ఉపగ్రహాలు నాలుగు వరుసగా కక్ష్యలో చేరాయి. అనంతరం థీక్సెల్ ఇండియా వారు రూపొందించిన ఆనంద్ ఉపగ్రహం శాస్త్రవేత్తల లక్ష్యాన్ని చేరుకొని కక్ష్యకు చేరడంతో ఇస్రోలో ఆనందం తొణికిసలాడింది. ఇక మిగిలిన ఇండో భూటాన్ ఉపగ్రహం ఐఎన్ఎస్ 2బి మీద అందరి కళ్లు కేంద్రీకృతమయ్యాయి. రెండు దేశాల శాస్త్రవేత్తలు ఆసక్తిగా ఎదురు చూశారు. యూఆర్ రావు స్పేస్ సెంటర్లో భూటాన్ శాస్త్రవేత్తలు, ఇస్రో శాస్త్రవేత్తలు కలిసి సంయుక్తంగా రూపొందించిన ఐఎన్ఎస్ 2బి ఉపగ్రహం భూమికి 528 కిలోమీటర్ల దూరంలో క్షేమంగా విడిపోయింది. ఈ దృశ్యాలు కూడా ఇస్రో చిత్రీకరించింది. అప్పటికి రాకెట్ ప్రయోగం జరిగి 125 నిమిషాలు.. అంటే రెండు గంటలు దాటి 5 నిమిషాల సమయం తీసుకుంది.

పిఎస్ఎల్వి సి-54 రాకెట్ ప్రయోగ విజయంతో ప్రధాని నరేంద్రమోదీతో పాటు పలువురు ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ఇటువంటి ప్రయోగాలు మరిన్ని విజయవంతంగా జరపాలని ఆకాంక్షించారు. ఈ రాకెట్ ప్రయోగం తర్వాత కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జయశంకర్ కొత్తఢిల్లీ నుంచి శాస్త్రవేత్తలకు అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. భూటాన్ దేశపు విదేశీ కమ్యూనికేషన్ల శాఖ మంత్రి థైమాడోన్నెన్ వాంగ్చే మిషన్ కంట్రోల్‌సెంటర్ నుంచి మాట్లాడుతూ తమకోసం ఒక ఉపగ్రహాన్ని రూపొందించి ప్రయోగించిన భారత ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల నుంచి ఈ ఉపగ్రహం తయారీలో పాలుపంచుకుంటున్నామని తెలిపారు. 2019లో మోదీ భూటాన్ వచ్చినప్పుడు తమకు ఇచ్చిన హామీ మేరకు ఉపగ్రహాన్ని తయారు చేసి ప్రయోగించారని, ఇది తమ దేశంలోని భూపరిశీలనకు ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మాట్లాడుతూ ఈ ప్రయోగం ఇస్రోలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని చెప్పారు. ఇందుకు సహకరించిన భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం తొమ్మిది ఉపగ్రహాలు కూడా ఖచ్చితమైన కక్ష్యలలో చేరి బాగా పనిచేస్తున్నాయని చెప్పారు. సోలార్ ప్యానల్స్ విచ్చుకొని కాలిబ్రేట్ల పనితీరు భూకేంద్రాలకు అందుతున్నట్లు చెప్పారు. ధ్రువస్పేస్ థీక్సెల్ ఇండియావారితోపాటు స్పేస్‌ఫ్లైట్ వారుకూడా ఆయా ప్రాంతాల నుంచి ఉపగ్రహాల పనితీరును తెలుసుకొని ఆనందం వ్యక్తపరిచారు.

## వారం - వర్జ్యం

**27-11-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం మార్గశిర మాసం, శుక్ల పక్షం, ఋతు ఆనూరాధ
పవితి రా.08-13; పూర్వాషాఢ సా.04-47
వర్జ్యం రా.01-08 ల 02-48
రా.కా.సా.4-30 – 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ ఖర్చులు అధికం. సేవా కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

**వృషభం:** చిరు వ్యాపారులకు బ్యాంకు రుణాలు మంజూరు. వాహన యోగం.

**మిథునం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. శుభ వార్తలు వింటారు. గృహ ప్రాప్తి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీలకు శుభ యోగం. ఉద్యోగులకు స్థాన చలనం. వివాదాలు తీరుతాయి.

**కన్య:** విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. చిరకాల కోరిక తీరుతుంది.

**తుల:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివాదాలకు దూరంగా ఉండండి.

**వృశ్చికం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. శత్రువులు మిత్రులవుతారు.

**ధనుస్సు:** వ్యాపారులతో ముఖ్యమైన పనులు పూర్తి చేసుకుంటారు. ధన యోగం.

**మకరం:** అనుకున్నంగా మొండి బకాయిలు వసూలవుతాయి. ప్రయాణం లాభిస్తుంది.

**కుంభం:** వృద్ధుల కాలక్షేపం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** గృహ రుణాలు మంజూరు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. వాహన యోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విధులు మరవొద్దు

≫ హక్కుల కర్తవ్య విధినిర్వహణను విస్మరించకూడదన్నారు. రాజ్యాంగదినోత్సవం సందర్భంగా సుప్రీంకోర్టులో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ నేడు మొత్తంప్రపంచమే భారత్‌వైపుచూస్తోందని, దేశంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమంతో పాటు సత్వర అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి ప్రపంచదేశాలు ఆకర్షితులవుతున్నాయన్నారు. మహాత్మాగాంధీ సూచించిన సూత్రాలను గుర్తుచేస్తూ రాజ్యాంగంప్రసాదించిన ప్రాథమిక హక్కులతో తమ బాధ్యతలను విశ్లిష్టతతో ప్రతి పౌరుడు నిర్వర్తించాలని మరింత అంకిత భావంతో వ్యవహరించాలని సూచించారు. అది ఒక వ్యక్తి అయినా లేక సంస్థ అయినా సరే మన విధులు మనకు తొలిప్రాధాన్యంగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఆజాదీకా అమృత్‌కాల్ నడుస్తోందని, ఈ పవిత్రసమయంలోనే మన విధులను మనం అంకితభావంతో నిర్వర్తించాలని కోరారు. ఆదేసమయంలో మోదీ 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో అసువులు బాసినవారిని స్మరించుకున్నారు. 2008లో రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఈ దుర్ఘటనను చవిచూసామని, ఉగ్రమూకల దాడిలో విలువైన ప్రాణాలు పోగొట్టుకున్నారని, సైనికబలగాలు అమరులయ్యారన్నారు. రాజ్యాంగ దినోత్సవం రోజున మనం ఈ బాధితులను అనుభవించామన్నారు. సుప్రీంకోర్టులోశనివారం జరిగిన ప్రత్యేకకార్యక్రమంలో కొన్ని కొత్త కార్యాచరణను కూడా ప్రారంభించారు. ఇకోర్టుప్రాజెక్టు లతో కక్షిదారులు, న్యాయవాదులకు సేవలందించే కొత్తప్రాజెక్టును అమలుచేస్తారు. అంతేకాకుండా వర్చువల్ జస్టిస్‌క్లాక్ జస్టిస్ఐఎస్ మొబైల్‌యాప్ 2.0, డిజిటల్‌కోర్టు, ఎస్3వాస్ వెబ్‌సైట్లను కూడా ప్రారంభించారు.

# సంజయ్ ఐదో విడత పాదయాత్ర

≫ కరీంనగర్‌లో ముగియనుంది. ఈనెల 28న బండి సంజయ్‌కుమార్ నిర్మల్ నియోజకవర్గంలోని అడెల్లి పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం బైంసా వెళతారు. భైంసా పట్టణంలోని పై జంక్షన్ పత్తి బైపాస్ రోడ్డు వద్ద నిర్వహించే బహిరంగ సభలో ఉంది. అనంతరం అక్కడి నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుంది. తొలిరోజు 6.3 కిలోమీటర్లు నడిచి ముథోల్ నియోజకవర్గంలోని గుండగామ్ సమీపంలో బస చేయనున్నారు. డిసెంబరు 1 నుంచి 6వ తేది వరకు నిర్మల్ నియోజకవర్గంలో, డిసెంబరు. 6,7 తేదీలలో ఖానాపూర్ నియోజకవర్గంలో, డిసెంబరు 8,9 కోరుట్ల, డిసెంబరు 11 వేములవాడ, డిసెంబరు 13వొస్తుండి నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:26/11/22

DAY - SINGAM SERIES Dr No:162
1st Prize Rs.100000/- 479679
2nd Prize Rs.7000/- 77639
3rd Prize Rs.3500/-
15605 18185 28375 34344 43732
45168 63808 65614 82104 89621
4th Prize Rs.200/-
1171 2424 2575 2809 3646 5219 5263
5734 8753 9977
5th Prize Rs.100/-
1838 2254 3138 5154 6133 6355 6435
8240 8624 9442
6th Prize Rs.50/-
0127 1253 2455 4603 6314 7067 8581
0137 1284 3191 4640 6365 7072 8582
0327 1594 3315 4659 6391 7254 8603
0340 1688 3516 4685 6483 7307 8632
0498 1703 3553 4864 6547 7348 8734
0615 1727 3582 5129 6550 7556 8820
0653 1834 3602 5169 6571 7684 8968
0662 1894 3708 5651 6671 7939 9176
0780 1903 3878 5683 6722 8229 9431
0838 1918 4294 5749 6725 8440 9847
0947 2089 4411 5811 6791 8445
0957 2188 4412 5865 6803 8492
1008 2265 4489 5964 6815 8498
1098 2290 4511 6056 6821 8521
1247 2388 4588 6170 7036 8531

DAY - KUIL SERIES Dr No:162
1st Prize Rs.100000/- 637887
2nd Prize Rs.7000/- 27111
3rd Prize Rs.3500/-
23602 27489 31824 33084 38440
47966 48159 63152 71965 89509
4th Prize Rs.200/-
0540 1257 2338 3959 4602 5661 5981
7209 8227 9457
5th Prize Rs.100/-
1840 2272 2358 4074 6688 6946 7563
7923 8950 9196
6th Prize Rs.50/-
0302 2242 3590 4549 6171 7917 8868
0424 2315 3683 4735 6210 8082 8951
0630 2385 3725 5048 6235 8137 9099
0684 2404 3761 5049 6478 8173 9106
0728 2446 3811 5133 6608 8265 9116
0983 2464 3891 5243 6722 8302 9305
1098 2624 3921 5616 6724 8367 9378
1212 2854 3980 5655 7053 8395 9461
1358 2932 4022 5845 7272 8496 9513
1365 2966 4153 5856 7319 8509 9618
1473 3104 4278 5862 7332 8616
1585 3271 4297 6009 7519 8639
1820 3318 4304 6044 7795 8732
1882 3422 4478 6076 7838 8750
2232 3562 4506 6079 7844 8846

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:26/11/22

DAY - ROSA SERIES Dr No:162
1st Prize Rs.100000/- 372846
2nd Prize Rs.7000/- 22207
3rd Prize Rs.3500/-
22506 22690 38875 41860 51833
64686 71545 71838 84029 87104
4th Prize Rs.200/-
2167 2611 2689 3430 3435 3596 4108
4518 6808 7372
5th Prize Rs.100/-
1090 1395 2015 2079 4394 5248 6996
8151 8414 9307
6th Prize Rs.50/-
0186 2236 3720 4772 6731 7738 9195
0292 2357 3787 5336 6801 7755 9219
0838 2465 3838 5392 6864 7775 9306
1030 2536 3904 5395 6913 7812 9346
1095 2647 3967 5591 6988 7829 9488
1208 2730 3978 5644 7035 8075 9539
1211 2745 3994 5651 7085 8209 9774
1273 2823 4228 5677 7154 8260 9899
1407 2847 4257 5823 7181 8416 9904
1409 2956 4275 6006 7195 8754 9990
1548 2971 4364 6055 7344 8827
1699 2999 4529 6168 7360 8838
1940 3089 4536 6181 7492 8954
2062 3275 4568 6530 7587 9060
2078 3625 4753 6713 7717 9073

DAY - DEER SERIES Dr No:162
1st Prize Rs.100000/- 578392
2nd Prize Rs.7000/- 25325
3rd Prize Rs.3500/-
00683 04943 05724 19834 20435
25768 30710 35453 37163 45902
4th Prize Rs.200/-
0192 0476 0643 1787 2652 4042 5574
5799 6031 6725
5th Prize Rs.100/-
0940 0971 1031 4590 5526 5779 6732
9136 9350 9913
6th Prize Rs.50/-
0065 0887 2551 4029 5828 7434 8788
0135 0924 2639 4082 5859 7546 8958
0196 0996 2676 4257 6009 7580 8993
0213 1001 2686 4514 6011 7671 9213
0407 1283 3031 4645 6147 7714 9384
0516 1317 3037 4648 6205 7751 9600
0522 1421 3039 4687 6447 7905 9685
0550 1462 3231 4892 6661 7974 9784
0583 1484 3320 5023 6687 8006 9889
0641 1592 3423 5098 6778 8258 9964
0665 1646 3588 5100 7039 8409
0731 1753 3646 5436 7074 8436
0736 2258 3667 5833 7355 8473
0811 2434 3728 5537 7145 8598
0821 2484 4022 5661 7425 8688

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:26/11/22

DAY - THANGAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 585624
2nd Prize Rs.7000/- 65011
3rd Prize Rs.3500/-
02729 03240 09909 09979 38688
50486 63552 82162 87159 97630
4th Prize Rs.200/-
2611 3201 5569 6040 6986 7012 8140
8603 9091 9172
5th Prize Rs.100/-
0531 1177 2244 2796 4734 5801 6226
6849 8604 9476
6th Prize Rs.50/-
0266 1936 3716 4955 6210 7476 9240
0347 2081 3722 5125 6222 7608 9284
0386 2347 3791 5132 6373 7621 9286
0478 2544 3845 5305 6392 7624 9439
0584 2591 3943 5362 6538 7869 9470
0706 2829 4080 5391 6811 7870 9495
0907 2832 4120 5616 6826 8357 9535
0991 3079 4381 5754 6968 8528 9634
1045 3181 4474 5782 7034 8649 9680
1285 3355 4520 5837 7068 8847 9978
1520 3364 4552 5856 7104 8865
1584 3433 4553 5929 7297 9015
1591 3472 4765 5937 7399 9033
1863 3523 4813 6006 7400 9082
1883 3607 4929 6087 7415 9181

DAY - VAIRAM SERIES Dr No:21
1st Prize Rs.50000/- 417685
2nd Prize Rs.7000/- 29930
3rd Prize Rs.3500/-
10996 19466 25055 38200 47693
66045 73323 84070 96919 97831
4th Prize Rs.200/-
0027 0931 1582 2305 4598 6285 6331
6710 6967 8314
5th Prize Rs.100/-
0573 3095 3622 5833 6411 6476 7264
7687 7821 9684
6th Prize Rs.50/-
0035 1091 2943 4863 6008 7835 9293
0184 1376 2946 4990 6026 7908 9413
0235 1592 3165 5062 6189 7987 9482
0273 1671 3307 5277 6306 8029 9495
0284 1694 3336 5309 6405 8140 9828
0405 1824 3433 5329 6483 8212 9843
0431 2025 3455 5359 6869 8278 9856
0541 2145 3532 5430 6901 8393 9861
0610 2149 4092 5515 7085 8464 9872
0622 2297 4109 5581 7125 8583 9961
0662 2388 4341 5727 7422 8602
0813 2605 4510 5737 7470 8616
0987 2852 4571 5942 7494 8709
1019 2856 4714 5969 7765 8949
1034 2860 4841 5974 7804 8978

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:26/11/22

DAY - NALLANERAM SERIES Dr No:162
1st Prize Rs.50000/- 748306
2nd Prize Rs.7000/- 04910
3rd Prize Rs.3500/-
04885 16052 33053 38451 45904
48979 64923 68098 76679 90356
4th Prize Rs.200/-
0906 1984 2925 4396 5969 6315 6447
6502 6979 9026
5th Prize Rs.100/-
1863 2248 3856 4173 4178 4739 5994
7701 8675 9710
6th Prize Rs.50/-
0073 1098 2024 3469 5479 7649 9202
0116 1134 2101 3480 5558 7748 9203
0124 1155 2268 3542 5631 7762 9336
0143 1179 2475 3569 5922 7818 9361
0239 1182 2479 3714 6098 7847 9516
0261 1201 2555 3872 6177 8023 9518
0350 1206 2576 4228 6234 8039 9520
0400 1370 2664 4291 6251 8274 9640
0586 1508 2693 4371 6477 8407 9655
0602 1668 2757 5003 6498 8414 9945
0604 1704 2918 5205 7103 8438
0641 1824 3078 5238 7299 8460
0713 1913 3121 5323 7387 8461
0794 1962 3129 5343 7522 8531
0943 2021 3224 5436 7625 8628

DAY - MANI SERIES Dr No:21
1st Prize Rs.50000/- 925777
2nd Prize Rs.7000/- 97901
3rd Prize Rs.3500/-
00828 04403 17869 19327 38719
39378 61833 68637 86290 96504
4th Prize Rs.200/-
1133 2360 2805 3199 3617 3913 5538
7222 7373 7614
5th Prize Rs.100/-
0013 0685 1197 2222 4745 5330 7339
8244 9425 9620
6th Prize Rs.50/-
0097 2402 3215 4293 5832 7375 8699
0245 2429 3237 4975 6057 7591 8880
0403 2494 3518 5008 6077 7628 8944
0497 2495 3647 5099 6080 7677 9193
0615 2510 3694 5168 6260 7684 9316
0632 2550 3911 5211 6268 7814 9475
0786 2669 4043 5282 6367 7846 9546
0890 2900 4160 5292 6369 7862 9800
0890 2949 4172 5301 6476 8052 9807
1054 2951 4259 5385 6525 8194 9871
1264 3050 4343 5450 6655 8198
1273 3129 4422 5525 6668 8205
1429 3158 4577 5689 6700 8228
2000 3159 4602 5753 7212 8381
2393 3184 4652 5799 7365 8603

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:26/11/22

DAY - KUMARAN SERIES Dr No:162
1st Prize Rs.50000/- 523992
2nd Prize Rs.7000/- 55688
3rd Prize Rs.3500/-
04396 25810 30654 42387 43268
44693 47259 51614 52586 73659
4th Prize Rs.200/-
0482 1684 2986 4048 5330 5576 5956
8332 8718 8823
5th Prize Rs.100/-
0257 0951 1861 2464 3075 5670 6959
8887 9709 9832
6th Prize Rs.50/-
0039 1552 2826 5006 6477 8010 9210
0040 1637 2940 5013 6604 8064 9494
0058 1832 3355 5025 6621 8129 9542
0067 2062 3444 5071 6627 8174 9570
0249 2075 3803 5076 6736 8229 9571
0540 2131 3886 5235 6770 8418 9606
0629 2167 3890 5431 6868 8512 9720
0660 2258 3910 5456 6930 8621 9803
1086 2348 4077 5544 7059 8630 9900
1106 2360 4130 5681 7203 8634 9972
1168 2439 4293 6121 7307 8698
1265 2466 4314 6162 7484 8831
1443 2500 4804 6239 7655 9076
1487 2623 4891 6293 7922 9168
1549 2806 4900 6305 7970 9199

DAY - VISHNU SERIES Dr No:162
1st Prize Rs.50000/- 137241
2nd Prize Rs.7000/- 47849
3rd Prize Rs.3500/-
22963 24437 49210 51783 59526
65640 74559 83511 89449 98702
4th Prize Rs.200/-
1930 2869 4429 4590 4859 5398 5459
7528 8733 9798
5th Prize Rs.100/-
0345 2255 3001 3852 4514 5639 6291
7916 9228 9835
6th Prize Rs.50/-
0076 1413 2925 4415 5773 7552 8730
0139 1432 2966 4460 5781 7738 8977
0436 1434 3027 4564 5911 7794 8905
0578 1709 3135 4687 5936 7813 9201
0654 1768 3425 4715 5993 7966 9208
0680 1906 3528 4927 6014 7949 9318
0744 1919 3544 4938 6394 7964 9439
0914 1979 3700 5016 6604 8100 9664
0919 2102 3759 5127 6664 8121 9763
0973 2121 3769 5181 6756 8133 9999
1043 2344 3990 5267 6852 8271
1059 2422 4011 5309 6908 8297
1084 2851 4073 5435 6921 8329
1343 2862 4307 5496 7331 8413
1361 2866 4370 5541 7518 8553

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:26/11/22

DAY - SWARNALAXMI SERIES Dr No:162
1st Prize Rs.50000/- 859718
2nd Prize Rs.7000/- 61901
3rd Prize Rs.3500/-
15588 26438 37321 48813 59395
61111 72301 83245 83862 94133
4th Prize Rs.200/-
1240 2884 3434 3792 3962 4932 5152
5582 5719 6857
5th Prize Rs.100/-
3129 3999 4061 5223 7098 7696 8962
9124 9188 9588
6th Prize Rs.50/-
0390 1608 3043 4321 5587 6668 8942
0447 1664 3079 4436 5676 6750 9049
0450 1694 3165 4687 5704 6753 9059
0605 1706 3198 4729 5713 6971 9189
0621 1860 3220 4732 5767 7593 9324
0623 1931 3266 4823 6023 7782 9427
0627 1951 3326 4842 6092 7928 9531
0681 2323 3356 4918 6190 7965 9704
0686 2492 3515 5024 6282 8030 9967
0773 2494 3574 5047 6294 8039 9969
0783 2531 3676 5144 6338 8249
0852 2656 3782 5163 6535 8435
1103 2697 3816 5234 6541 8479
1268 2718 4136 5462 6545 8595
1362 2840 4311 5487 6580 8731

DAY - LION SERIES Dr No:21
1st Prize Rs.50000/- 647859
2nd Prize Rs.7000/- 71192
3rd Prize Rs.3500/-
14512 25875 36504 47204 58250
69176 69796 71865 82781 93434
4th Prize Rs.200/-
0226 0355 4671 5389 5853 6346 6526
7471 7799 9946
5th Prize Rs.100/-
0326 1626 2656 2719 5051 6194 6275
6754 8424 8854
6th Prize Rs.50/-
0081 1370 2901 4089 5422 6585 8464
0119 1510 3206 4269 5633 6663 8587
0219 1688 3216 4295 5739 7253 8769
0345 1727 3245 4361 5766 7333 8969
0391 1824 3266 4411 5780 7366 9110
0417 1849 3316 4445 5837 7616 9556
0502 1853 3392 4470 5916 7727 9584
0509 1916 3454 4472 6084 7734 9674
0658 1920 3492 4558 6090 7903 9720
0795 1981 3502 4808 6168 7967 9910
0838 2118 3620 4814 6172 8048
1097 2386 3721 4895 6278 8065
1127 2569 3799 4962 6279 8183
1129 2592 3812 5073 6438 8231
1331 2877 3938 5228 6564 8352



పోలీసు రవాణా విభాగం అధికారులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న డిజిపి మహేందర్ రెడ్డి

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు రవాణా వ్యవస్థ పాత్ర కీలకం

### టిఎస్ వాహన్ వెట్ యాప్ ఆవిష్కరణ

### సందర్భంగా డిజిపి మహేందర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు రవాణా వ్యవస్థ పాత్ర అత్యంత కీలకమని డిజిపి మహేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర పో లీసు శాఖలో అన్ని విభాగాల వాహనాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన టిఎస్ వాహన్ వెట్ యాప్‌ను డిజిపి శని వారం ప్రారంభిం చారు. డిజిపి కార్యాలయంలో ఏర్పాటైన కార్యక్రమంలో డిజిపి మహేందర్ రెడ్డి ఈ యాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విభాగాల్లో గల వాహనాల నిర్వహణ స్థితిగతులను పరిశీలించేందుకు ఈ యాప్ దోహదపడుతుందని తెలిపారు. ఈ యాప్‌ను హైదరాబాద్‌లో గల పోలీసు రవాణా విభాగం పర్య వేక్షిస్తుందని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు శాఖలో వాహనాల కొనుగోలు కోసం 350 కోట్ల రూపాయలు మంజూర య్యాయని, ఈ ని ధుల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు జిల్లాలు, కమిషనరేట్లతో పాటు ఇతర విభాగాలకు నూతన వాహనాలు అందుబాటులో వచ్చాయని, వీటిని కాపాడుకోవాల్సి న బాధ్యత పోలీసు రవాణా విభాగానిదేనని ఆయన అన్నారు. ఉమ్మడి ఏపి హయాంలో పోలీసు శాఖలో 5600 వాహనాలు వుండగా తెలంగాణ ఏర్పాటయ్యాక వీటి సంఖ్య 20,019 కు పెరిగిందని డిజిపి తెలిపారు. ఇది రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఆయన అన్నారు. ఇంత భారీ సంఖ్యలో వున్న వాహనాలను సమర్థవంతంగా నిర్వ హించాల్సిన బాధ్యత పోలీసు రవాణా విభాగంపై వుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ వాహనాల నిర్వహణలో పోలీసు శాఖ ఇతర సర్కారీ విభాగాలకు ఆదర్శంగా వు ండని ఆయన అన్నారు. వాహనాల నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తున్న వారికి త్వరలో పురస్కారాలు అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిజిపి సంజయ్ కుమార్ జైన్, ఎస్‌పి రాజీవ్ కుమార్ సహా రాష్ట్రంలోని 59 పోలీసు రవాణా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఎగుమతుల్లో 2వ స్థానంలో తెలంగాణ

### రాష్ట్ర ఎగుమతుల శాఖ నివేదిక


**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** అంతర్జాతీయంగా జరుగుతున్న ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ 2వ స్థానంలో ఉంది. ఇక్కడ తయా రవుతున్న వస్తువుల్లో అత్యధికంగా 26.26 శాతం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. గత 2020-21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ఎగుమతుల శాఖ తాజాగా ఒక నివేదికను విడుదల చేసింది. ఆ ఏడాది 2,10,081 కోట్ల రూపాయల విలువైన సరుకులను విదేశాలకు ఎగుమతి చేసింది. ఇది రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 21.4 శాతంగా నమోదైనట్లు నివేదికలో వెల్లడించింది. ఎగుమతి అయిన వాటిలో 33.41 శాతం మందులు కాగా, 31.12 శాతం సేంద్రీయ రసాయనాలు ఉన్నాయి. ఎగుమతుల సంసిద్ధత పరంగా దేశంలో తెలంగాణ 2వ స్థానంలో, అనుకూలతల్లో 5వ స్థానంలో ఉంది. ఇక దేశం నుండి జరిగే ఔషధాల ఎగుమతిలో రాష్ట్రానిది 50 శాతం వాటాగా ఉంది. తర్వాతస్థానంలో సేంద్రీయ రసాయనాలు, మూడో స్థానం లో అణు యంత్రాలు ఉన్నాయి. అలాగే ఖనిజాలు, లవణాలు, పప్పు దిను సులు, కాఫీ,టీ, వైమానిక పరికరాలు, లోహ పరికరాలు, ఎలక్ట్రానిక్స్, ఎల క్ట్రికల్, వాహనపరికరాలు, బియ్యం, నూనెలు,మామిడి, నారింజ, మొక్క జొన్న, ద్రాక్ష, నిమ్మ ఎగుమతుల జాబితాలో ఉన్నాయి. కాగా రాష్ట్రం నుండి జరిగే ఎగుమతుల్లో 25.52శాతంతో మేడ్చల్ జిల్లా తొలి స్థానంలో ఉండగా, తదుపరి 20.11 శాతంతో రెండో స్థానంలో హైదరాబాద్ జిల్లా ఉంది.



## మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌లో నారాయణ విద్యార్థుల ప్రతిభ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** కొంగరకలాన్‌లోని నారాయణ సీఓ ఒలింపియాడ్ బాలికల హాస్టల్ వేదికగా మోడల్ యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. రాష్ట్రా స్థాయిలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. గురువారం జరిగిన గ్రాండ్ ఫినాలే కార్యక్రమం ఆసక్తిని రేకెత్తించింది. ఫైనల్‌కి చేరిన 55 మంది విద్యార్థులు గెలిగేట్స్‌గా వ్యవహారించి తమ ప్రతిభను కనబరిచారు. ప్రపంచంలో శాంతిస్థాపన, ఉన్నతవిద్య, మెరుగైన ఆరోగ్యం, మరియు ఆర్థిక సమస్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు, సూచనలు పంచుకున్నారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని రేకెత్తించి ప్రపంచ దేశాల పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించటమే ఈ కార్యక్రమం యొక్క ముక్య ఉద్దేశ్యమని నారాయణ గ్రూప్ స్కూల్స్ డీజీఎం గోపాల్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమం అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎంలు, ఆర్ అండ్ డి హెడ్స్, హైస్కూల్ కో ఆర్డినేటర్స్, ప్రిన్సిపాల్స్, సాఫ్ట్‌స్కిల్స డిపార్ట్‌మెంట్ హెడ్స మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర సుల్తాన్‌పుర్ ఇక రాహుల్ నగర్!



**ముంబయి, నవంబరు26:** నవంబరు 26, 2008న ముంబయిలో జరిగిన ఉగ్రదాడితో యావత్ ప్రపంచం వణికిపోయిన విషయం తెలిసిందే. ఆ మారణహోమం జరిగి శనివారానికి 14 యేళ్లు పూర్తికావస్తోంది. ఈ ఘటనలో అమరుడైన ఒక కానిస్టేబుల్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన జన్మించిన ఊరికి ఇప్పుడు ఆయన పేరునే పెట్టనున్నారు. మహారాష్ట్రలోని సుల్తాన్‌పుర్‌కు చెందిన రాహుల్ షిండే ఆ రాష్ట్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తించేవారు. ఆ దళానికి నవంబర్ 26న తాజ్ హోటల్‌లో జరుగుతున్న ఉగ్రదాడి గురించి సమాచారం అందింది. అక్కడ ఉన్న సామాన్య ప్రజలను రక్షించేందుకు వెళ్లిన మొదటి రక్షణ బృందంలో రాహుల్ కూడా ఉన్నారు. ఉగ్రమూకలతో పోరాడే క్రమంలో ఆయన పొట్టలో ఒక బుల్లెట్ దిగడంతో ప్రాణాలు కోల్పోయారు. ఆయన త్యాగాన్ని గుర్తించిన ప్రభుత్వం మరణానంతరం ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్ ఇచ్చి గౌరవించింది. ఇప్పుడేమో ఆయన గౌరవార్థం తన స్వగ్రామం సుల్తాన్‌పుర్‌ను రాహుల్ నగర్‌గా మార్చనున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వం అనుమతులన్నీ పూర్తయ్యాయి. ఇప్పుడు అధికారికంగా పేరు మార్చే కార్యక్రమం కోసం ఎదురుచూస్తున్నట్లు షిండే తండ్రి వెల్లడించారు. పది సంవత్సరాలుగా దీనికోసం ప్రయత్నిస్తున్నానని, ఇప్పటికి అనుమతులు వచ్చాయని వెల్లడించారు. మా ఊరికి నా బిడ్డ పేరు ఉండటం నాకెంతో గర్వంగా ఉంది అని ఉద్వేగానికి గురయ్యారు.

# భూటాన్‌తో బలపడిన భారత్ బంధం

### భూటాన్ శాట్ ప్రయోగ విజయంలో కీరోల్

**శ్రీహరికోట (తడ), నవంబర్ 26 ప్రభాతవార్త:** ఆసియా దేశాల్లో మనకు అతి సమీపంలో ఉన్న భూటాన్ దేశంతో సన్నిహిత సంబంధాలు ఒక్క ఉపగ్రహంతో బల పడ్డాయి. శనివారం మధ్యాహ్నం భారత అంతరిక్ష పరి శోధన సంస్థ భూటాన్ శాట్ ఉపగ్రహాన్ని పిఎస్‌ఎల్‌వి సి-54 రాకెట్ ద్వారా విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఐఎన్ఎస్ 2బి పేరుతో 18.28 కిలోల బరువు ఉన్న ఈ శాటిలైట్‌ను యుఆర్‌రావు స్పేస్‌సెంటర్ శాస్త్ర వేత్తలు బెంగుళూరులో నిర్మించారు. భూటాన్‌కు చెందిన పలువురు శాస్త్రవేత్తలు ఈ రాకెట్ నిర్మాణంలో పాలు పంచుకున్నారు. గతంలో భూటాన్ స్వయంగా ఉపగ్ర హాన్ని తయారు చేసి ప్రయోగించుకున్న దాఖలాల్లేవు. కేవలం భారతదేశం మొదటిసారి ఆసియా శాట్ ప్రయో గించినప్పుడు అందరితో కలిపి భూటాన్ కూడా ఈ ఉప గ్రహ సేవలు అందుకుంది. అయితే 2019 ఆగస్టులో భారత ప్రధాని నరేంద్రమోదీ భూటాన్ పర్యటనలో వారికి ఒక ఉపగ్రహాన్ని తయారు చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు భూటాన్‌కు చెందిన డిబిటిటి విభా గపు శాస్త్రవేత్తలు మన ఇస్రోతో కలిసి ఉపగ్రహాన్ని తయా రు చేసి శ్రీహరికోట నుంచి ప్రయోగించేలా ఏర్పాట్లు



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

మొదలయ్యాయి. అయితే ఇంతలోనే రెండేళ్ల పాటు కరోనా ఇబ్బందులు ఎదురయ్యాయి. వాటిని అధిగమించి ఇస్రో ఈ శాటిలైట్‌ను రూపొందించి శనివారం విజ యవంతంగా ప్రయోగించింది. భూటాన్ దేశానికి చెందిన సమాచార శాఖ మంత్రి ఖైమాంద్యాన్ వాంగ్చే, ఆ దేశానికి చెందిన అంబాసిడర్ (ఆర్‌దిన్ న్యూఢిల్లీ) నామ్‌గేల్, ఇతర శాస్త్రవేత్తలు, భూటాన్ అధికారులు షార్ కేంద్రానికి వచ్చి ఈ ప్రయోగ సన్నాహాలలో పాల్గొన్నారు. శనివారం వీరంతా ఒకరినొకరు అభినందించుకున్నారు. ఇండియా, భూటాన్ శాటిలైట్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా ఇస్రోకు చెందిన రవిచంద్రబాబు వ్యవహరించారు. మిషన్ డైరెక్టర్‌గా ఎస్ఆర్ బిజు ఉండగా, మన దేశీయ ఉపగ్రహం ఐఓఎస్ 06కు శాటిలైట్ డైరెక్టర్‌గా టి.సెల్వ వ్యవహరించారు. ఇదిలావుంటే భూటాన్ శాట్‌తో పాటు శనివారం విజయ వంతంగా కక్ష్యలో చేరిన 1117 కిలోల బరువు ఉన్న మన ఐఓఎస్ 06 శాటిలైట్‌ను కూడా యుఆర్‌రావు స్పేస్ సెం టర్‌లో రూపొందించారు. ఈ సముద్ర అధ్యయనాల ఉపగ్రహంలో అత్యంత శక్తివంతమైన ఉపకరణాలు, కెమెరాలు అమర్చారు. ఇది సముద్రంలోని వివిధ మార్పు లను పసిగడుతుంది. ముఖ్యంగా ఓషియన్ కలర్ మాని టర్ ద్వారా సముద్రంలో మార్పులతో పాటు సముద్రం లోతుల్లో సమూహంగా ఉండే చేపలను గుర్తించి మత్స్య కారులకు సమాచారం అందించే సౌలభ్యం ఇందులో ఉంది. ఫిక్సిల్ ఇండియా వారు 16.51 కిలోల బరువు ఉన్న ఆనంద్ శాట్‌ను రూపొందించి పిఎస్‌ఎల్‌వి సి-54 ద్వారా ప్రయోగించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే అతి చిన్న ఉపగ్రహాలను ధ్రువ స్పేస్ ఇండియా వారు థైబోల్ట్ పేరుతో నిర్మించారు. ఇవి రెండు కలిపి కేవలం 1.45 కిలోలుగా ఉన్నాయి. ఇక కమర్షియల్ శాటిలైట్లలో ఆస్ట్రో క్యాస్ట్‌కు చెందిన నాలుగు ఉపగ్రహాలు ఉన్నాయి. ఇప్పటికే ఇస్రో 385 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలో ప్రవేశపెట్టి వాణిజ్య లాభాలను ఆర్జించింది. అందులో కేవలం పిఎస్‌ఎల్‌వి రాకెట్ల ద్వారా ప్రయోగించినవి 349 ఉపగ్రహాలు ఉండటం విశేషం. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఇస్రోతో ఒప్పందం చేసుకున్న తర్వాత రాకెట్ ప్రయోగాలు విరివిగా జరుగుతున్నాయి. విదేశీ ఉపగ్రహాలు, ప్రైవేటు రాకెట్లు ఇబ్బడిముబ్బడిగా షార్‌కు తరలివస్తున్నాయి. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోట లోని మీడియా సెంటర్‌లో ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఇనుమడించిన ఉత్సాహంతో మాట్లాడారు. సంక్షిప్త దశలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టిన ఆనందం శాస్త్రవేత్తల కళ్లల్లో తొణికిసలాడింది.

### ఫాం హౌస్ కుట్ర కేసు...

## ముగిసిన న్యాయవాది ప్రతాప్ గౌడ్ విచారణ

**హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో సిట్ విచారణ వేగంగా సాగుతోంది. ఈ కేసుకు సంబంధిం చి శనివారంనాడు అంబర్‌పేట్‌కు చెందిన న్యాయవాది ప్రతాప్ గౌడ్‌ను సిట్ అధికారులు ఎనిమిది గంటల పాటు విచారించారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగిన ఈ విచారణలో ప్రతాప్ గౌడ్‌ను సిట్ అధికారులు అనేక అంశాలపై ప్రశ్నించారని తెలిసింది. ఈ కేసులో అరెస్టయిన రామచంద్ర భారతి, సింహయా జులు, నందకు మార్‌లతో ప్రతాప్ గౌడ్ సంబంధాలు కలిగి వుండడం, వీరితో కలిసి పలుమార్లు ప్రయాణాలు సాగించడం వంటి అంశాలపై సిట్ అధికారులు ప్రశ్నించార ని తెలిసింది. రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల ఖా తాల నుంచి ప్రతాప్ గౌడ్‌కు పలుమార్లు నగదు బదిలీ జరిగినట్లు గుర్తించిన సిట్ అధికారులు ఇదే అంశంపై ప్రశ్నించారని సమా చారం. ఇదే సమయంలో గతంలో నందకుమార్ అంబర్‌పేట్‌లో హోటల్ నిర్వహించగా దానికి కావాల్సి న పెట్టుబడుల్లో కొంత భాగం ప్రతాప్ గౌడ్ సమకూర్చినట్లు సిట్ అధికారులు గుర్తించి దీనిపైనా అతన్ని విచారించారని తెలిసింది. రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌లతో ప్రతాప్ గౌ డ్ సెల్‌ఫోన్లలో మాట్లాడిన సంభాషణల రికార్డులను కూడా సిట్ అధికారులు పరిశీలించి దీనిపైనా అతన్ని ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రతాప్ గౌడ్ సెల్‌ఫోన్‌ను సిట్ అధి కారులు శుక్రవారం నాడు వి చారణ సందర్భంగా జప్తు చేయడం తెలిసిందే. దీనిని పరిశీలించగా రామచంద్ర భారతి, సింహ యాజులు, నందకుమార్‌లతో జరిపిన సంభాషణల వ్యవహారం బయటకు వచ్చింది. కాగా సిట్ విచారణలో ప్రతాప్ గౌడ్ అనేక విషయాలను అంగీక రించాడని తెలిసింది.

రామచంద్ర భారతి, సింహయాజులు, నందకుమార్‌ల తో తనకు వ్యాపార పరంగా సంబంధాలున్నాయని, ఇదే సమయంలో తాను వారి వద్ద డబ్బులు తీసుకోవ డంతో పాటు కొన్నిసార్లు వారికి చెల్లింపులు చేసినట్లు అతను అంగీకరించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ప్రతాప్ గౌడ్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అవసరం అయితే మరోసారి విచారణకు రావాలని ప్ర తాప్ గౌడ్‌ను సిట్ అధికారులు ఆదేశించారు. కాగా సోమవారం నాటి విచారణకు నందకుమార్ భార్య చిత్రలేఖ హాజరు కానున్నారు.



ప్రెస్‌క్లబ్‌లో ఆడిపాడుతున్న గద్దర్, ఏపూరి సోమన్న,చిత్రంలో మహేష్‌రాజ్ తదితరులు

## నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరుపెట్టాలి: గద్దర్

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం నూతనంగా నిర్మించే పార్లమెంట్‌భవనానికి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పేరుపెట్టా లని ప్రజా యుద్ధనౌక గద్దర్ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం సోమాజి గూడ ప్రెస్‌క్లబ్‌లో నూతన పార్లమెంట్ భావన నామకరణ కమిటీ, ఆల్ ఇం డియా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఎస్సీ,ఎస్టీ ఆర్గనైజేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా దీనికి కాన్ఫెడరేషన్ స్టేట్ ప్రెసిడెంట్ మహేష్‌రాజ్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగే ర్యాలీకి మద్దతుగా కవులు, కళాకారుల చారిత్రాత్మక పాటల రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన గద్దర్ మాట్లాడుతూ దేశప్రజా స్వామ్యానికి ప్రతీకగా నిలిచింది అంబేద్కర్ అని ఆయన తన నాలెడ్జ్‌తో దేశం ముఖ్యచిత్రాన్ని మార్చేశారన్నారు. ఆయన మనదేశంలో పుట్టడం దేశ ప్రజల అదృష్టమన్నారు. కావున ఆయన మనదేశానికి, ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా నూతనంగా నిర్మించే పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తాము పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు. ఈసందర్భంగా గద్దర్, ఏపూరి సోమన్నలతోపాటు చాలామంది కళాకారులు తమ పాటలతో అలరించారు.

## రెయిన్‌బో హాస్పిటల్‌చే రూ.1.2 కోట్ల పరికరాల పంపిణీ

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** ఆపరేషన్ థియోటర్లను శుభ్రంగా ఉంచేందుకు అవసరమైన పరికరాలను ప్రభుత్వ ఆసుపత్రులకు రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ విరాళంగా అందించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రక టనలో రెయిన్‌బో హాస్పిటల్ వాటి వివరాలను వెల్లడించింది. సిఎస్ఆర్ కింద తెలంగాణలో ఉన్న సర్కారీ దావాఖానాలకు 1.2 కోట్ల రూపాయల విలువైన 100 ఎయిర్ పెట్రీ శాంపిలింగ్ సిస్టంలను అందించింది. ఇవి గాలిలోని బ్యాక్టీరియా, ఫంగస్‌ను కనిపెట్టడానికి సాయ పడతాయని తెలిపింది. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రభుత్వ వైద్య సదుపాయాలను మెరుగుపచేందుకు కృషి చేస్తోందన్నారు. పరికరాలను అందించిన రెయిన్‌బో హాస్పిటల్‌కు ధన్యవాదాలు తెలిపారు. సర్జికల్, పోస్ట్ ఆపరేటివ్ ఇన్ఫెక్షన్ల నివారణలో ఇవి సహాయ పడతాయని చెప్పారు.

హోంమంత్రి మహ్మద్ అలీ మాట్లాడుతూ ఈ ఎయిర్ పెట్రీ శాంప్లర్స్ ఆపరేషన్ థియోటర్లలో సర్జకీ ముందే బ్యాక్టీరియా, ఫంగస్ ఉనికిని కనుగోవడంతో ప్రాణాంతకమైన పరిస్థితులను నివారించడానికి సహాయపడు తుందన్నారు. రెయిన్‌బో చిల్డ్రన్స్ హాస్పిటల్ సిఎండి కంచర్ల రమేష్ మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఓటీలలో గాలిని మైక్రో బయో





పరికరాలు అందజేస్తున్న రోయిన్‌బో హాస్పటల్ ప్రతినిధులు

లాజికల్ మానిటరింగ్ చెయ్యడం అనేది అంటువ్యాధుల నివారణలో ఒక చురుకైన విధానమన్నారు. అంతేకాకుండా ఇది రోగిని ఎన్నో ఇన్ఫెక్షన్స్ బారిన పడకుండా కాపాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య విద్య డైరక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైం పోలీసులకు నరేష్, పవిత్రా లోకేష్‌ల ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబర్ 26, ప్రభాతవార్త:** టాలీవుడ్ సినీ నటుడు సీనియర్ నరేష్,నటి పవిత్రా లోకేష్ లు శనివారం నాడు సిటీ సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. తమ పట్ల అసభ్య కరంగా వార్తలు వ్యాపింప చేస్తున్న సోషల్ మీడియా, యూ ట్యూబ్ ఛానల్‌లపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు సైబర్ క్రైం పోలీ సులను కోరారు. తమ ఫోటోలను అశ్లీలంగా మార్ఫింగ్ చేసి, సమాజం లో తమ పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లే విధంగా కొన్ని యూ ట్యూబ్ ఛానళ్లు వ్యవహరిస్తున్నా యని వారు తమ ఫిర్యాదులో తెలిపారు. కాగా వీరి ఫిర్యాదుపై సిసిఎస్ సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయసాగారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.52/2022-23/ABD/DB/NIT/883.
తేది: 26.11.2022
హైదరాబాద్, హైదర్‌గూడలోని పాత ఎమ్మెల్యే క్వార్టర్ల ప్రాంగణంలో MS-II బ్లాకు ఎదుట పాడయిపోయిన కాంపౌండువాల్ (ప్రధాన రోడ్డు) పునర్నిర్మాణము-(2వ పిలుపు), ECV: రూ.7,74,266/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 26.11.2022న మ.2.30గం.లు. డౌన్‌లోడ్ చివరి తేది: 05.12.2022న మ.2.00గం.లు, బిడ్ తెరచు తేది: 05.12.2022న మ.2.30గం.లు. ఇ-మెయిల్: ee_abd@yahoo.com, ఫోన్ నెం. 040-29700814/ సెల్: 9440818113. మరిన్ని వివరములకు https://www.tender.telangana.gov.in.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B), అసెంబ్లీ భవనముల డివిజన్, హైదరాబాద్.
DIPR.No.2439-DP/CL/Advt/1/2022-23 తేది: 26.11.2022

## జమ్ముకాశ్మీర్‌లో ఓటర్లుగా ఐదు లక్షలమంది స్థానికేతరులు

### బిజెపిపై ధ్వజమెత్తుతున్న రాజకీయ పార్టీలు

**శ్రీనగర్, నవంబరు 26:** జమ్ముకాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దు తర్వాత అనేకపరిణామాలు కనిపిస్తున్నాయి. ఇక్కడ స్థానిక పార్టీలు నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపితోపాటు జాతీయ పార్టీ కాంగ్రెస్ ఇతర పార్టీలను కాదని బిజెపిని ఎలాగైనా అధికారంలోకి తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపణలు మిన్నంటాయి. 370వ అధికరణం రద్దుతో కాశ్మీర్‌లో స్థానికే తరులుకూడా అక్కడ స్థిరపడి ఆస్తులు కొనుగోలుచేసే అవకాశం దక్కింది. దీనితో తమకు అనుకూలమైనవారిని బిజెపి అక్కడకు తరలిస్తోందన్న ఆరోపణలున్నాయి. జమ్ముకాశ్మీర్ అసెంబ్లీకి త్వరలో ఎన్నికలునిర్వహించేం దుకు వీలుగా నియోజకవర్గాల పునర్విభజన, ఓటర్ల జాబితా సవరణ వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఓటర్ల జాబితాలోకి భారీ ఎత్తున ఓటర్లను చేరుస్తున్నారు. తాజాసవరణల తర్వాత ఓటర్ల జాబితాలోకి కొత్తగా ఐదులక్షలమంది ఓటర్లు చేరడంతో స్థానికేతరుల వివాదంమరోసారి తెరపైకి వస్తోంది. బిజెపిని పవర్‌లోకి తెచ్చేందుకు వీలుగా బయటివారిని పెద్ద ఎత్తున ఓటర్లుగా నమోదుచేయించినట్లు స్థానికపార్టీలు ఆరోపిస్తున్నాయి. జమ్ముకాశ్మీర్‌లో మొత్తం 78.44 లక్షలమంది ఓటర్లు ఉంటే ఇపుడు తాజాగాచేరిన 5.1 లక్షలమందితోకలుపుకుని మొత్తం ఓటర్లసంఖ్య 83.59



లక్షలుగా ఉంది. దీనితో అక్కడెన్నికల నిర్వహణకు మార్గం సులువైందని అధికారులు చెపుతున్నారు.

వచ్చే ఏడాదిమార్చిలోపు ఇక్కడి మంచుపరిస్థితుల దృష్ట్యా ఎన్నికలునిర్వహించేపరిస్థితులు లేవు. కానీ రాజకీయపార్టీలుమాత్రం త్వరగా ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘంపై ఒత్తిడిని పెంచు తున్నాయి. అలాగే కొత్త ఓటర్లపైనా అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నాయి.

రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్
ఈశాన్య రైల్వే, గోరఖ్‌పూర్
2022-23 సంవత్సరానికిగాను క్రీడల కోటా యందు భర్తీ ప్రక్రియ
ఎంప్లాయ్‌మెంట్ ప్రకటన నెం.NER/RRC/SQ/2022-23 తేదీ:26.11.2022
ఆన్‌లైన్ దరఖాస్తునకు చివరి తేదీ: 25.12.2022
ఈశాన్య రైల్వే యందు 2022-23 సంవత్సరానికిగాను క్రీడల కోటా యందు వివిధ క్రీడల విభాగాలలో లెవెల్-2/3 (గ్రేడు పే 1900/2000)లో 16 పోస్టులకు మరియు లెవెల్-4/5 (గ్రేడు పే 2400-2800)లో 05 పోస్టులకు అర్హతగల అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి.
సవివర సమాచారం కోసం, దయచేసి 26.11.2022 నాటి ఎంప్లాయ్‌మెంట్ న్యూస్/రోజ్‌గార్ సమాచార్ మరియు ఈశాన్య రైల్వే యొక్క వెబ్‌సైట్ www.ner.indianrailways.gov.in ను చూడగలరు.
ఛైర్మన్
CPRO/RRC-06 రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్,గోరఖ్‌పూర్
ఏ ప్రయాణీకుల ఫిర్యాదుకు మొబైల్ నెం. 09794845955కు SMS చేయగలరు.
రైలు పైకప్పు మరియు ఫుట్‌బోర్డుపై ప్రయాణం చేయరాదు

## మళ్లీ సత్యేందర్ జైన్ వీడియోల కలకలం

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న ఆప్ నేత, ఢిల్లీ మంత్రి సత్యేందర్ జైన్‌కు సంబంధించిన సిసిటివి దృశ్యాలు వరుసగా వెలుగులోకి వస్తున్నాయి. మొన్న మసాజ్, నిన్న బయటి ఫుడ్, నేడు ఏకంగా జైలు అధికారితో ముచ్చట్లు ఇవన్నీ ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీని మరింత ఇరకాటంలో పడేశాయి. తాజా వీడియోలో అప్పటి జైలు సూపరింటెండెంట్ అజిత్ కుమార్ మంత్రిని కలిసినట్లు కనిపిస్తోంది. జైల్లో జైన్‌కు వీఐపి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో కొద్ది రోజుల క్రితం ఆయనపై సస్పెన్షన్ వేటు పడిన విషయం విదితమే. తాజా వీడియోను బిజెపి ట్విట్టర్‌లో షేర్ చేసింది. అందులో పలువురు జైలు గదిలో మంత్రితో మాట్లాడుతున్నారు. సందర్శన వేళలు దాటిన తర్వాత అజిత్ కుమార్ ఆయనను కలిసినట్లు తెలుస్తోంది. అజిత్ రాగానే మిగతా వారంతా బయటకు వెళ్లిపోయారు. తీహార్ జైలుకు సంబంధించి మరో వీడియోను మీడియా బయటపెట్టింది. ఈ సారి ఆ ఫుటేజీలో సత్యేందర్ దర్బార్‌లో జైలు సూపరింటెండెంట్ కనిపిస్తున్నారు. ఇప్పటికే ఆయన సస్పెండ్‌అయ్యారు. రేపిస్టుతో మర్దనా చేయించుకోవడం, లగ్జరీ ఆహారం తర్వాత ఈ దృశ్యాలు వచ్చాయి. ఇదేనా అవినీతిపై ఆప్ జరిపేపోరాటం? దీనిని కేజ్రీవాల్ సమర్థించుకుంటారా? జైన్‌ను తొలగిస్తారా? అని బిజెపి అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శలు చేశారు.



## తెలంగాణలో బిజెపికి టిఆర్ఎస్ అనుబంధ సంస్థ:టిపిసిసి అధికార ప్రతినిధి అయోధ్యరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త**తెలంగాణలో బిజెపికి టిఆర్ఎస్ అనుబంధ సంస్థ అని టిపిసిసి అధికార ప్రతినిధి అయోధ్యరెడ్డి అన్నారు. శని వారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆ రెండు పార్టీల మద్య పంచాయతీ ఉంటే లిక్కర్ స్కాంలో కవిత పేరు ఉన్నా నోటీసు ఎందుకు ఇవ్వలేదన్నారు. ప్రజల దృష్టిలో కొట్లాడుకుం టున్న ట్లు డ్రామాలు, ప్రజా సమస్యలు పక్కదారి పట్టించేందుకు ఇలా చేస్తున్నా రన్నారు. లిక్కర్ స్కాంపై బిజెపి నాయకులు స్పందన లేదన్నారు. కాళేశ్వ రంతో పాటు ఇతర కుంభకోణాలపై మాట్లాడే బిజెపి నేతలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. విభజన చట్టం హామీలు, ముంపు మండలాలు, రాష్ట్ర సమస్యలపై ఎప్పుడు పోరాడిన దాఖలాలు లేవన్నారు. కేవలం ఒకరి నొకరు కాపాడుకునేందుకు ఈ డ్రామాలు అన్నారు. మహిళా నేత రవళిరెడ్డి మాట్లాడుతూ ముందస్తు ప్లాన్ ప్రకారమే బిజెపి వరకు ఏమీ లేదు. లిక్కర్ స్కాంలో కవిత పేరు తీసేయగానే బిఎల్ సంతోష్‌కు సిట్ విచారణ నుంచి ఊరట అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలాన్ని తమ బలంగా బిజెపి



చెప్పుకుంటుందన్నారు. రాందేవ్ భాబాపై బిజెపి నాయకులు ఎలాంటి స్పం దన చేయకపోవడం దారుణం అని కాల్వసుజాత అన్నారు. భే షరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ లేకుంటా కవిత ఉనికి లేదన్నారు. తెలంగాణ బిల్లు ఆమోదం పోందడంలో రాహుల్‌గాంధీ కీలక పాత్ర అన్నారు. రాహుల్ జోడో యాత్ర గురించి పిచ్చిగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం అన్నారు.

मौलाना आज़ाद नेशनल उर्दू यूनिवर्सिटी مولانا آزاد نیشنل اُردو یونیورسٹی
MAULANA AZAD NATIONAL URDU UNIVERSITY
(A Central University established by an Act of Parliament in 1998)
(Accredited 'A' Grade by NAAC)
Gachibowli, Hyderabad 500 032, Telangana State
ప్రవేశానికి ప్రకటన-నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు 2022-23
MANUU, హైదరాబాద్ క్యాంపస్‌లో మాత్రమే, SAMANA కాలేజ్ ఆఫ్ డిజైన్ స్టడీస్ హైదరాబాద్ వారి భాగస్వామ్యంతో ఫ్యాషన్ డిజైనింగ్ మరియు ఇంటీరియర్ డిజైనింగ్ ప్రోగ్రాంలలో (నైపుణ్యాభివృద్ధి ప్రోగ్రాంలు) సర్టిఫికేట్, డిప్లొమా మరియు అడ్వాన్స్‌డ్ డిప్లొమా ప్రోగ్రాంలు ఆఫర్‌కు సంబంధించిన ప్రవేశానికి ఆన్‌లైన్ దరఖాస్తులు, MANUU కోరుతోంది.
ప్రవేశాలు ప్రతిభ ద్వారా
- పార్ట్‌టైమ్ ప్రోగ్రామ్‌లు (MANUU విద్యార్థుల కొరకు)- i) ఇంటీరియర్ డిజైనింగ్‌లో సర్టిఫికేట్ ii) ఫ్యాషన్ డిజైనింగ్‌లో సర్టిఫికేట్. iii) ఇంటీరియర్ డిజైనింగ్‌లో డిప్లొమా iv) ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిప్లొమా.
- ఫుల్ టైమ్ ప్రోగ్రామ్‌లు (MANUU విద్యార్థులు కాని వారికి)- i) ఇంటీరియర్ డిజైనింగ్‌లో డిప్లొమా ii) ఫ్యాషన్ డిజైనింగ్‌లో డిప్లొమా iii) ఇంటీరియర్ డిజైనింగ్‌లో అడ్వాన్స్‌డ్ డిప్లొమా iv) ఫ్యాషన్ డిజైనింగ్‌లో అడ్వాన్స్‌డ్ డిప్లొమా.
ఆన్‌లైన్ దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ: 10వ డిసెంబరు, 2022.
దరఖాస్తులు ఆన్‌లైన్‌లో మాత్రమే అంగీకరించబడతాయి. 28.11.2022 నుండి యూనివర్శిటీ వెబ్‌సైటుపై దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంటాయి. తదుపరి వివరాలకు లేదా ఏ స్పష్టీకరణకు దయచేసి admissionsregular@manuu.edu.in కు ఇ.మెయిల్ మరియు వెబ్‌సైట్ దర్శించండి.
హెల్ప్‌లైన్ నం.లు: కోర్సు వివరాల కొరకు 7075753187 మరియు దరఖాస్తు మరియు రిజిస్ట్రేషన్ విచారణలకు 6207728673 (ఉ.9 గం. నుండి సా.5 గం.వరకు).
నవంబరు 27, 2022 www.manuu.edu.in రిజిస్ట్రార్

కనీసం రేంజర్ జీవిత త్యాగమైనా పోడు సమస్యకు పరిష్కారం చూపగలదా అంటే ఒక్కమాటలో అవుననే పరిస్థితి లేనేలేదు. 13.12.2006 తేదీకి ముందు గిరిజనులైతే రెండుతరాలు, గిరిజనేతరులైతే మూడు తరాల పాటు, అడవుల్లో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తుంటే..,అదిగో అలాంటివారిని గుర్తించి, వారికి ఆ భూములపై సకల రికార్డు హక్కులిమ్మని ఆ కేంద్ర చట్టంచెప్పింది. లబ్ధిదారుల గుర్తింపు కూడా "పెసా" కమిటీల ద్వారా గ్రామ సభలు నిర్వహించి, అప్రూవ్ చేయాలని, ఇలా ఆమోదం పొందిన వారికిమాత్రమే పోడు పట్టాలివ్వాలని చట్టంలో పొందుపరిచారు. కానీ జరిగిందేమిటి? నాటి ప్రభుత్వాల పరస్పర విరుద్ధ నిర్ణయాలతో ఈ ఫారెస్ట్‌డ్వెల్లర్స్ ఏక్ట్ కాస్తా అపార్థాలకు దారితీసి అంతా గందరగోళమైంది. ఈ చట్టం రాష్ట్రపతి ఆమోదం పొందిందో లేదో "అడవుల్ని ఎవరు నరికేసినా పట్టాలిచ్చేస్తారు" అంటూ పలు రాజకీయపార్టీలు వారి స్వార్థ ప్రయోజనాలకోసం తప్పుదారి పట్టించేశారు. అడవుల్ని నరికించేశారు. పరిస్థితులు అదుపు తప్పుతున్నాయని, అటవీహక్కుల చట్టంలోని ప్రయోజనాలను హైజాక్ చేసేందుకు, బోగస్ లబ్ధిదారులు పుట్టుకొస్తున్నారంటూ, ఆరోజుల్లోనే కేంద్రరాష్ట్ర నిఘాసంస్థలు ప్రభుత్వాలను హెచ్చరించినా,ఎవ్వరూ పట్టించుకోలేదు.ఈరోజుప్రభుత్వం చిత్తశుద్ధితో "లబ్ధిదారుల గుర్తింపుకోసం" గ్రామసభలను ముమ్మరం చేసింది. ఐతే ఈ సభల్లో 2006 డిశెంబర్ 13 తరువాత పోడు పొజిషన్‌కి వచ్చినవారూ ఉన్నారు, ఉంటారు, సహజం. కానీ వీళ్ళని ఎంపిక చేయడం జరిగే పనికాదు. చట్టంలో పొందుపరచిన కటాఫ్‌డేట్‌కి లోబడి లబ్ధిదారులను గుర్తించి, తత్తిమా వాళ్ళని వదిలేసేపరిస్థితి ప్రస్తుతానికైతే లేదని అటవీ సిబ్బందే వాపోతున్నారు.ఏం చేయలేని పరిస్థితుల్లో తాము మాత్రమే సమిధలమవుతున్నామని వారుపడుతున్న ఆవేదన హృదయవిదారకమే. ఇలాంటి సందర్భాల్లోనే వేదాంత ధోరణి పుట్టుకొచ్చి " కాలమే పరిష్కారం చూపాలి" అంటూ అందరూ మనసు దిటవు చేసుకోవడం మినహా చేసేదేముంది ?

# పోడు సమస్యకు గ్రామ సభ పరిష్కారం చూపగలదా?

**జాగు వెంకటరత్నం**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూభాగంలో 24 శాతం అనగా 26.9లక్షల హెక్టార్‌లలో అటవీ ప్రాంతం కలిగి ఉంది. అట్టి అటవీప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33శాతానికి పెంచాలనే లక్ష్యంతో హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఒక పక్క ఇటువంటి చెట్లను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడుతూ ప్రభుత్వం వివిధ దశల్లో పథకాలను అమలు చేస్తుండగా మరోపక్క అటవీ భూముల ఆక్రమణ, చెట్లునరికివేత వంటి విధ్వంసకర చర్యలకు పర్యావరణం తీవ్రంగా నష్టపోతుంది. ఇటువంటి చర్యల వలన 2,94,693 హెక్టర్‌ల భూమి ఆక్రమణలో ఉన్నట్లు తెలుస్తుంది. అంటే 24శాతం ఉన్న అడవి 11శాతానికి పరిమితమైనట్లు సర్వేలు తెలియజేస్తున్నాయి.దేశంలోనే అత్యంత వేగంగా అడవులు అంతరించిపోయే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని, దీనిపై దిద్దుబాటు చర్యలు చేపట్టాలని,పర్యావరణాన్ని కాపాడుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ 2011 తరువాత ఒక్క సెంటు భూమి కూడా అటవీభూములను నరికితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడవులలో అనేక తెగలకు చెందిన గిరిజనులు నివాసం ఉంటూ అడవి తల్లినే నమ్ముకుని అడవుల్లోదొరికే రకరకాల పంటలతో పాటు గుట్టలపైన, వాగుల వెమ్మట మొక్కజొన్న, సజ్జలు,రాగులు వంటి పంటలను పండించుకుంటూ అడవి బిడ్డలుగా జీవనం సాగిస్తుంటారు.ఇట్టి ప్రశాంతమైన అటవీప్రాంతాలలోసరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్‌ఘడ్ నుండి వలస వాదులుగా వచ్చిన వలసగిరిజనులు (గొత్తికోయలు),గిరిజనేతరులు ఈ అటవీభూములపై కన్నేసి లక్షలాది ఎకరాలను పోడుకొట్టి అడవుల ధ్వంసానికి నాందిపలికారు. ఇట్టి పరిస్థితులను పసిగట్టిన స్థానిక గిరిజనులు సైతం కాపాడాల్సిన అడవులను పోడు పేరుతో లక్షలాది ఎకరాలను నరికి వాటికి హక్కుపత్రాలు కల్పించమని ఉద్యమబాట పట్టారు. ఓటు బ్యాంకును అస్త్రంగా ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తున్న పార్టీలు పోడు భూముల సమస్యను అనువుగా మలుచుకుని పార్టీల బలాలు పెంచుకోవడం కోసం పోడుభూముల ఉద్యమానికి ఆజ్యంపోశారు. సంప్రదాయబద్ధంగా చేసుకునే వ్యవసాయం కొరకు సాగులోకి తీసుకువచ్చిన అటవీభూములపై హక్కుపత్రాలు కల్పించమని సంవత్సరాల తరబడి పోడు భూముల గిరిజన రైతులు ప్రభుత్వాలను కోరుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 28జిల్లాల నుండి 2,845 గ్రామపంచాయతీల నుండి 4,14,353 దరఖాస్తులు 12,46,846 ఎకరాలకు పోడు భూముల హక్కు పత్రాలు కల్పించమని ప్రభుత్వానికి సమర్పించుకున్నారు. ఇట్టి ధరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం 11లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు కల్పిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. నిజానికి



అటవీ పోడుభూముల హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేసింది. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం పోడు భూములను కలిగి ఉన్న రైతులకు హక్కులు కల్పించాల్సి ఉంటుంది. 2005 డిశంబర్ 13కు ముందు అటవీ భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులందరికి ఆ భూములపై హక్కు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాల్సి ఉంది. ప్రభుత్వ సర్వేప్రకారం 2006 అటవీహక్కుల చట్టం ఆచరణలోనికి వచ్చిన నాటిని 1.60వేల ఎకరాలకు మాత్రమే హక్కు కల్పించేందుకు అర్హత ఉన్నది.2006 అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్‌వోఎఫ్‌ఆర్) క్రింద కొంతమందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. అప్పుడు చేసుకున్న దరఖాస్తులు వేలసంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి. ఈచట్టం ప్రకారం గిరిజనులకు కానీ, గిరిజనేతరులకు కానీ మూడుతరాలుగా (కనీసం75సంవత్సరాలు) అక్కడ నివాసం కలిగిఉంటే వారికి సహజంగా అటవీ భూములపై హక్కులు కల్పించాల్సి ఉంది. ఈ చట్టం ప్రకారం 2017 చివరి నాటికి 11 లక్షల ఎకరాలకు హక్కులు కల్పించాలంటూ 1,86,534 దరఖాస్తులు అయ్యాయి. వీటిలో 6,30,714 ఎకరాలకు గాను,1,83,10 మంది రైతుల నుండి వ్యక్తిగతంగా దరఖాస్తులు తీసుకున్నారు. సామూహిక (కమ్యూనిటీ) కేటగిరి కింద 4,70,605 ఎకరాలకు 3,427 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దీనిలోఅయితే అప్పటికే దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 82,572 దరఖాస్తులను రద్దు చేశారు. అదేవిధంగా 9,743 ధరఖాస్తులను పెండింగ్‌లో ఉంచారు.ఈ చట్టం ప్రకారం ఒక కుటుంబానికి గరిష్టంగా 4హెక్టార్ల భూమి మాత్రమే సాగుచేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ నిబంధన ప్రకారం పోడుసాగులో ఉన్న మిగిలిన భూముల్లో ఫారెస్టు అధికారులు మొక్కలు నాటడం ప్రారంభించారు. దీంతో ఫారెస్టు అధికారులకు పోడు భూమిరైతులకు మధ్యఘర్షణ వాతావరణం మొదలైంది.ఇట్టి ఘర్షణ వాతావరణాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల పరిష్కార దిశగా కార్యాచరణ సిద్ధం చేసింది. అయితే అడవుల్లో ఆదివాసీలకే హక్కు ఉండాలని, కేంద్రం ప్రభుత్వం 5వ షెడ్యూల్డ్‌లో చేరుస్తూ 1/70చట్టాన్ని తెచ్చింది. ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం అంతరించిపోతుందని గిరిజన తెగలనుఉద్దేశ్యంతో తీసుకొచ్చిన ఈ చట్టాన్ని అనేకమంది ధిక్కరిస్తూ అనేక వేలఎకరాల అటవీ భూములు గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నట్లు సర్వేలో తేటతెల్లమైంది. సంవత్సరాల తరబడి జటిలంగా ఉన్న పోడుభూముల వ్యవహారాన్ని పరిష్కరించడానికి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన పోడురైతులకు పట్టాలు ఇచ్చేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో 140ను జారీ చేసింది. ఈ జీవో ద్వారా గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల జాబితాను పరిగణలోకి తీసుకుని అటవీ, రెవెన్యూశాఖ అధికారులు సర్వే ప్రారంభించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పరిధిలో ఉన్న పోడు భూముల వ్యవహారంలో ఇప్పటికే 50శాతం సర్వే పూర్తిచేశారు.రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిలో పోడుభూముల కోసం మంత్రుల కమిటీని ఏర్పాటు చేసి ఒక్కోజిల్లాలో ఒక్కొక్కమంత్రిని ఇంచార్జ్‌గా నియమించింది. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లాలలో ఈ పోడుభూముల సమస్య అధికంగా ఉంది. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, అదిలాబాద్, మహబూబాబాద్ జిల్లాలలో అధికంగా పోడు భూముల సమస్య ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకుని గ్రామస్థాయిలో సర్వేలను నిర్వహిస్తున్నారు. ఇట్టి సర్వేలను ఆయా జిల్లాల కలెక్టర్‌లు, ఐటిడిఏ పీవోలు, అదనపు కలెక్టర్‌లు ఆకస్మికంగా తనిఖీ చేస్తూ సర్వేసిబ్బందిని పలుసూచనలు ఇస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెంలో 349 గ్రామపంచాయతీ పరిధిలోని 750గ్రామాలలో గిరిజనులు, గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. గత సర్వేరిపోర్టు ఆధారంగా17,47,971ఎకరాలుండగా అటవీ విస్తీర్ణం 10,13,698 ఎకరాలున్నట్లు నివేదికలుచెప్తున్నాయి. ఇందులో పోడు భూములు2,94,890 ఎకరాలలో సాగులో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.ఇందులో 64,491మంది గిరిజనులు, 18,246 మంది గిరిజనేతరులు హక్కు పత్రాలు కోసం దరఖాస్తుచేసుకున్నారు. అత్యధికంగా పినపాక నియోజకవర్గంలో పోడుభూములు సాగులోఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం పోడుభూముల సమస్యను పరిష్కరించడం కొరకు140 జీవోను జారీచేయడంపై గిరిజన ప్రజాప్రతినిధులు హర్షంవ్యక్తంచేశారు. అయితే క్షేత్రస్థాయిలో సర్వేకొరకు వెళ్ళిన అధికారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అత్యధిక శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురవ్వడంతో పోడు రైతుల నుండి తీవ్రవ్యతిరేకత వస్తున్నట్లు తెలుస్తుంది.అయితే ఇట్టిసర్వేకు సంబంధించిన సమాచారం మొత్తం ప్రభుత్వంగోప్యంగా ఉంచుతున్నట్లు సమాచారం. పోడుభూముల సమస్య క్రమేపీకల్లోల పరిస్థితులకు దారితీస్తున్నది. చాలా ఏళ్ళుగా ఈ వ్యవహారంలో ఓముగింపు రాకపోగా రానురానూ ఆరోగ్యకర వాతావరణం కనుమరుగైపోతున్నది. ఇందుకు కారణాలేవైనా, కారకులెవరైనా, నిబద్ధతగల రేంజి ఆఫీసర్ శ్రీనివాసరావుని మనం పోగొట్టుకున్నాం. రోజులు గడిచేకొద్దీ గాయాన్ని అందరం మరచిపోవచ్చుకానీ ఈ మలుపు చాలా ప్రమాదకరమైంది.పోలీస్ తరహాలో ఆయుధాలిచ్చినా,బిఎస్ఎఫ్ స్థాయిలో రక్షణ వలయాలను సమకూర్చినా,ఈ భద్రతా సమూహాలేవీ " పోడు సమస్యకు" ఏవిధమైన పరిష్కారం చూపలేవు. ఇది లేనప్పుడు పోడుభూముల ఆశావహుల డిమాండ్‌ని తీర్చలేరు. అది తీరనప్పుడు అటవీశాఖ ఇదే విధంగా ఏళ్ళతరబడి మానసిక సంఘర్షణ అనుభవించి తీరాల్సిందేనా అనేది వారి ఆందోళన. ●

# గెలుపు నడక!

మధ్యప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

రాహుల్ సాగిస్తున్న 'భారత్ జోడో యాత్ర' చినుకులా మొదలై తుపానుగామారుతోంది. గతవారం, అంతకు ముందు వారం ఈ యాత్రలో రాహుల్ చేసిన ప్రసంగాలు, ఆయన యాత్రనుసాగించిన తీరుచూస్తే కొద్ది రోజులలోనే ఎంతో మార్పువచ్చిన విషయం స్పష్టంగా కనిపిస్తుంది. ఆయనసోదరి ప్రియాంక గాంధి కూడా యాత్రలో పాల్గొనడంతో 'రాహుల్ మిషన్'కు కొత్తకళ వచ్చినట్లుయింది. గత గురువారం (24 నవంబరు)ప్రియాంక యాత్రలో పాలుపంచుకొనే సరికి దాదాపు సగందూరాన్ని రాహుల్ చుట్టేశారు. సెప్టెంబరు ఏడవ తేదీన కన్యాకుమారిలో జోడోయాత్ర ప్రారంభించేసరికి కనిపించిన రాజకీయ వాతావరణం వేరు, ఇప్పుడు కనిపిస్తున్నది వేరు. జనం మధ్యకువచ్చి, ఆ జనంతో చేతులుకలిపి,దారి పొడవునా వారి సమస్యలు తెలుసుకుంటూ,అక్కున చేర్చుకొంటూ రాహుల్ సాగిస్తున్న ఈయాత్ర రానురాను ప్రజాదరణ పెంచుకోవడమేగాక, అగ్రశ్రేణి రాజకీయ నేతలందరిని ఆలోచింపచేట్లు చేస్తున్నదని కూడా అనిపిస్తోంది.నిన్న శనివారానికి రాహుల్ యాత్ర 80 రోజులు పూర్తిచేసుకొంది. తమిళనాడులోని కన్యాకుమారిలో మొదలుపెట్టి కేరళ, కర్ణాటక,ఆంధ్ర,తెలంగాణ, మహారాష్ట్రను దాటి మధ్యప్రదేశ్ చేరుకొంది. గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో మధ్యలో అక్కడ కూడా రాహుల్ తనవంతు ప్రచారంచేసి వచ్చారు. రెండు సభల్లో ప్రసంగించి అక్కడి కాంగ్రెస్ కార్యకర్తల్లో జోష్‌ను పెంచారు. గుజరాత్ ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి రావడానికి బిజెపి యత్నిస్తుండగా,అక్కడ అధికారాన్ని కైవసం చేసుకొనడానికి కాంగ్రెస్,ఆప్ కూడా యథాశక్తి ప్రయత్నిస్తున్నాయి.అయితే దేశమంతా యాత్రచేస్తున్న రాహుల్ గుజరాత్ ఎన్నికల ప్రచారంపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించలేకపోయినా,పార్టీలోని మిగిలినముఖ్యనేతలందరు అక్కడే తిష్టవేయడంతో పార్టీలో కొంతమేరకు ఆశలు చిగురిస్తున్నాయి.ఈదశలో ప్రియాంక యాత్రలోకి ప్రవేశించడం పార్టీవర్గాలలో మరిన్ని ఆశలను చిగురింపచేస్తున్నదనే చెప్పాలి. గత గురువారం 78వ రోజున ప్రియాంక, ఆమెభర్త రాబర్ట్ వాద్రా, కుమారుడు రెహాన్ కూడా యాత్రలో పాల్గొన్నారు.వారిని చూసేందుకు ప్రజలుకూడా పెద్దసంఖ్యలో తరలిరావడంతో, కొన్ని కిలోమీటర్ల మేర జనప్రవాహం ఒక్కటే కనిపించింది. ముఖ్యంగా గిరిజనులతో రాహుల్, ప్రియాంక మమేకంకావడం,వారికి ప్రజలు బ్రహ్మరథం పట్టడం,అటు బిజెపిని కూడా ఆలోచింపచేశాయనడంలో సందేహంలేదు. గుజరాత్‌లో ఉధృతంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న ప్రధానిమోడీ, అమిత్‌షాలు అందుకే రాహుల్‌పై తమ వాగ్బాణాలను గురి పెడుతున్నట్లు కనిపిస్తుంది.



రాహుల్‌గాంధీ

మధ్యప్రదేశ్‌లో ఐదు లోక్‌సభ,26అసెంబ్లీనియోజకవర్గాల పరిధిలో దాదాపు 380కి.మీ.మేర రాహుల్ యాత్ర సాగుతోంది.తర్వాత రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది. అయితే అక్కడి నుంచే ఆయనకు తలనొప్పి మొదలయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.మిత్రపక్షం డిఎంకె అధికారంలో ఉన్న తమిళనాడులోగానీ, ఎపి, తెలంగాణ, మహారాష్ట్రల్లోగానీ రాహుల్ యాత్రకు ఎక్కడా ఏ సమస్య ఎదురు కాలేదు.రాహుల్ తెలంగాణపర్యటనలో ఉండగానే మునుగోడు ఉపఎన్నిక జరిగింది.ఒక దశలో రాహుల్ మునుగోడు ప్రచారానికి వెళ్లవచ్చనే అంతా భావించారు. కానీ పరిస్థితిని ఊహించారేమో! మునుగోడును టచ్ చేయకుండానే యాత్రసాగిపోయింది. అలాగే ఇప్పుడు మధ్యప్రదేశ్‌లో యాత్ర జరుగుతుండగానే పొరుగున గుజరాత్‌లో అసెంబ్లీపోలింగ్ మొదటి దశ(డిసెంబరు 1న) జరుగనుంది.పూర్తిస్థాయి అసెంబ్లీ ఎన్నికలు కావడం, అక్కడి ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్ఠాత్మకంగా భావించడంతో సూరత్,రాజ్‌కోట్‌లోరెండు బహిరంగసభల్లో రాహుల్‌ప్రసంగించి వచ్చారు. ఇంత వరకు అంతా సజావుగానే సాగినా, మధ్యప్రదేశ్ పూర్తయి రాజస్థాన్‌లోకి ప్రవేశించగానే రాహుల్‌కుకొన్ని సమస్యలు ఎదురయ్యే సూచనలే కనిపిస్తున్నాయి. నిజానికి రాజస్థాన్‌లో కాంగ్రెస్‌ప్రభుత్వమేఅధికారంలో ఉన్నది. కానీ ముఖ్యమంత్రిగా ఉన్న అశోక్ గెహ్లోట్, ప్రత్యర్థి సచిన్ పైలట్‌మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుండంతో దాని ప్రభావం రాహుల్ యాత్రపై కూడా పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. రాహుల్ పాదయాత్రలో ఇప్పటిదాకా కాంగ్రెస్ పాలితరాష్ట్రాలులేవు. మొదటిసారి రాజస్థాన్ ఎదురు కాబోతోంది.అక్కడ గుర్జార్ల ప్రభావం అధికం.అక్కడ ఎవరు పర్యటించినా వారిని ఆకట్టుకొనేవిధంగా వ్యవహరించవలసిందే. విజయ్‌సింగ్ భైంస్లా గుర్జార్లనేతగా కాంగ్రెస్‌లో కీలక పాత్రనే పోషిస్తున్నారు. వారందరు సచిన్‌పైలట్‌ను బలపరచడం,ఆయన్ని ముఖ్యమంత్రిని చేయనిపక్షంలో జోడోయాత్రను అడ్డుకొంటామని హెచ్చరించడం ప్రస్తుతం వివాదాస్పదమవుతోంది. మధ్యప్రదేశ్,రాజస్థాన్ రెండూ వచ్చేయేడాది అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతూండడంతో అన్నివర్గాల మధ్యసయోధ్యకుదుర్చుతూ యాత్ర సాగించడం రాహుల్‌కు కొంత సమస్యగానే మారవచ్చు.మధ్యప్రదేశ్ ప్రాచరంలో ఉండగానే పర్యావరణవేత్త మేధాపాట్కర్ వంటివారు కూడా యాత్రలో పాల్గొనడంతో అదికూడా కొంత వివాదాస్పదమవుతోంది. రాహుల్ పర్యటనలో చాలా చోట్ల విద్యావేత్తలు, సినీనటులు, కళాకారులు కూడా రాజకీయనేతలతో పాటుపాల్గొనడం,సంఘీభావం ప్రకటించడం జరుగుతోంది. అయితే కొందరు పాల్గొనడాన్ని బిజెపి వంటి పార్టీలు వివాదాస్పదం చేయడంతో రాహుల్‌కు అది కూడా ఒకసమస్యగా మారుతోంది.ఇప్పుడు ప్రియాంక గాంధీకూడా యాత్రలోకి వచ్చారుగనుక ఆమె మద్దతుదారులుకూడా నేరుగా యాత్రలో పాల్గొనడం జరుగుతుంది.యాత్ర బలోపేతానికి ఇది తోడ్పడినా, వివాదాస్పదం కాకుండా కాశ్మీర్ చేరగలిగితే లోక్‌సభ ఎన్నికల్లో కనీసం8నుంచి 10శాతం ఓట్లు కాంగ్రెస్ పెంచుకునే సూచనలు కనిపిస్తున్నాయి.అదే జరిగితే రాహుల్ ప్రయత్నం జయప్రదమైనట్లే అనుకోవాలి. ●

# మలేసియాలో మళ్లీ సంకీర్ణం

మలేసియా

**గన్ని మోహన్**


ఆసియా ఖండంలోని కీలక దేశం మలేసియాలో ఎట్టకేలకు రాజకీయ అనిశ్చితికి ఆదేశ రాజు తెరదించారు. రాజు అల్‌సుల్తాన్ అబ్దుల్లా సుల్తాన్ అహ్మద్‌షా ప్రధాని పదవికి మాజీ డిప్యూటి ప్రధానిగా పనిచేసిన అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అయితే అన్వర్ కూటమి 83 సీట్లు గెలుచుకున్నప్పటికీ మలేసియా ప్రజలు ఎక్కువగా ఆయన అతివాద సిద్ధాంతాల ప్రాబల్యం తమకు చేటుతీసుకురాగలదన్న భావనలో ఉన్నారు. అంతేకాకుండా 3.30 కోట్ల జనాభా ఉన్న మలేసియాలో మూడింట రెండొంతుల మంది చైనా, భారతీయ మైనార్టీజాతులకు సంబంధించిన వారే ఎక్కువ మందిఉన్నారు. ఈదశలో రెండేళ్లలోనే నాలుగోప్రధానిని ఎన్నుకోవాల్సిన దుస్థితి మలేసియాకు ఎదురైందన్న భావనను తుడిచిపెట్టేందుకు దేశ రాజు తన ఎంపికలో అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇబ్రహీం పార్టీ పకటాన్ హరపన్ కూటమి పీపుల్స్ జస్టిస్‌పార్టీ ఈ నేత అన్వర్ ఇబ్రహీం ప్రస్తుత ఎన్నికల్లో 82సీట్లు గెలిచింది. ఇది కాకుండా పెరికతాన్ నేషనల్ కూటమిలో ప్రధానపార్టీ బిఇఆర్ ఎస్ఎటియు ఈపార్టీనే మలేసియన్ యునైటెడ్ ఇండిజీనియస్ పార్టీగా పేర్కొంటారు. ఆపార్టీకి మొహి యుద్దీన్ యాసిన్ నేతగా కొనసాగుతున్నారు. ఆ పార్టీకి ఈఎన్నికల్లో 73 సీట్లు వచ్చాయి. ఇదేకూటమిలో మరో కీలకపక్షం పాన్ మలేసియన్ ఇస్లామిక్‌పార్టీ ముద్దుగా పిఎఎస్ అని పిలుచుకుంటారు. ఇవి కాకుండా బారిసాన్ నేషనల్ కూటమి యునైటెడ్ మలేసియా నేషనల్ ఆర్గనైజేషన్ ఈపార్టీకి నాయకుడు ఇస్మాయిల్ సబ్రీ యాకూబ్ నేతగా ఉన్నారు. ప్రస్తుతం 30 సీట్లు గెలుచుకుంది. ఏదిఏమైనా 222 స్థానాలున్న మలే సియా పార్లమెంటుకు ఏ ఒక్కపార్టీకి మెజార్టీ స్థానాలు రాలేదు. ఏపార్టీకైనా అధికారంలోకి రావాలంటే కనీ సం 122 స్థానాల మెజార్టీ అవసరం అవుతుంది. మెజార్టీమార్కు రాకుండా హంగ్ పార్లమెంటువైపు నడవడంతో మలేసియా రాజు తనకున్న విశేషాధికా రాలతో అన్వర్ ఇబ్రహీంను ఎంపిక చేసారు. అన్వర్ ఎంపికపట్ల ఇతర పార్టీనేతల్లో భారీ ఎత్తున నిరసన ఉన్నప్పటికీ అంతర్గతంగా అసమ్మతి పెరుగుతున్నప్పటికీ రాజాజ్ఞతో ఎవ్వరూ నోరుమెదపలేకపోతున్నారు. దీనికితోడు గత ప్రభుత్వాలన్నీ కూడా అవినీతితో కూరు కునిపోయి ఇతర ప్రధానులు జైలుశిక్షను అనుభవిస్తున్న దాఖలాలు కూడాఉన్నాయి. ప్రస్తుతం పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ప్రధాన పార్టీలు కాకుండా చిన్న పార్టీలుకూడా సీట్లు సాధించాయి. గబుంగాన్ పార్టీ సరావక్ ప్రధాన పక్షంపార్టీ పెసాకా భూమి పుత్ర బెర్సాతు పార్టీనాయకుడు అబాంగ్ జోహరి ఒపాంగ్ ఈ కూటమికి 23స్థానాలు వచ్చాయి. ఇక గబుంగాన్ రక్యాత్‌సభా ఈ కూటమిలో బెర్సాతు సభావర్గంతోపాటు ప్రధాన నేత హాజీజీ నూర్ కొనసాగుతున్నారు. ఈ కూటమికి ఆరుసీట్లు వచ్చాయి. వీటితోనపాటే షఫీ అబ్దాల్ నాయకత్వంలోని వారిసాన్ పార్టీ మూడు సీట్లు గెలిస్తే లారీ షీన్‌జురైద కుమారుద్దీన్ పిబిఎంపార్టీ ఒకే ఒక్కసీటు గెలిచింది. ఇక మాజీ ప్రధాని మహతీర్ మహ్మద్ నాయకత్వంలోని పెజుయాంగ్‌పార్టీ ప్రధాన పక్షంగా ఉన్న జిటిఎ కూటమి ఒక్కసీటుకూడా గెలిచింది లేదు.ఉపఎన్నికల్లో భారీ స్థానాలు గెలుచుకుంటున్న యుఎం ఎన్ఓ ముందస్తు ఎన్నికలకోసం తీవ్రంగా కృషిచేసిసాధించినా మెజార్టీ స్థానాలు సాధించలేకపోయింది. ఆరుదశాబ్దాలకు పైగా పాలించిన యుఎంఎన్ఓ లెక్కలు తప్పడంతో ఇపుడు కొత్తగా ఏర్పడే సంకీర్ణంలో చిన్న పార్టీగానే కొనసాగుతోంది. ఎన్నికల ప్రచారంలో పెరికతాన్ నేషనల్‌కు గ్రామీణ ప్రాంతాల మలయ్ తెగల మద్దతు కూడా ఎక్కువ లభించింది. పిఎస్‌నేత మహియుద్దీన్ యాసిన్ గతంలో యుఎంఎన్ఓలోనే కొనసాగారు.



అన్వర్


కానీ 2015లో అధికారంలో ఉన్న పార్టీయుఎంఎన్ఓ నేత. అప్పటిప్రధాన మంత్రి నజీబ్‌రజాక్ అవినీతిని యాసిన్ ప్రశ్నించడంతో పార్టీ నుంచి వైదొలగాల్సి వచ్చింది.నజీబ్ ప్రస్తుతం 12ఏళ్లజైలు శిక్షలో ఉన్నారు. అవినీతి ఆరోపణలతో యుఎంఎన్ఓపై 2018 ఎన్నికల్లో మరో సంకీర్ణం విజయం సాధించింది. కానీ రెండేళ్లకే పతనం అయింది. 2020లో యాసిన్ మలేసియా ప్రధానిగా కొనసాగారు.2021లో యాసిన్ కూడా పదవీచ్యుత్యుడై యుఎంఎన్ఓకు చెందిన ఇస్మాయిల్ యాకూబ్ సబ్రీ ప్రధాని పీఠంలోకి వచ్చారు. ఆయనహయాంలో ద్రవ్యోల్బణం పెరిగి ఆర్థిక అస్థిరత పెరిగిపోవడంతో కరోనా లాక్‌డౌన్‌కాలం నాటి నష్టాలు వంటివి ఆయనకు చెడ్డపేరు తెచ్చాయి. పిఎస్ పార్టీ సొంతంగా 44 స్థానాలు సాధించినా ఆ పార్టీనేత హదీ అవాంగ్‌కు నోటి దురుసుతనం కారణంగా దేశాన్ని నడిపించలేరన్న భావన కూడా వ్యక్తం అవుతోంది. వీటన్నింటి నేపథ్యంలోనే ఇపుడు కొత్తనాయకుడిగా గతంలో ప్రధాని చేసిన అనుభవం ఉన్న అన్వర్ ఇబ్రహీంను నియమించారు. 1997లో ప్రధాని మహతీర్ మహ్మద్ సెలవులో వెళ్లినపుడు ఆయన రెండు నెలల ఆపద్ధర్మ ప్రధానిగా కూడా వ్యవహరించారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న హంగ్‌పార్లమెంటు నుంచి గట్టెక్కించి రాజకీయ అస్థిరతను పారద్రోలేందుకు ఇపుడు మలేసియా రాజు మలేసియా జాతీయ పాలనపై అవగాహన ఉన్న అన్వర్ ఇబ్రహీంకే మొగ్గు చూపించారు. ఇపుడు పాలన దిశగా ఇతర మిత్రులను కలుపుకుంటేతప్ప విశ్వాసంపరంగా అన్వర్‌అధిగమించే స్థాయిలేదు. ఆ దిశగానే ఇపుడు కీలకమైన మంత్రి పదవులను తోటి మిత్రులకు కట్టబెట్టడం, వారి రాజకీయ చరిత్రను ముందేపసిగట్టి ఆ దిశగా అడుగులు వేస్తేతప్ప అన్వర్‌కు రాజకీయంగాను, పాలనాపరంగాను భవిష్యత్తు ప్రకాశవంతంగా ఉండబోదని చెప్పుకోవచ్చు.ప్రస్తుతం ఎన్నికైన ప్రధాని ఇపుడు ఆదిశగానే చేస్తున్న కసరత్తులు ఆయనకు రాజకీయ భవిష్యత్తును ప్రసాదిస్తాయని నిస్సందేహంగా చెప్పవచ్చు. ●

# మోడీ 'కంచుకోట'పై మళ్లీ కాషాయజెండా?



పతకమూరు దామోదర్ ప్రసాద్

జాతిపిత మహాత్మా గాంధీ, భారత తొలి హోంమంత్రి 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్, ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ 'జన్మభూమి' కర్మభూమి అయిన గుజరాత్‌రాష్ట్రంలో 15వ శాసనసభ 182 స్థానాలకు డిసెంబర్ 1, 5వ తేదీలలో జరిగే ఎన్నికల ప్రచారం ఉధృతస్థాయికి చేరుకొంది. 1995లో 121 స్థానాలు గెలిచి అధికారంలోకి వచ్చిన కమలం పార్టీ అప్రతిహతంగా గత 27 ఏళ్లుగా అధికారం చెలాయిస్తూ మళ్లీకూడా అధికారం తమదేనన్న ధీమాతో ఉన్నా,సాంప్రదాయకంగా తలపడే కాంగ్రెస్ పార్టీతోబాటు ఈసారి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీపార్టీ బరిలోకి దిగడంతో ముక్కోణపు పోటీ నెలకొంది. ఆమ్ ఆద్మీపార్టీ ఉచిత విద్యుత్, మెరుగైన విద్య,వైద్యం అంటూ నినాదాలతో గుజరాత్ ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తుండటంతో కమలనాథులు ఎన్నికల్లో గెలవడానికి సర్వశక్తులూఒడ్డుతున్నారు. ఆమ్ ఆద్మీపార్టీ కేజ్రీవాల్ ఆరునెలల ముందునుండే గుజరాత్ ఎన్నికలపై కేంద్రీకరించి ఇసుదాన్‌గద్వీ (బిసి)ని తమ సిఎం అభ్యర్థిగా ప్రకటించి ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. హిందుత్వాన్ని ఆలంబనగా చేసుకున్న కేజ్రీవాల్ పార్టీ 'జై శ్రీరామ్' నినాదాలిస్తూ భారతీయ కరెన్సీపై లక్ష్మీ,గణేశుల చిత్రాలు ముద్రించాలని కోరుతూ, తాము అధికారంలోకి వస్తే అయోధ్య రామాలయ సందర్శనకు ఉచిత యాత్రా సౌకర్యం కల్పిస్తామని వాగ్దానం చేస్తూ పట్టణాలు, నగరాలలోని బిజెపి మద్దతుదార్ల ఓట్లను ఆకర్షించేప్రయత్నంచేస్తోంది. ఈ యేడాది మార్చినాటికి ఏడుకోట్ల జనాభాకు చేరుకున్న గుజరాత్‌లో మొత్తం ఓటర్లు నాలుగుకోట్ల 91లక్షలు కాగా వారిలో మహిళలు రెండుకోట్ల 37లక్షలు, పురుషులు రెండు కోట్ల 53 లక్షలు. తొలి విడతగా 89 స్థానాలకు డిసెంబర్ 1న, రెండోవిడత ఉత్తరమధ్య గుజరాత్ 93స్థానాలకు డిసెంబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. డిసెంబర్ 8న ఫలితాలు ప్రకటిస్తారు.విస్తీర్ణంలో 6వ పెద్దరాష్ట్రంగా, జనసంఖ్యలో దేశంలో 9వస్థానంలో ఉన్న గుజరాత్‌లో వ్యవసాయం, వర్తక, వాణిజ్యాలు పరిశ్రమలే ప్రధాన జీవనాధారాలు. దాదాపు 1శాతం జనాభాగల గిరిజన ఆదివాసీలకు 27,తొమ్మిది శాతంజనాభాగల దళితులకు 13అసెంబ్లీ స్థానాలు రిజర్వుచేశారు. మూడు దశాబ్దాలుగా అధికారంలోలేకపోయినా కాంగ్రెస్ పార్టీ 40 శాతం ఓటుబలం కలిగి గట్టిపోటీ ఇస్తున్నా మోడీప్రభ, కమలనాథుల ఎన్నికల రణతంత్రంతో నిలబడలేకపోతోంది.పటేళ్లను దువ్వి ఆకర్షించడానికి బిజెపి అధినాయకత్వం అనేక చర్యలు చేపట్టి ఒకశాతం జనాభాలేని జైనులకుచెందిన విజయ్ రూపానిని సిఎం పదవినుండి తప్పించి భూపేంద్ర పటేల్‌కు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టింది. భూపేంద్ర ప్రస్తుతం ఘట్లోడియా స్థానం నుండి పోటీ చేస్తున్నారు.పటేదార్ అనామర్ ఆందోళనకు నాయకత్వంవహించిన యువతనే హార్దిక్‌పటేల్ (29)ని బిసిల సమస్యలపై పోరుకు దిగిన అల్పేష్‌ఠాకుర్‌ను బుజ్జగించి కమలం పార్టీలో చేర్చుకున్నారు.ఉనాలో దళితులకోసం పోరాటంచేసి అందరిదృష్టిని ఆకర్షించిన జిగ్నాష్‌మేవానీ కాంగ్రెస్‌లోచేరి ఆపార్టీ తరపున గాంధీనగర్‌నుంచి ఎన్నికల బరిలో నిలిచారు. గుజరాత్ జనాభాలో దాదాపు 15శాతం ఉన్నపటేళ్లు ప్రధానంగారైతువర్గం. 50అసెంబ్లీ స్థానాల్లో పటేళ్ల పాత్రకీలకం.మరో 40స్థానాల ఫలితాలనుసూరత్ నగరంలో నాలుగు అసెంబ్లీ ఫలితాలను ప్రభావం చేయగలరు. అందుకే కాంగ్రెస్ 42,బిజెపి 45,ఆమ్ ఆద్మీపార్టీ 46 స్థానాలను పటేల్ కులస్తులకు కేటాయించాయి. యువనేత హార్దిక్‌పటేల్ ఇప్పుడు అహ్మదాబాద్‌లోని విరామ్‌గావ్ నుండి కమలం గుర్తుపై కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే లఖాబోయ్ చార్వాడ్‌నుండి గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. బిజెపి లేవాపటేళ్లకు 25,కడ్వాపటేళ్లకు 20, బిసిలకు అత్యధికంగా 58మంది అభ్యర్థులకు (వారిలో ఠాకుర్లే అధికం)15మంది ఎస్సీలు, 28మంది ఎస్టీలకు టికెటిచ్చి అందరి ఆదరణతో ఈసారి 150స్థానాలు గెలవగలమని ధీమాతో ఉంది. ప్రధాని నరేంద్రమోడీ ఎన్నికల తేదీల ప్రకటనకుకొన్ని నెలల ముందే ఎన్నోఅభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసి కమలం పార్టీ గెలిపించడానికి గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. భారత్ జోడో యాత్రకు రెండు రోజులు విరామం ప్రకటించి కాంగ్రెస్‌నేత రాహుల్ సూరత్ సౌరాష్ట్రలలో ఎన్నికల ప్రచారం చేస్తూ కేంద్రం, గుజరాత్‌లలోని బిజెపి ప్రభుత్వాలు బడాపెట్టుబడిదార్ల కోసమే పనిచేస్తున్నాయని, పేదలూ రైతుల



కోసం కాదని నిశితంగా విమర్శించారు.పెద్ద పారిశ్రామికవేత్తలకు లక్షలకోట్ల రుణాలు మాఫీచేస్తూ పేద మధ్యతరగతి, రైతువర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారనీ ప్రధాని మోడీ దాంబికాలుపోతున్నారనీ కమలం పార్టీ ఓటు ద్వారా గద్దెదించాలనీ రాహుల్ గుజరాత్ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోడీ రాహుల్ విమర్శలను తిప్పికొడుతూ వారిది రాజవంశం. తాను సామాన్యుడిననీ, రాముడు, కృష్ణుడు కాలం నుండి ఆదివాసీలున్నా కాంగ్రెస్ వారి బాగోగులు పట్టించుకోలేదన్నారు. తొలి విడత ఎన్నికలు జరిగే కచ్, సౌరాష్ట్ర ప్రాంతాలలో ఎన్నో ప్రచారం సభల్లో ప్రసంశించిన మోడీ గుజరాత్ అభివృద్ధికి కమలం సుపరిపాలనే కారణమన్న ఆదునిక గుజరాత్‌ను నిర్మించింది తామేనన్నారు. కమలం గుర్తుకు ఓటేస్తే తనకు ఓటేసినట్లేనీ, మళ్లీ గెలిపించి నవ గుజరాత్ నిర్మాణానికి నాంది పలకాలనీ, రెండింజన్ల (కేంద్ర,రాష్ట్రం) ప్రభుత్వాలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా అమలు చేసి సుపరిపాలన అందిస్తామనీ ప్రధాని ఎన్నికలన సభల్లో హామీఇస్తున్నారు. మోడీ ప్రధానిగా ఉన్నందుకే ఎన్నో భారీ ప్రాజెక్టులు గుజరాత్‌కు వచ్చాయి. 38,837 పరిశ్రమలకో తమిళనాడు దేశంలో తొలిస్థానంలో నిలవగా, మహారాష్ట్ర రెండో స్థానంలో ఉండేది. ప్రధాని చొరవ వల్ల గుజరాత్‌లో పరిశ్రమల సంఖ్య 28,479కి పెరిగి,రెండోస్థానంలో నిలిచి 20లక్షలమందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.మహారాష్ట్ర (11 కోట్లజనాభా)3వ స్థానంలోకి వెళ్లింది.2020-21లో మహారాష్ట్రద్రవ్యలోటు రూ.54,618 కోట్లు కాగా గుజరాత్ ద్రవ్యలోటు రూ.33,516 కోట్లు. ఇదే కాలంలో గుజరాత్ స్థూల ఉత్పత్తి (జిఎస్‌డిపి) రూ.18,79,826. ఇది అంతకుముందు సంవత్సరం కంటే 13శాతం అధికం.మోడీ ఆయన బృందం గుజరాత్ నమూనా గురించి ఊదరగొడుతున్నా అభివృద్ధి ఫలాలు అందరికీ అందడంలేదనీ, ఆరోగ్య,వైద్యరంగాలలో సాధించాల్సింది ఎంతోఉందని స్పష్టమవుతోంది. అహ్మదాబాద్‌లో మంచినీరు, విద్యుత్,సౌకర్యాలు మెరుగ్గాఉన్నా గుజరాత్ పల్లెల్లో ఎక్కడ చూసినా మురుగునీరు పారుతూ, చెత్తాచెదారం పేరుకుని అపరిశుభ్రంగా ఉండటం. మట్టిరోడ్లే గతికావడం చూస్తే స్వచ్ఛభారత్ అవశ్యకత గుజరాత్‌లోనే మరింతకాలం కొనసాగాల్సిన అవసరం ఉంది.గుజరాత్ నమూనా వల్ల పట్టణాలు నగరాల్లో మధ్యతరగతి, కొత్త మధ్యతరగతి వర్గాలువెరిసి బిజెపి వారి ఓట్లతోనే 73 స్థానాలకుగాను బిజెపి 55 గెలిచింది. ఈసారికూడా అదే ధీమాతోవున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఇళ్లకు 300యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచితవిద్య, మెరుగైన వైద్యసౌకర్యాలు కల్పిస్తామని,18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.వెయ్యి, యువతకు రూ. మూడువేల నిరుద్యోగ భృతి, రూ.మూడు లక్షల వరకు రైతుల రుణాల రద్దువంటి వాగ్దానాలు చేసింది.దీంతో కలవరపడిన బిజెపికూడా బాలికలకు ఉచిత సైకిళ్లు,కాలేజీ యువకులకుస్కూటర్లు, రైతులకువడ్డీలేని రుణాలవంటి ఉచిత హామీలిస్తోంది.కాంగ్రెస్ కూడా వంటగ్యాస్ సిలెండర్ రూ.500కే ఇస్తామనీ, 300 యూనిట్లవరకు ఉచితవిద్యుత్, పది లక్షల ఉద్యోగాల్పన, రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం,రూ.3వేల నిరుద్యోగ భృతి, మత్స్యకారులకు రూ.మూడు లక్షల వరకు రుణమాఫీ వంటి ఎన్నికల హామీలతో ఆకట్టుకుంటోంది.రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోట్ గుజరాత్ ఎన్నికలను పర్యవేక్షిస్తూ పార్టీ జాతీయనేతలతో ప్రచారం చేయిస్తున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా ప్రచారం చేయనున్నారు.ఎన్‌సిపికి మూడు స్థానాలిచ్చి కాంగ్రెస్ 179 స్థానాలకు పోటీ చేస్తోంది. భారతీయ గిరిజన పార్టీ బలం ఆదివాసీల ప్రాంతాలకే పరిమితం.కాంగ్రెస్‌కు ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, బిసి ఓట్లే కీలకం. ఒవైసీ మజ్లిస్‌పార్టీ పోటీకి దిగడం వల్ల పరోక్షంగా బిజెపికి మేలు జరిగి కాంగ్రెస్‌కు కొంత నష్టం జరగవచ్చంటున్నారు.2021 ఫిబ్రవరిలో 8నగరపాలక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో ఆరు బిజెపికి దక్కాయి.సూరత్‌నగర పాలక సంస్థ ఎన్నికల్లో 28కార్పొరేట్ స్థానాలు దక్కడంతో ఆమ్ ఆద్మీపార్టీలో గుజరాత్ పీఠంపై ఆశలు చిగురించాయి.నగరంలో బిజెపి ఓట్లను ఆమ్ ఆద్మీ పార్టీ ఆకర్షిస్తే తమకు ఎక్కువ స్థానాలు వస్తాయని కాంగ్రెస్ ఆశ. గ్రామీణ ఓట్లు చీలితే మేలని కమలం నమ్మకం. గుజరాత్‌లో 90 లక్షల రైతులున్నారు. సేద్యపురంగం సంక్షోభం, కనీస మద్దతు ధర రాకపోవడం వారినికృంగదీస్తోంది. ఆమ్ ఆద్మీ పార్టీ 2014నుండి గుజరాత్ నుండి విస్తరించడానికి యత్నిస్తున్నా ఒక్కసీటు గెలవలేదు.ఈసారి ముక్కోణపు పోటీ వల్ల ఓట్లు చాలా వచ్చి పోటీ ప్రధానంగా కాంగ్రెస్, బిజెపిల మధ్య ఉంటుందని మోడీ ప్రధానిగా ఉండటం, అనేక అభివృద్ధి పథకాలు చేపట్టడం వల్ల ఏడవసారి కూడా విజయం తమదేనని, మోడీ కోటపై మళ్లీ కాషాయ జెండా ఎగరడం తథ్యమని కమలనాథుల ధీమా. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# ఆస్ట్రేలియా యువతి హత్యవెనుక మిస్టరీ!

**ఆస్ట్రేలియా, నవంబరు 26:** ఆస్ట్రేలియాలో ఓ యువతిని హత్య చేసి భారత్‌కు పారిపోయిన వ్యక్తిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. ఆ యువతిని అతడు ఎందుకు చంపాడో నాలుగేళ్ల తర్వాత కారణం వెల్లడైంది. 2018లో క్వీన్స్ లాండ్‌లో రజ్వీందర్ సింగ్ అనే భారతీయ వ్యక్తి, బీచ్‌లో టోయా కార్డింగ్లే అనే అమ్మాయిని



కడతేర్చాడు. హత్య చేసిన రెండ్రోజుల తర్వాత రజ్వీందర్ ఆస్ట్రేలియా నుంచి పరారయ్యాడు. ఆస్ట్రేలియా ప్రభుత్వం అతడిపై రూ.5.50 కోట్ల నజరానా ప్రకటించింది. అతడిని పట్టించడంలో సాయపడాలంటూ భారత కేంద్ర ప్రభుత్వాన్ని సాయం కోరింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని జిటి కర్నాల్ రోడ్డు వద్ద రజ్వీందర్ సింగ్‌ను స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా, ఐదు రోజుల జ్యుడిషియల్ కస్టడీ విధించారు. కాగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్న అధికారి ఆసక్తికర సంగతులు వెల్లడించారు. రజ్వీందర్ సింగ్ ఇన్నిస్ ఫాయిల్‌లోని ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసేవాడు. హత్య జరిగిన రోజున రజ్వీందర్ సింగ్ భార్యతో గొడవపడి బీచ్‌కు వెళ్లాడు. ఓ ఫార్మసీ వర్కర్ అయిన టోయా అదేసమయంలో తన కుక్కతో షికారుగా బీచ్‌కు వచ్చింది. అక్కడే ఉన్న రజ్వీందర్‌ను చూసి కుక్క అరవడం మొదలుపెట్టింది. దాంతో ఆగ్రహానికి గురైన రజ్వీందర్ సింగ్, కుక్క యజమాని టోయాతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం ఆవేశంతో తన వద్ద ఉన్న కత్తితో టోయాను పొడిచి చంపాడు. ఆమె మృతదేహాన్ని ఇసుకలో పూడ్చివేసి, కుక్కను అక్కడే ఓ చెట్టుకు కట్టేసి పరారయ్యాడు. అరెస్టు భయంతో ఉద్యోగం వదిలేసి, భార్య, ముగ్గురు పిల్లలను కూడా వదిలేసి భారత్‌కు పారిపోయి వచ్చాడు. అతడి అరెస్ట్ కోసం ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇంటర్ పోల్‌ను అప్రమత్తం చేసింది. రజ్వీందర్ సింగ్‌ను అరెస్ట్ చేయడం కోసం ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసులు జారీచేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు ఈ నెల 21న అతడిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీచేసింది. రజ్వీందర్‌ను అరెస్టు చేసిన నేపథ్యంలో త్వరలోనే అతడిని క్వీన్స్ లాండ్ పోలీసులకు అప్పగించనున్నారు.

# గుజరాత్ ఎన్నికల బిజెపి మేనిఫెస్టో విడుదల



## ఆస్తుల విధ్వంసం రికవరీకి ప్రత్యేక చట్టం

## ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం

**గాంధీనగర్, నవంబరు 26:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. కాసేపటి క్రితం బిజెపి మేనిఫెస్టోను విడుదల చేసింది. ఇందులో ప్రజలకు భారీ హామీలను బిజెపి గుప్పించింది. అయితే ఉచితాలకు పెద్ద పీట వేయకపోవడం గమనార్హం. అభివృద్ధే లక్ష్యంగా మేనిఫెస్టోను రూపొందించినట్లు తెలిపింది. గాంధీనగర్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, గుజరాత్ బిజెపి అధ్యక్షుడు సిఆర్ పాటిల్ మేనిఫెస్టోను విడుదల చేశారు. మేనిఫెస్టోలో : 2036లో ఒలింపిక్ గేమ్స్ నిర్వహణకు గాను గుజరాత్ ఒలింపిక్ మిషన్ ప్రారంభింస్తాం. ఉగ్రముప్పు నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు యాంటి రాడికలైజేషన్ యూనిట్ ఏర్పాటు. ఉమ్మడి పౌరస్మృతి అమలు. వచ్చే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పన. మహిళలకు లక్ష ప్రభుత్వ ఉద్యోగాలు. వ్యవసాయ మార్కెటింగ్ మౌలిక వసతులకు రూ.10 వేల కోట్ల కేటాయింపు. విద్యార్థినులకు కెజి నుంచి పిజి వరకు ఉచిత విద్య. రూ.10వేల కోట్లతో రాష్ట్రంలోని 20 వేల స్కూళ్ల అభివృద్ధి. ఆయుష్మాన్ భారత్ కింద వార్షిక బీమా మొత్తం రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు. మహిళలు, వృద్ధులకు ఉచిత బస్సు ప్రయాణాలు. ఒబిసి, ఇడబ్ల్యుఎస్ విద్యార్థులకు ఆర్థిక సాయం. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసంచేసే వారిపై కఠిన చర్యలు. బాగా చదివే కాలేజి విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు. డిసెంబర్ 1,5 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి. గత ఎన్నికల్లో బిజెపి 99 సీట్లను గెలుచుకోగా, కాంగ్రెస్ 77 స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. అయితే ఎన్నికల అనంతరం 14 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బిజెపిలో చేరారు. అలాగే సంఘ వ్యతిరేకశక్తులు చేపట్టే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్థుల విధ్వంసం జరిగితే వారినుంచే నష్టం రికవరీకి ప్రత్యేక చట్టం అమలుకు తెస్తామని ప్రకటించింది.

# మహిళలపై రామ్‌దేవ్‌బాబా వివాదాస్పద వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,నవంబరు 26:** యోగా గువురురామ్‌దేవ్‌బాబా చేస్తున్న వ్యాఖ్యలు అనేకసార్లు వివాదాస్పదం అవుతున్న సంగతి తెలిసిందే. తాజాగా ఆయన మహిళల దుస్తులపై వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. దాంతో ఆయన మరోసారి వివాదాలు కొనితెచ్చుకున్నట్లయింది మహిళలు ఎటువంటి దుస్తులుధరించకపోయినా బాగుంటారని బాబా అన్నారు. పతంజలి యోగపీఠ్ ఆధ్వర్యంలో థానేలో నిర్వహించిన యోగా సైన్స్ శిబిరం, మహిళల సమావేశంలో బాబా ప్రసంగించారు. మహిళలు చీరెల్లో అందంగా కనిపిస్తారు. సల్వార్‌సూట్‌లలోకూడా అందంగా కనిపిస్తారు. నాకళ్లకు అయితే వాళ్లు దుస్తులు ధరించకున్నా బాగుంటారని అన్నారు. యోగా క్లాసుకు వస్తున్న మహిళలనుద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలుచేసారు. కొద్దిరోజులుగా మహారాష్ట్రలో మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలపై దుమారం చెలరేగేఉతోంది. ఇదేసందర్భంలో యోగా గురు చేసిన వ్యాఖ్యలు మరోసారి కలకలం సృష్టించాయి. పైగా రామ్‌దేవ్ వ్యాఖ్యల సమయంలో మహారాష్ట్ర డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృతా ఫడ్నవిస్; సిఎం ఏక్‌నాథ్‌షిండే కుమారుడు శ్రీకాంత్ షిండేకూడా ఉన్నారు. వీరి సమక్షంలోనే ఆయన ఈ ప్రకటనచేసారు. రామ్‌దేవ్ వ్యాఖ్యలను మహారాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్ తీవ్రంగా వ్యతిరేకించారు. రామ్‌దేవ్ అసలు రంగు బయటపడిందన్నారు. మహిళలకు ఆయన ఇచ్చే గౌరవం ఎలాంటిదో అర్థమయిందని ఆయన విమర్శించారు.

# ప్రపంచ దేశాల్లో 64.58 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

**జెనీవా, నవంబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగాపెరుగుతూ వస్తున్నాయి. రోజురోజుకూ చిన్న దేశాల్లో ఈ వైరస్‌పట్ల కలవరం పెరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా శనివారం నాటికి 64.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.35 లక్షలమందిచనిపోయారు. మరో 36,427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.43కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.48 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.77 కోట్లమందికి వైరస్‌సోకి19.59 లక్షలమందిచనిపోయారు. మరో 7617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 37.28 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 11.90 కోట్లకుపైగా నమోదుకాగా 15.63 లక్షలమందిచనిపోయారు. మరో 8120 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.44 కోట్లకుపైగా ఉంటే మరో 29.84 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.84 కోట్లమందికికరోనాసోకి వారిలో 14.96 లక్షలమంది చనిపోయారు. మరో 9546 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19. కోట్లకుపైబడితే మరో 69.16 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.49 కోట్లకుపైగా నమోదుకాగా 13.35 లక్షలమందిచనిపోయారు. మరో 10,160 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31కోట్లకుపైగా ఉంటే మరో 5,36,994 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,58,073 మంది చనిపోయారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనాకేసులుంటే వారిలో 2,58,073 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,30,736 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.29 కోట్లకుపైగా కరోనా కేసులునమోదయ్యాయి. వారిలో 22.157 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,95,758 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు.

**66.35 లక్షలకు చేరుకున్న మృతులు**

## బాలివుడ్ సీనియర్ నటుడు

# విక్రమ్‌గోఖలే కన్నుమూత



**ముంబయి,నవంబరు 26:** వృద్ధతరం బాలివుడ్ నటుడు విక్రమ్‌గోఖలే కన్నుమూసారు. చలనచిత్రాలతోపాటు పలు టివిసీరియళ్లలోకూడా గోఖలే నటించారు. పూణెలో శనివారం ఆయన తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. 80 ఏళ్ల గోఖలే హమ్‌దిల్‌దే చుకే, సనమ్, భూభలైయా వంటి సినిమాల్లో నటనకు మంచి గుర్తింపు పొందారు. అనారోగ్యంతో ఆయన్ను పూణెలోని ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబసభ్యులు చేర్పించారు. దీనానాథ్‌మంగేష్కర్ ఆసుపత్రిలోచేరిన గోఖలే చికిత్స పొందుతూనే మృతిచెందినట్లు తేలింది. సకాలంలో చికిత్సలద్వారా ఆయన ఎంతో కోలుకున్నారు. తిరిగి మళ్లీ ఆయన ఆరోగ్యం క్షీణించి విషమపరిస్థితిలోకి వెళ్లింది. ఆసుపత్రిలోనే ఆయన తుదిశ్వాస విడిచినట్లు అటు వైద్యులు, కుటుంబసభ్యులు కూడా తెలిపారు. ఆయన అంతిమ సంస్కార క్రియలు శనివారమే వైకుంఠ్ శ్మశానవాటికలో పూర్తిచేసారు. గోఖలే అగ్నిపీఠ్; ఖుదాగవా చిత్రాల్లోకూడా మంచి పాత్రలు పోషించారు. 2010లో ఉత్తమ నటుడి అవార్డుకూడా సాధించారు. ఘర్ ఆజా పర్దేశీ, అల్పివిరామ్, జానా నదిల్‌సే దూర్,సంజీవిని, ఇంద్రధనుష్ వంటి సీరియళ్లలో మంచి పాత్రలుపోషించారు. చంద్రకాంత్‌గోఖలే కుమారుడయిన గోఖలే ముందు మరాఠి సినిమాలతోనే కెరీర్‌ప్రారంభించారు. అఘాత్ సినిమా ఆయన దర్శకత్వంలోనే వచ్చింది. ఆయన చివరిగా అభిమన్యుదాసాని, శిల్పాశెట్టిలు నటించిన నికమ్మ చిత్రం.

# బెంగాల్ సిఎం మమతకు గ్జేవియర్స్ వర్సిటీ గౌరవ డాక్టరేట్

**కోల్‌కత్తా, నవంబరు 26:** పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రికి కోల్‌కత్తాలోని సెయింట్ గ్జేవియర్స్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేస్తోంది. రాష్ట్రంలో ఉన్నత విద్యకు ఆమె అందించిన సేవలు, కృషికి నిదర్శనంగా



ఆమెకు గౌరవ డాక్టరేట్ ఇస్తున్నట్లు ప్రకటించింది. వైస్‌ఛాన్సలర్ ఫాదర్ ఫెలిక్స్‌రాజ్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీ పంపించిన ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి కార్యాలయం ఆమోదం తెలిపిందని వచ్చే ఏడాది ఫిబ్రవరి ఆరవ తేదీ జరిగే సంస్థ స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గౌరవ డాక్టరేట్ ప్రధానంచేయనున్నట్లు తెలిపారు. ఆమెనుంచి అధికారికంగా ఆమోదం లభించిందని ఆమె స్వయంగా అసెంబ్లీలోనే వెల్లడించారని, ఉన్నత విద్యారంగం మరింత విస్తృత వ్యాప్తికి ఆమెచేసిన కృషికి నిదర్శనంగా ఈ డాక్టరేట్‌ప్రధానం చేయాలని నిర్ణయించినట్లు ఫెలిక్స్‌రాజ్ తెలిపారు. అలాగే 2017లో సంస్థ స్థాపనకు ఆమె ఇతోధిక సహకారం అందించా రన్నారు. కోల్‌కత్తాలోని కొత్తనగరంలో ఈ యూనివర్సిటీని ప్రైవేటు రంగంలో స్థాపించారు. తృణమూల్‌కాంగ్రెస్ హయాంలోనే ఈ యూని వర్సిటీకి స్థలం కేటాయించారు. 2018 జనవరిలోనే ప్రభుత్వరంగంలోని కల్‌కత్తా యూనివర్సిటీ ముఖ్యమంత్రికి గౌరవ డాక్టరేట్‌ప్రధానంచేసింది.

# సైనికుల కుటుంబ సభ్యులతో రష్యా అధ్యక్షుడు పుతిన్ మాటా మంతి



**మాస్కో, నవంబరు 26:** రష్యా సైన్యం ఉక్రెయిన్ ప్రధాన నగరాలపై క్షిపణి దాడులు తీవ్రతరం చేసిన వేళ ఎట్టి పరిస్థితుల్లోనే వెనక్కి తగ్గే ప్రసక్తి లేదని ఉక్రెయిన్ నాయకత్వం స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమ దేశ సైనికుల కుటుంబసభ్యులను కలిశారు. యుద్ధంలో మరణించిన సైనికుల మాతృమూర్తులకు ఆయన ధైర్యం చెప్పారు. మీ బాధను అర్థం చేసుకోగలను. కుటుంబసభ్యులు లేని లోటును ఎవరూ తీర్చలేరు. నాతో సహా, రష్యా ప్రభుత్వ నాయకత్వం, ఉన్నతాధికారులు మీ బాధను పంచుకుంటున్నాం. మీ ఆప్తుల మరణాలకు సాధారణంగా సంతాపం తెలిపి దానిని చిన్న విషయంగా చూపించే ధైర్యం చేయను. కొడుకులను కోల్పోయి దుఃఖంలో ఉన్న మాతృమూర్తులకు రష్యా ఎప్పటికీ రుణపడి ఉంటుంది. వయసులో చిన్నా, పెద్ద అనే వ్యత్యాసం లేదు. ఏ వయసువారైనా తల్లికి కుమారుడే. మీ కుమారులు దేశం కోసం క్లిష్ట పరిస్థితుల్లో పోరాటం చేస్తున్నారు అని పుతిన్ వారితో చెప్పారు. ఆదివారం రష్యాలో మదర్స్‌డే నిర్వహిస్తున్న నేపథ్యంలో పుతిన్ సైనికులు మాతృమూర్తులకు అభినందనలు తెలిపారు. సైనిక కుటుంబాలకు ఆయన కీలక సూచన చేశారు. యుద్ధం గురించి టివి, ఇంటర్నెట్‌లో నకిలీ సమాచారం వ్యాప్తి చెందుతోందని అన్నారు.

కాబట్టి మీరు చదివే, చూసే ప్రతి విషయాన్ని నమ్మవద్దని సైనికుల కుటుంబసభ్యులను ఆయన కోరారు. వాటిలో చూపించే చెప్పే దానికంటే పరిస్థితులు మరింత క్లిష్టంగా ఉన్నాయని పుతిన్ వారితో చెప్పినట్లు స్థానిక వార్తా సంస్థలు పేర్కొన్నాయి.

ఉక్రెయిన్‌పై యుద్ధానికి ఫిబ్రవరి 27న రష్యా సేనలను పంపిన తర్వాత వారి కుటుంబసభ్యులతో పుతిన్ భేటీ కావడం ఇదే తొలిసారి. యుద్ధం కోసం రష్యా అనుసరిస్తున్న విధానాలపై సైనిక కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వీడియోలు పోస్ట్ చేసిన నేపథ్యంలో వారితో పుతిన్ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

# భారత్‌లో కరోనా కేసులు 388, మృతులు 3

## మొత్తం కరోనా బాధితులు 4,46,71,219

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 388 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,71,219కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,35,216 మంది కోలుకోగా 5395 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,608కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,522కి చేరగా,79,86,586 మంది వరకు కోలుకున్నారు.1,48,405మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,25,819కి చేరింది.అందులో 67,52,512 మంది కోలుకున్నారు.71,487మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,054కి చేరింది.అందులో 40,29,168మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,035కి చేరింది.అందులో 35,55,666 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రైల్వే ఇంజన్లనూ ఎత్తుకుపోతున్న దొంగలు బీహార్‌లో పెచ్చుమీరుతున్న చేతివాటం

**పాట్నా, నవంబరు 26:** బీహార్‌లో దొంగలు పేట్రేగిపోతున్నారు. ఇప్పటివరకూ నగదు, నగలు, ఇతరత్రా విలువైన ఆభరణాలను దోచుకుని వెళ్లేదొంగలు బీహార్‌లో అయితే ఏకంగా రైలు ఇంజన్‌నే ఎత్తుకెళ్లిపోయారు. బరౌనీలోని గడారా యార్డుకు రిపేర్లకోసం తరలించిన రైలు డీజిల్ ఇంజన్‌భాగాలను దొంగలు ఎత్తుకుపోయారు. దానికోసం ఆ దొంగలు ఒక సొరంగం కూడా తవ్వారు. ఆ సొరంగం గుండా దొంగలు యార్డులోకి ప్రవేశించి ఇంజన్లను విప్పి విడిభాగాలను బస్తాల్లో వేసుకుని ఎత్తుకుపోయారు. ముజఫరాపూర్‌లోని ఓ ఇనుప తుక్కు గోడౌన్‌పై పోలీసులు దాడిచేసారు. ఈ సందర్భంగా 13 బస్తాల రైలు ఇంజన్ విడిభాగాలుకనిపించాయి. దాంతో దొంగలు దేన్నీ వదిలిపెట్టడంలేదని తేలిపోయింది. చివరకు పాతకాలంనాటి వారసత్వ సంపదలో భాగమైన ఇంజన్లను ఎత్తుకుపోయి ముక్కలుగాచేసి విక్రయిస్తున్నారు. ముజఫరాపూర్ ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ పిఎస్ దూబే మాట్లాడుతూ గర్హారా యార్డుకు మరమ్మతులకోసం తీసుకువచ్చిన డీజిల్ ఇంజన్ దొంగిలించినందుకు బరౌని పోలీస్‌స్టేషన్‌లో గత వారం కేసునమోదుచేసి ముగ్గురిని అరెస్టుచేసినట్లు తెలిపారు. రైల్వే యార్డుకు సొరందం తవ్వారని దాని ద్వారా ఇంజన్‌కు సంబంధించి లోకోమోటివ్‌భాగాలు ఇతర వస్తువులను బస్తాల్లోకి తీసుకువెళ్లినట్లు తెలిపారు. అయితే దొంగలేకాకుండా అధికారులు కూడా తమ చేతివాటంచూపిస్తున్నారు. గత ఏడాది సమస్తిపూర్ లోకో డివిజన్‌కు చెందిన ఓరైల్వే ఇంజనీర్ పూర్ణియా కోర్టు ఆవరణలో ఉంచిన పాత ఆవిరి ఇంజన్‌ను విక్రయించుకోవడం సంచలనం కలిగించింది.

# అఫ్తాబ్‌పూనావాలాకు 13రోజుల జ్యుడిషియల్‌కస్టడీ

## శ్రద్ధ హత్యతర్వాత డాక్టర్‌తో అఫ్తాబ్ డేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 26:** దక్షిణ ఢిల్లీలో తన ప్రియురాలిని 36 ముక్కలుచేసిన దుం హంతకుడు అఫ్తాబ్ పూనావాలాను 13 రోజుల జ్యుడిషియల్‌కస్టడీకి కోర్టు ఆదేశించింది. తన ప్రియరాలు శ్రద్ధావాకర్‌ను 35 ముక్కలుచేసి హత్యచేసిన ఈ దుండగుడికి కోర్టు శనివారం జ్యుడిషియల్‌కస్టడీకి పంపిస్తున్నట్లు ప్రకటించింది. పోలిగ్రాఫ్ పరీక్షలునిర్వహించిన తర్వాత నార్కో విశ్లేషణాపరీక్షలు కూడా నిర్వహించాల్సి ఉంది. సోమవారం నిందితుడికి నార్కో ఆనాలిసిక్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పాలిగ్రాఫ్‌పరీక్షలపరంగా అన్ని దశల్లోను పూర్తిచేసామన్నారు. ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌కు అఫ్తాబ్‌ను తీసుకువచ్చారు. ఢిల్లీలోని రోహిణిలో ఉన్న ల్యాబ్‌కు పాలిగ్రాఫ్ మూడోదశ పరీక్షకోసం తీసుకువచ్చారు. సుమారు ఎనిమిది గంటలపాటు అఫ్తాబ్‌కు పరీక్ష నిర్వహించారు. అఫ్తాబ్ వైఖరి సక్రమంగా ఉండక పోవడంతో అధికారులు ఆతని వాంగ్మూలాలను నమోదుచేయడం కూడా కష్టంగానే భావించారు. శ్రద్ధా వాకర్ హత్యతర్వాత అఫ్తాబ్ డేటింగ్‌ యాప్‌లో పడిన మహిళను కూడా సంప్రది ంచారు. వృత్తిరీత్యా డాక్టర్ అయిన మహిళ డేటింగ్ యాప్ బంబుల్‌లో పరిచయం అయింది. అదే ప్లాట్‌ఫామ్‌పై రెండేళ్లక్రితం శ్రద్ధాతో పరిచయం పెంచుకున్నాడు. ఆమహిళ ఒక సైకాలిస్టు అని పోలీసులు తెలిపారు. కాగా శ్రద్ధా వాకర్ మృతదేహం విడిభాగాలను వివిధ ప్రాంతాల్లో విసిరేసిన అఫ్తాబ్ ఇప్పటికీ ఆమె తలభాగాన్ని సాధించలేకపోతున్నారు. దొరికిన విడిభాగాలు కూడా శ్రద్ధ శరీరానివేనని చెప్పలేకపోతున్నట్లు తేలింది.

# వచ్చే బడ్జెట్‌లోనే 400కుపైగా వందే భారత్ రైళ్లు

## రైల్వేశాఖ ప్రతిపాదనలు



**న్యూఢిల్లీ, నవంబరు 26:** దేశప్రజలందరికీ వందేభారత్‌రైళ్లలోప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. వచ్చే బడ్జెట్‌లో 300నుంచి 400వరకూ వందేభారత్ రైళ్లనుప్రవేశపెట్టేప్రనకటన చేయవచ్చని రైల్వేశాఖ చెపుతోంది. మూడునాలుగేళ్లలో 475 వందేభారత్‌రైళ్లను పట్టాలెక్కించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. వీటికి అదనంగా మరిన్ని వందేభారత్‌రైళ్లనుప్రవేశపెట్టేప్రకటన చేస్తుందని రైల్వేలనుంచే సమాచారం లీక్ అయింది. ప్రస్తుత రైళ్లతోపోలిస్తే వేగంగా ప్రయాణిస్తున్న వందేభారత్‌రైళ్లు సెమీ హైస్పీడ్ రైళ్లుగా భావిస్తున్నారు. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో వెళ్లే సామర్థ్యం వీటి సొంతం. ప్రస్తుతం 130 కిలోమీటర్లకే వేగాన్ని పరిమితంచేస్తున్నారు. ప్రస్తుత రైల్వేట్రాక్‌లపై వీటిని వేగంగా నడిపించేలా డిజైన్‌లోనూ మార్పులుచేయనున్నారు. మొదటి స్లీపర్‌కోచ్ వందేభారత్‌రైలు 2024 మొదటి మూడునెలల్లోప్రారంభం అవుతుందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ప్రస్తుతం వందేభారత్ రైళ్లను బ్రాడ్‌గేజ్‌నెట్‌వర్క్‌కు అనుగుణంగా తయారుచేస్తుండగా వచ్చే ఏడాదిలో స్టాండర్డ్‌గేజ్‌కు అనుగుణంగా తయారుచేస్తారనితెలిపారు. స్టాండర్డ్‌గేజ్ అయితే అధికవేగంతో రైళ్లప్రయాణించేందుకు అనుకూలంగా ఉంటుంది. 220 కిలోమీటర్ల వేగంతో వెళ్లేందుకు అనుకూలంగా రాజస్థాన్‌లో ఒకటెస్ట్‌ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు.

# ఓటు హక్కు ఉంటేనే మహారాష్ట్రలో కాలేజీ సీటు

**ముంబై, నవంబరు 26:** ఓటరుగా నమోదుపై యువతలో పేరుకుపోయిన నిర్లక్ష్యాన్ని తొలగించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కాలేజీల్లో ప్రవేశాలను ఓటు హక్కుతో ముడిపెట్టాలని నిర్ణయించింది. అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు తప్పనిసరిగా ఉండాలని రూల్ తీసుకురానున్నట్లు తెలిపింది. పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ తమ పేరును ఓటరుగా నమోదు చేసుకోవాలనే ఉద్దేశంతో ఈ కొత్త నిబంధన అమలు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు వచ్చే యేడాది జూన్ నుంచి జాతీయ విద్యావిధానం ద్వారా రాష్ట్రంలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. రాష్ట్ర ఉన్నత విద్యావ్యవస్థలో చదువుతున్న 50 లక్షల మంది విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే కేవలం 32 లక్షల మంది మాత్రమే ఓటు హక్కు కోసం ముందుకొచ్చారు. దీంతో యూనివర్సిటీలు, కాలేజీలలో అడ్మిషన్ కావాలంటే ఓటు హక్కు ఉండాల్సిందేనని రూల్ తెచ్చారు. యూనివర్సిటీలలో నాలుగేళ్ల డిగ్రీ కోర్సును వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశ పెట్టనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# విదేశీ విద్యార్థులపై రిషి సునాక్ ఆంక్షలు

**లండన్, నవంబరు 26:** బ్రిటన్‌లో రిషి సునాక్ ప్రభుత్వాన్ని వలసలు కలవరపెడుతున్నాయి. దేశంలో వలసదారుల సంఖ్య నానాటికీ పెరుగుతుండడంతో దీన్ని నియంత్రించేందుకు కొత్త విధానాన్ని తీసుకురావాలని ప్రధాని సునాక్ యోచిస్తున్నారు. ఇందుకోసం విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడంతో పాటు ఇతర మార్గాలను అన్వేషిస్తున్నట్లు తెలిసింది. వలస వ్యవస్థలను పటిష్టం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నాం. వలస దారుల సంఖ్యను తగ్గించేందుకు ప్రధాని సునాక్ పూర్తిగా కట్టుబడి ఉన్నారు అని డౌనింగ్ స్ట్రీట్ అధికార ప్రతినిధి మీడియాకు తెలిపారు. ఇందులో భాగంగానే యుకేకు వచ్చే విదేశీ విద్యార్థులపై కొన్ని ఆంక్షలు విధించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దగా ప్రాధాన్యం లేని డిగ్రీల కోసం వచ్చే విద్యార్థులు, డిపెండెంట్ వీసాలతో వచ్చే విద్యార్థులపై ఈ ఆంఒలు ఉండే అవకాశముంది. అయితే ఈ ఆంక్షలు ఏంటీ, ప్రాధాన్యం లేని డిగ్రీలు అని వేటిని నిర్ణయిస్తారనే దానిపై ఆ అధికార ప్రతినిధి స్పష్టతనివ్వలేదు. బ్రిటన్‌లో ఇటీవల వలసల సంఖ్య భారీగా పెరిగింది. 2021లో 1.73 లక్షల మంది వలసదారులు ఉండగా, ఈ యేడాదికి ఆ సంఖ్య 5 లక్షలు దాటడం విశేషం. అయితే అంతర్జాతీయ విద్యార్థుల్లో ఎక్కువ మంది భారతీయులే ఉన్నారు. దీంతో సునాక్ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తే, భారతీయులపైనే అధిక ప్రభావం ఉండే అవకాశముందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అయితే విదేశీ విద్యార్థుల సంఖ్యను తగ్గించడం



ద్వారా వలసలను నియంత్రించడం అనేది చాలా క్లిష్టమైన ప్రక్రియ అని నిపుణులు చెబుతున్నారు. బ్రిటన్‌లో కొన్ని విశ్వవిద్యాలయాలు పూర్తిగా విదేశీ విద్యార్థులపైనే ఆధారపడి నడుస్తున్నాయి. ఒకవేళ ఆంక్షలు విధిస్తే, ఆ యూనివర్సిటీలు దివాలా తీసే ప్రమాదం ఉంది.



విజ్ఞానజ్యోతి వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, దుగ్గబాటి సురేష్ బాబు

# యువతతోనే దేశభవిత

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), నవంబరు 26 ప్రభాతవార్త:** విజ్ఞానజ్యోతి పబ్లిక్ స్కూల్ 30వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విజ్ఞానజ్యోతి అధ్యక్షులు దుగ్గబాటి సురేశ్‌బాబు అధ్యక్షత వహించి ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవగా, విజ్ఞానజ్యోతి సంస్థ ప్రధాన కార్యదర్శి జె.శేషగిరిరావు, ఉపాధ్యక్షులు కోడె దుర్గాప్రసాద్, వి.రాజశేఖర్ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ప్రిన్సిపాల్ జె.అరుణకుమారి విద్యార్థులు, అధ్యాపకులు సాధించిన విజ యాలను వివరిస్తూ పాఠశాల వార్షిక నివేదికను ఆహుతులకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా వెం కయ్య నాయుడు బిజెపిఎస్ ఎస్ఎంఎస్ పేరిట స్కూల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ మొబైల్ అప్లికేషన్‌ను ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ యువ విద్యార్థుల్లో దేశభవిత ప్రతిబింబిస్తుందని, విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదన్నారు. సంస్కృతి అన్నది జీవిన విధానమని, తల్లిదండ్రులను, జన్మభూమిని, మాతృభాషని, గురువు లను ఎప్పటికీ గుర్తించుకోవాలని విద్యార్థులకు ఉద్బోధించారు. విద్యార్థులు సామాజిక స్పృహ కలిగి ఆధునిక విజ్ఞానం సంపాదించటం పట్ల మక్కువతో చదివితే మంచి భవిష్యత్తు వారిదవుతుందని, తల్లిదండ్రులు కూడా ఆ దిశగా తమ పిల్లలని ప్రోత్సహించాలని, కష్టపడి ఇష్టపడితే నష్టపడేది లేదని ఆయన స్పష్టం చేశారు. విజ్ఞానజ్యోతి లాభాపేక్ష లేకుండా అన్ని స్థాయిల్లోనే కాక వ్యవసాయాన్ని అభివృద్ధి చేసే విధంగా వృత్తివిద్యా కళాశాలలు కూడా విద్యను అందిస్తోందని యాజమాన్యాన్ని ప్రశంసించారు. విజ్ఞానజ్యోతి అధ్యక్షులు సురేశ్‌బాబు మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగుదలకి విజ్ఞానజ్యోతి ఎప్పుడూ తగిన ప్రోత్సాహాన్నిస్తుందని చెప్పారు. విజ్ఞానజ్యోతి ఉపాధ్యక్షులు కోడె దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకయ్యనా యుడిలా నిరాడంబరత, సమయపాలన, మాతృభాష మీద మక్కువ, ఇతర భాషమీద పట్టుసాధించాలని పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథులు పతకాలను,బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సంగీత నృత్యాలతో ప్రేక్షకులను అలరించారు.

# 29 నుంచి డీఈఈసెట్ కౌన్సెలింగ్

## డిసెంబర్ 1 నుంచి 4 వరకు వెబ్ ఆప్షన్లు
## డిసెంబర్ 10న సీట్ల కేటాయింపు,15 వరకు కాలేజీల్లో చేరాలి: కన్వీనర్ శ్రీనివాస్ చారి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ), డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ)లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డీఈఈసెట్-2022 కౌన్సెలింగ్ 29 నుంచి ప్రారంభం కానుంది. డైట్ సెట్‌లో అర్హత సాధించి ఇప్పటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకాని వారు 29న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. డిసెంబర్ 1 నుంచి 4 వరకు విద్యార్థులు పొందిన ర్యాంకుల ఆధారంగా వెబ్‌ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుందని డైట్‌సెట్-2022 కన్వీనర్ శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 10న విద్యార్థులకు సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన అభ్యర్థులు డిసెంబర్ 11 నుంచి 14 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. సీటు పొందిన విద్యార్థులు డిసెంబర్ 15లోపుగా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. డిసెంబర్ 17 నుంచి క్లాసులు ప్రారంభంకానున్నాయి.

# ఎనిమిదేండ్ల పాలనలో ప్రజలకు గుండుసున్నా

## తెలంగాణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల



**నల్లబెల్లి, నవంబరు 26, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన కేసీఆర్, టిఆర్ఎస్ ప్రభుత్వం 8 ఏండ్ల పాలనలో ప్రజలకు చేసింది ఏమి లేదని వైఎస్ఆర్ పార్టీ తెలంగాణ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. ప్రజా ప్రస్థానం కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని బోల్లోనిపల్లికి షర్మిల రాగానే అక్కడి ప్రజలకు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పాదయాత్ర ద్వారా రామతీర్థం, శనిగరం గ్రామాల మీదుగా నల్లబెల్లి గ్రామానికి చెందిన షర్మిల బస్టాండు కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఆమె శ్రద్దాంజలి ఘటించారు. అనంతరం మహిళలతో, గ్రామస్తులతో పలు సమస్యలపై మాటా మంతి పంచుకున్నారు. అనంతరం సమస్యలను అడిగిన గ్రామస్తులతో ఆమె మాట్లాడుతూ గత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో ప్రజలకు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందాయని నేడు ఆ పథకాలకు చిరునామా లేకుండా చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని ఆమె పేర్కొన్నారు. పలు సమస్యలను మండల ప్రజలు షర్మిల దృష్టికి తీసుకుపోవడంతో ఈ గ్రామవాసి స్థానిక ఎమ్మెల్యే ఏమ్ చేస్తున్నారని ఆమె సూటి ప్రశ్న వేశారు. మండలంలోని నీటి వసతి, రోడ్ల వసతి లేకపోవడం స్థానిక ఎమ్మెల్యే చేతకాని తనమే అని ఆమె ఎద్దేవా చేశారు. అనంతరం మండల కేంద్రం నుండి కొండాయిల్‌పల్లి గ్రామానికి వెళ్లిన షర్మిల అక్కడనే బస చేశారు. ఆదివారం ఉదయం అక్కడి నుండి నర్సంపేట మండలం రాంనగర్ మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని హన్మకొండ, వరంగల్ జిల్లాల పార్టీ ఇన్‌చార్జి నాడెం శాంతికుమార్ పేర్కొన్నారు.

# దళితుల భూముల రక్షణకు ప్రత్యేక భూకమిషన్ ఏర్పాటు చేయాలి

## తెలంగాణ భూపరిరక్షణ సమితి డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 26,ప్రభాతవార్త:** దళితుల భూముల రక్షణకు ప్రత్యేక భూకమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ భూపరిరక్షణ సమితి (టిబిఆర్ఎస్)డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టిబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు బిజెపి నేత రవీంద్రనాయక్‌లతోపాటు పలువురు హైకోర్టు అడ్వకేట్లు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన భూములపై లబ్దిదారులకు యాజమాన్య హక్కులు కల్పించాలన్నారు. ప్రభుత్వాలు గుంజుకున్న భూమికి బదులుగా సరిసమానమైన అంతే భూమిని వెంటనే ఇవ్వాలన్నారు. అలాగే కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను జీవోలను అమలు చేయాలని ఎస్‌టి, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు, లవాణి, భూములకు పట్టాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కార్యదర్శి కమ్మెట రామస్వామి, టిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు చింత స్వామి, టిబిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి బురికి రాములు, అమృతయ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మతాశిశు సంరక్షణలో విప్లవాత్మక మార్పులు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని మాతాశిశు సంరక్షణ కోసం విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చినట్టు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టబోయే పిల్లల్లో లోపాలను గర్భంలో ఉండగానే గుర్తించడం కోసం టిఫా(టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫీటల్ అనామలీస్ స్కాన్)ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 44 ప్రభుత్వ ఆసుపత్రుల్లో వీటిని ప్రారంభించినట్టు తెలిపారు. శనివారం పేట్లబురుజు ప్రభుత్వ ఆసుపత్రిలో టిఫా స్కాన్ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, వైద్య, ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ శ్వేత మహంతి, డీఎంఈ రమేష్‌రెడ్డి, తెలంగాణ వైద్య, విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయన కుమార్ పాల్గొనగా, మంత్రి హరీష్ రావు వర్చువల్‌గా ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ పుట్టబోయే పిల్లల్లో లోపాల్లను గర్భంలో ఉండగానే గుర్తించేందుకు టిఫా దోహం చేస్తుం దని హరీష్ రావు అన్నారు. వైద్య సిబ్బంది కృషితో కేవలం 2 నెలల్లోనే ఆసుపత్రుల్లో వీటిని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. నిత్య పర్యవేక్షణ, గర్భిణిలకు ఉచిత స్కానింగ్ సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేసినట్టు చెప్పారు. ఒకే రోజు ఏకకాలంలో 56 టిఫాలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జూన్ 2, 2017లో సీఎం కేసీఆర్ కేసీఆర్ కిట్‌ను పేట్లబురుజు ఆసుపత్రిలో ప్రారంభించగా ఇప్పుడు టిఫా స్కాన్లను ప్రారంభించడం గర్వంగా ఉందన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో ఇప్పటికే 155 అల్ట్రాస్కానింగ్ మిషన్లు ఉన్నాయని నెలకు సగటున 11 వేల నుంచి 12 వేల పరీక్షలు జరుగుతున్నాయన్నారు. టిఫా స్కాన్‌ల కోసం రూ. 20 కోట్లను ఖర్చు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే రేడియోలజిస్టులు, గైనకాలజిస్టులకు శిక్షణ ఇచ్చామన్నారు. ప్రైవేటులో టిఫా స్కానింగ్‌కు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి నెలా సగటున 20వేల మంది గర్భిణులు ఈ సేవలను ఉచితంగా ఉపయోగించే అవకాశం ఉందన్నారు. గర్భిణిలకు 18 వారాల నుంచి 22 వారాల మధ్య ఈ స్కాన్ చేయాల్సి ఉంటుందన్నారు. మాతాశిశు సంరక్షణ కోసం ప్రభుత్వం మూడంచల వ్యూహం అమలు చేస్తుందన్నారు. ప్రసవానికి ముందు సేవలు.. ప్రసవ సమయంలో సేవలు ప్రసవానంతరం సేవలు ఇలామూడంచల్లో ప్రభుత్వం మాతాశిశు సంరక్షణా చర్యలు తీసుకుంటుందని మంత్రి హరీష్ రావు తెలిపారు.



> పుట్టబోయే పిల్లల్లో లోపాలను గుర్తించేందుకు స్కాన్‌లు ఏర్పాటు
>
> 44 ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభించాం: మంత్రి హరీష్ రావు

# టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను నిలిపివేయాలి

## ప్రభుత్వానికి టిపియుఎస్ డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలల కోసం ప్రారంభించిన తొలిమెట్టు(ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం పర్యవేక్షణ కోసం జిల్లాస్థాయిలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలంటూ పాఠశాల విద్య డైరెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను నిలుపుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) డిమాండ్ చేసింది. ఎఫ్ఎల్ఎన్ అమలులో రోజు రోజు ఉపాధ్యాయులపై అధికారుల ఒత్తిడి పెరిగిపోవడం వలన ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో, జిల్లా స్థాయిలో, అలాగే మండల, పాఠశాల సముదాయ స్థాయిలోనూ అధికారులు అందరూ కలిసి ఒక సమూహంగా వెళ్లి ఇప్పటికే విద్యార్థులు, ఉపాధ్యాయుల పనితీరును పరిక్షిస్తున్నారని గుర్తు చేశారు. ఇది చాలదన్నట్టు నేర వ్యవస్థను కట్టుదిట్టం చేయడానికి ఉపయోగించే టాస్క్‌ఫోర్స్ బృందాలను జిల్లాస్థాయిలో ఏర్పాటు చేయడం అంటే అధికారుల ఆలోచనా ధోరణి ఏ విధంగా ఉందో తెలుస్తుందన్నారు. పాఠశాలల్లో కనీస వసతులు లేవని వాటిని పరిష్కరించకుండా పాఠశాలల పర్యవేక్షణ పేరుతో టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయడం తగదన్నారు. ప్రభుత్వం తక్షణమే టాస్క్‌ఫోర్స్ ఏర్పాటును రద్దు చేయాలని టీపీయూఎస్ డిమాండ్ చేసింది.

**టాస్క్‌ఫోర్స్ పేరుతో ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయొద్దు: టీయూటీఎఫ్**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగుతున్న ఎఫ్ ఎల్ఎన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం కోసం జిల్లా అకడమిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టీయూటీఎఫ్) డిమాండ్ చేసింది. ఇప్పటికే ఈ కార్యక్రమ పర్యవేక్షణ కోసం కాంప్లెక్స్ హెచ్ఎం నుంచి జిల్లా కలెక్టర్ వరకు అధికారులు ఉన్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ లచ్చిరాం, ప్రధాన కార్యదర్శి పి రఘునందన్‌రెడ్డి గుర్తు చేశారు. ఇంత మంది పర్యవేక్షణ కోసం ఉండగా.. ఇప్పుడు కొత్తగా టాస్క్‌ఫోర్స్ ఎందుకని ప్రశ్నించారు. పైగా విద్యాశాఖకు సంబంధం లేని ఎన్‌జీవోలను తీసుకొచ్చి పర్యవేక్షణ చేయించడం అంటే ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమేనని మండిపడ్డారు.

# త్వరలో యాదాద్రిక్షేత్రంలో అఖండ నరహరినామ సంకీర్తన

## తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), నవంబరు 26 ప్రభాతవార్త :** సమాజంలో ఆధ్యాత్మిక చింతన, దైవభజన ఎంతో అవసరమని, నిరంతరం భక్తిభజన బృందాలు తప్పకుండా చేస్తూ ఉండాలన్న సంకల్పంతో తాను టిటిడి ఈఓగా 2007వ సంవత్సరం, 7వ నెల, 7వ తేదీ, 7గంటల 7నిముషాలకి తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా తిరుమలలో అఖండ హరినామ సంకీర్తనా మందిరాన్నిపెట్టగా నాటినుండి నేటికీ నిర్విరామంగా భక్తిభజన బృందాల ద్వారా నిర్వహింపబడుతున్నాయని, త్వరలో అన్నిహంగులతో అభివృద్ధి చేయబడ్డ తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రిక్షేత్రంలో కూడా అఖండ నరహరినామ సంకీర్తనా మందిరాన్ని ఏర్పాటుచేసి ఇక్కడి భజన బృందాలకు భక్తిభజనలు చేసే సదవకాశం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు ఛైర్మన్ డా. కె.వి. రమణాచారి తెలిపారు. నేడు రాజకీయ భజనలెక్కువైన తర్వాత దైవభజనలు తక్కువయ్యాయని, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రి స్థాయివరకు రాజకీయ నాయకులను కలవడానికి, తిరగడానికి, సమావేశాల్లో పాల్గొనడం కోసమో జనం వారి భజనతో బిజీ అయిపోయి దైవభజన తక్కువైందని, కానీ దైవభక్తి ఎంతో అవసరమని, రాజకీయాల్లోకి వచ్చినా వ్యక్తిత్వాన్ని నిలుపుకొంటే లభించే గౌరవం, ప్రతిభలే వేరని 1972లో ఐఎఎస్‌గా ప్రభుత్వ సర్వీసులోకి వచ్చి 2022లో ఏడుదశకాలు నిండినా ప్రభుత్వంలో భాగస్వామినై ఆచరణాత్మకంగా తాను తెలుసుకొన్న పరమసత్యమని, ఎంతోమంది ప్రలోభ, మోహమాటం, చాడీలు చెప్పేవారున్నా మనమేమిటో తప్పకుండా సమాజానికి తెలపాలని, ఆ విశ్వాసమే నా ఎదుగుదలకు కారణమని రమణాచారి స్పష్టం చేశారు.



భక్తిభజన బృందంతో డా. కె.వి.రమణాచారి, కేశవులు, వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్‌రావు తదితర అతిథులు


తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో భక్తిభజన మండలి హయత్‌నగర్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జానపదరత్న సూదం కేశవులు భక్తిబృంద భక్తిగీతాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు ఆచార్య బిట్టు వెంకటేశ్వర్లు, పి.పురుషోత్తమ్‌రావు, సూదం కేశవులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ప్రారంభించగా సూదం కేశవులు, జి.సంగమేశ్వర్, అంజన, బి.వెంకటేశంగౌడ్, వి.కిషన్‌రావు, టి.విష్ణుమూర్తి, జి.వెంకటేష్ యాదవ్ బృందం భక్తిగీతాలాపన ఆహుతులను భక్తిమార్గంలో పయనింపజేసి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది. ముందుగా సభకు సూదం కేశవులు స్వాగతం పలుకగా అనంతరం బి.వెంకటేశ్వర్లు, పురుషోత్తమ్‌రావులు ప్రసంగించారు. చివరిగా డా. కె.వి.రమణాచారి తదితర అతిథుల చేతులమీదుగా భక్తిభజన కళాకారులను ఘనంగా సత్కరించారు.

# పాఠశాల భద్రతను విస్తృత కోణంలో చూడాలి

## విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** పాఠశాల భద్రత అంటే కేవలం సదుపాయాలు మరియు భౌతిక భద్రతకు మాత్రమే పరిమితమై చూడకుండా విస్తృతకోణం నుంచి చూడాల్సిన అవసరం ఉందని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పిల్లలు గౌరవంగా జీవించే మరియు సురక్షితమైన వాతావరణంలో విద్యను పొందే అవకాశాలను కల్పించాల్సి అవసరం ఉందన్నారు. విద్యార్థుల రక్షణ, భద్రత కోసం చేపట్టాల్సిన చర్యలపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశం శనివారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగింది. సమావేశంలో డీజీపీ మహేందర్‌రెడ్డి, అదనపు డీజీపీ స్వాతిలక్రా, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, స్త్రీశిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి దివ్య, డీఐజీ సుమతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబిత మాట్లాడుతూ పిల్లలు ఎక్కువ సమయాన్ని పాఠశా లల్లోనే గడుపుతున్నందున పరిసరాలతో సహా పాఠశాల వాతావరణాన్ని సౌకర్యవంతమైన వాతావరణంతోపాటు సురక్షితమైనదిగా, రక్షణాత్మకమైనదిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలను సురక్షితంగా ఉంచడం వలన పిల్లల సామాజిక మరియు సృజనాత్మకమైన అభ్యాసాన్ని పెంపొందించే వీలు కలుగుతుందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల్లో అభద్రతాభావం నెలకొంటే విద్యపై సరైన దృష్టి సారించలేకపోవడం వల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. విద్యార్థుల భవిష్యత్ విషయంలోనూ మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను స్వేచ్ఛగా పాఠశాలలకు పంపించే వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలను సూచించిందన్నారు. వాటిని తప్పకుండా పాటించేలా చూడటం తోపాటు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఎలాంటి చర్యలు చేపడితే బాగుంటుందో ప్రభుత్వానికి సూచనలు, సలహాలు అందజేయాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు.

# విత్తన సమస్యలపై కేంద్రంపై వత్తిడి: వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి



శనివారం విత్తన సదస్సు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** విత్తన పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కేంద్రంపై వత్తిడి తెస్తామని వ్యవసాయ మంత్రి ఎస్ నిరంజన్‌రెడ్డి తెలిపారు. నాణ్యమైన విత్తన ఉత్పత్తిదారుల్లో తెలంగాణ ముందుందని చెప్పారు. హైదరాబాద్‌లో శనివారం జరిగిన విత్తన సదస్సులో మాట్లాడుతూ వ్యవసాయం సుస్థిరం, సమర్థవంతం కావాలంటే నాణ్యమైన విత్తనమే ప్రధానమన్నారు. కరోనా విపత్తులో విత్తన ఉత్పత్తి, దీనికి సంబంధించిన పరిశ్రమ రంగం ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను దేశమంతటా అనుసరించడం గర్వకారణమని చెప్పారు. విత్తన రంగం పటిష్టానికి తాము పలు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విత్తన రంగానికి ప్రోత్సాహమిచ్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడే నాటికి నకిలీ విత్తనాలు పెద్ద సమస్య అని, వాటిని అరికట్టేందుకు దేశంలోనే తెలంగాణలో తొలిసారి పిడీ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. విత్తన సదస్సులో విక్రేతలు, పరిశోధకులు, ఉత్పత్తిదారులు, పరిశ్రమ వర్గాలు లేవనెత్తిన అంశాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రాబోయే తరాలకు విత్తన పరిశ్రమ ఉత్తమ ఫలితాలను అందించాల్సిన ఆవశ్యకత ఉందని వెల్లడించారు. ఈ సదస్సులో కేంద్ర క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ కమిషనర్ దిలీప్‌కుమార్ శ్రీవాస్తవ, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, తెలంగాణ సీడ్స్ ఎండి కేశవులు, ఇష్టా వైస్ ప్రెసిడెంట్ ఎర్నెస్ట్ అల్లెన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వ్యవహారంలో లొసుగులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి పద్మనాభరెడ్డి డిమాండ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణలో వివిధ ప్లాంట్ల ఏర్పాటు, విద్యుత్ ఉత్పాదకత తదితర అంశాలపై పలు లొసుగులు ఉన్నాయని వాటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి ఎం పద్మనాభరెడ్డి డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల పనితీరులో పారదర్శకత, జవాబుదారీ తనం లోపించిందని ఆరోపించారు. ఈ మేరకు ఆయన వివిధ అంశాలను ప్రస్తావిస్తూ వాటికి రాష్ట్ర ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలు ప్రస్తుతం సుమారు 45 వేల కోట్ల రూపాయల మేర నష్టాల్లో ఉన్నాయని దీనికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ఏ ఏ సంస్థల నుండి విద్యుత్‌ను కొనుగోలు చేస్తున్నారు, వాటి ధర, అలాగే భద్రాద్రి ప్లాంటు ఉత్పత్తి చేసే యూనిట్ ధర ప్రజలకు తెలియచేయాలన్నారు. రాష్ట్రానికి కావాల్సిన విద్యుత్ ఉత్పత్తి చేసుకోలేక సాలీనా సుమారు 40 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఇతర రాష్ట్రాల నుండి కొనుగోలు చేస్తున్నారని, వాటికి స్వయం సమృద్ధి ఎప్పటికి సాధ్యమవుతుందని ప్రశ్నించారు. అంతేకాకుండా 7,290 కోట్ల రూపాయలతో పూర్తి కావాల్సిన భద్రాద్రి పవర్ ప్లాంట్ పని 10 వేల కోట్ల రూపాయలకు చేరిందని, దీనికి బాధ్యులు ఎవరని నిలదీశారు. నత్తనడక నడుస్తున్న యాదాద్రి ఎప్పటికి పూర్తవుతుందన్నారు. భద్రాద్రికి ప్రతీ రోజు కావాల్సిన 13 వేల టన్నుల బొగ్గు రైలు మార్గం ద్వారా కాక, రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయడంతో ప్రతీ నిముషానికి ఒక లారీ రోడ్డుపై ప్రయాణం చేస్తోందని, ఇందువల్ల అక్కడి ప్రజలకు ప్రమాదాలు, ఆరోగ్య సమ్యలు, పంటలపై ప్రభావం వంటి వాటికి ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. భద్రాద్రి ప్లాంటు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వాడకం వద్దని కేంద్రం పలుమార్లు చెప్పినా ఎందుకు వినలేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. సరైన అనుమతులు లేకుండా తొందరపాటుగా పనులు ఎందుకు మొదలు పెట్టాల్సి వచ్చిందనో చెప్పాలని డిమాండ్ చేశారు.

# సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజుపై వేటు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** శివార్లలోని వనస్థలిపురంలో ఓ మహిళతో అభ్యంతకరంగా కారులో వుండగా భార్య చేతిలో చిక్కిన సిటీ పోలీసు విభాగం లోని సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ రాజు తదనంతరం జరిగిన పరిణామాల కారణంగా సస్పెండ్ అయ్యారు. నవంబర్ నాలుగవ తేదీన రాజు బండారాన్ని ఆయన సతీమణి రట్టు చేయడం తెలిసిందే. ఈ సందర్భంగా రోడ్డుపై రాజుతో ఆయన భార్యగొడవ పడుతుండగా అదే సమయంలో అక్కడ విధులు నిర్వహించేందుకు వచ్చిన వనస్థలిపురం గస్తీ పోలీసులు రగడను సద్దుమణిగేలా చూశారు. అయితే ఇన్‌స్పెక్టర్ రాజు తాను సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ నని, తనకే ఎదురు చెబుతావా? అంటూ గస్తీ బృందంలోని కానిస్టేబుల్‌పై దాడి చేశాడు. దీనిపై కానిస్టేబుల్ వనస్థలిపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇన్‌స్పెక్టర్ రాజుపై కేసు నమోదు చేశారు. అనంతరం ఆయన్ను అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ ఘటనపై సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్ నుంచి నివేదిక తెప్పించుకు న్న కొత్వాల్ ఆనంద్ ఇన్‌స్పెక్టర్ రాజును సస్పెండ్ చేస్తూ ఆదే శాలు జారీ చేశారు. 2002 బ్యాచ్‌కు చెందిన రాజుపై గతంలోనూ అనేక ఫిర్యాదులు వున్నాయి.

# భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా మహోన్నతమైంది

## రాజ్యాంగ దినోత్సవంలో రాష్ట్ర బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** భారత రాజ్యాంగం ప్రపంచంలోకెల్లా మహోతన్నమైందని తెలంగాణరాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో విశిష్టమైనదని తెలిపారు. భావస్వేచ్ఛా ప్రకటన, లౌకికవాదం, అందరికీ సమాన హక్కులు, వివక్ష రహిత నవసమాజ నిర్మాణాన్ని రాజ్యాంగం కాంక్షించిందని పేర్కొన్నారు. ఖైరతాబాద్‌లోని రాష్ట్ర బీసీ కమిషన్ కార్యాలయంలో శనివారం(నవంబర్ 26) భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్, సీహెచ్ ఉపేంద్ర, శుభప్రదపటేల్ పాల్గొన్నారు. రాజ్యాంగ రచనలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కృషి అమూల్యమైందని వకుళాభరణం పేర్కొన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజల సమున్నతికి హక్కులు, ప్రయోజనాల విషయంలో రాజ్యాంగం భరోసా కల్పిస్తుందన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు ప్రభుత్వానికి దిక్సూచి వంటిందన్నారు. శుభప్రద పటేల్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు వరంలాంటిందన్నారు. కిషోర్ గౌడ్ మాట్లాడుతూ భారత దేశం సర్వసత్తాక ఘణతంత్ర దేశంగా వర్ధిల్లడానికి రాజ్యాంగమే ప్రధాన భూమిక అన్నారు. ఏ దేశంలో లేని అనేక ప్రయోజనాలు, హక్కులు మన రాజ్యాంగం ప్రజలకు కల్పిస్తుందన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

## రాజ్యాంగ దినోత్సవ సదస్సులో ప్రొఫెసర్ లక్ష్మినాథ్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని ప్రొఫెసర్ డాక్టర్ ఏ లక్ష్మినాథ్ అన్నారు. రాజ్యాంగ దినోత్సవం అంటూ ఏదో ఒక రోజు రాజ్యాంగం గురించి మాట్లాడుకోవడం కాకుండా ప్రతి రోజూ రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలన్నారు. నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బాగ్‌లింగంపల్లిలోని బీఆర్ అంబేద్కర్ లా కాలేజీలో నిర్వహించిన లా డే కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మినాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సృజనతోపాటు కాలేజీ అధ్యాపకులు, లా విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించినప్పుడే దాని విలువ పెరుగుతుందని లక్ష్మినాథ్ అన్నారు. మనిషి మనిషిగా గౌరవించలేని జాతి మనలేదన్నారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా మనిషి ప్రవర్తిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం పట్ల మనిషి భస్మాసురుడిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రజలే రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. అందుకోసం సామాజిక విప్లవం రావాల్సిన అవసరం ఉందన్నారు. మనిషి తన పరిధిలో తాను ఉంటూ.. రాజ్యాంగానికి లోబడి వ్యవహరించాలన్నారు. కొందరు రాజ్యాంగం పట్ల బాధ్యతలేని తనంతో వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి నిలువుటద్దం సింగరేణి: జీఎం సురేష్

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగ స్ఫూర్తికి నిలువుటద్దంగా సింగరేణి కాలరీస్ నిలుస్తోందని సంస్థ జిఎం సురేష్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ సింగరేణి భవన్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్యాంగంలో పేర్కొన్న స్వేచ్ఛ, సమానత్వం, సమ న్యాయం, సౌభ్రాతృత్వం వంటి ఉన్నత ఆశయాలను సింగరేణి పునికిపుచ్చుకుందన్నారు. సుదీర్ఘ చర్రిత కలిగిన సింగరేణి సంస్థలో భిన్న రాష్ట్రాలు, సంస్కృతులకు చెందిన ఉద్యోగులంతా కలసిమెలసి పనిచేస్తున్నారని చెప్పారు. రాజ్యాంగంలో పేర్కొన్న చట్ట బద్ధ హక్కులను ఉద్యోగులకు కల్పించడంతో ప్రభుత్వ సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# ఆర్టీసీలో ఎఎంల పదోన్నతులకై 29 న ఇంటర్వ్యూలు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ ఆర్టీసీ)లో అసిస్టెంట్ మేనేజర్ల (ఎఎం) పదోన్నతలకు సంబంధించి ఈ నెల 29వ తేదీన ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది. రాష్ట్రంలోని పలు డిపోల్లో సూపరింటెండెంట్ క్యాడర్‌లో కొనసాగుతున్న 30 మంది ఉద్యోగులను ఈ ఇంటర్వ్యూలకు హాజరుకావాలని హైదరాబాద్‌లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని బాన్సువాడ, సూర్యాపేట్, బోధన్, గోదావరిఖని, మిర్యాలగూడ, మహబూబ్‌నగర్, నల్లగొండ, గద్వేల్, నిజామాబాద్-1, కొత్తగూడెం,హన్మకొండ,మధిర,హైయత్‌నగర్-1, జీడిమెట్ల, దిల్‌షుక్‌నగర్, బిహెచ్‌ఇఎల్, ఇబ్రహీంపట్నం, చింతల్, మిధాని డిపోల్లో పని చేస్తున్న సూపరింటెండెంట్‌లు ఈ ఇంటర్వ్యూకు హాజరు కానున్నారు.

# 17న జీఎస్టీ 48వ కౌన్సిల్ సమావేశం

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** జీఎస్టీ (వస్తు సేవల పన్ను) కౌన్సిల్ సమావేశం డిసెంబరు 17వ తేదీన జరగనుంది. దీనికి సంబంధించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ అధ్యక్షతన 48వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించనున్నారు. ఈ మేరకు వీటి వివరాలను శనివారం ట్విట్టర్ ద్వారా జీఎస్టీ కౌన్సిల్ వెల్లడించింది. గత 47వ జీఎస్టీ సమావేశం జూన్ 29వ తేదీన చండీగఢ్‌లో జరిగింది. అయితే అనివార్య కారణాల వల్ల ఈసారి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జరుపనున్నట్లు పేర్కొంది. ఈ సమావేశంలో ముఖ్యంగా క్యాసినో, ఆన్‌లైన్ గేమింగ్‌పై చర్చ జరుగుతుంది. వీటిపై 28 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది. మేఘాలయ ముఖ్యమంత్రి సంగ్మా నేతృత్వంలో ఏర్పాటైన మంత్రుల బృందం దీనిపై ఒక నివేదికను ఈ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో సమర్పించనుంది. కాగా గత సమావేశంలో సోలార్ వాటర్ హీటర్లు, ఎల్‌ఇడి ల్యాంప్స్, మెట్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డులు, టెట్రా ప్యాకెట్లు తదితర అంశాలపై జీఎస్టీని 12 శాతం నుండి 18 శాతానికి పెంచారు.

# నీటి విడుదలపై త్రిసభ్య కమిటీ భేటీ

## జలసౌధలో డిసెంబర్ 6న సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** యాసంగి పంటలకు నీటి విడుదలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డుతో ఆంధ్ర,తెలంగాణ ఈఎన్సీలు సమావేశం కానున్నారు. ఈ త్రి సభ్య కమిటీ డిసెంబర్ 6న జలసౌధలో ఈ సమావేశం జరగనుంది. తెలంగాణ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ సి.మురీధర్,ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డితో కెఆర్‌ఎంబీ సమావేశం కానుంది. తెలుగు రాష్ట్రాలకు నీటి విడుదలపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. జల విద్యుత్,రూల్ కర్వ్,వరద జలల అంశాలపై చర్చించనున్నారు. 2022-23 సాగు,తాగునీరు అవసరాలకు నీటి విడుదలపై కూడా ఈ సమావేశంలో కృష్ణా బోర్డు సభ్య కార్యదర్శి రెండు రాష్ట్రాల ఈఎన్సీలతో భేటీ అయి నీటి విడుదల ఉత్తర్వులు జారీ చేయనున్నారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26: రాష్ట్రంలో** కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,070 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతిచెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 6129 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,80,94,107 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటివరకు కరోనానుంచి 8,36,886మందికోలుకోగా (99.50శాతం)శనివారం 14మంది కోలుకున్నారు.

# లాసెట్ మొదటి ఫేజ్‌లో 5747 మందికి సీట్ల కేటాయింపు

## 28 నుంచి డిసెంబర్ 3 వరకు కాలేజీల్లో చేరాలి

## 30 నుంచే క్లాసులు ప్రారంభం

### అడ్మిషన్స్ కన్వీనర్ రమేష్ బాబు

**హైదరాబాద్, నవంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కాలేజీల్లో 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో మొదటి విడత సీట్ల కేటాయింపు చేశారు. మొదటి విడతలో మొత్తం సీట్లలో 5747 మందికి సీట్లను కేటాయించినట్టు అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3సంవత్సరాల కోర్సు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో కన్వీనర్ కోటాలో 6724 సీట్లు ఉన్నట్టు తెలిపారు. వాటిలో మొదటి ఫేజ్‌లో 5747 మందికి సీట్ల కేటాయింపు చేసినట్టు చెప్పారు. సీట్లు పొందిన విద్యార్థులు ఫీజులను చెల్లించి ఈ నెల 28 నుంచి డిసెంబర్ 3 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు. ఈ నెల 30 నుంచి క్లాసులను ప్రారంభించనున్నట్టు స్పష్టం చేశారు. కౌన్సెలింగ్‌లో 12,301 మంది వెబ్ ఆప్షన్లను ఇచ్చినట్టు తెలిపారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 5747 మందికి సీట్ల కేటాయింపు చేశారు. ఫేజ్-1లో 3 సంవత్సరాల లా కోర్సులో 4064 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 3598 సీట్లను కేటాయించారు. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో 1784 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. 1440 సీట్లను కేటాయించారు. ఇక ఎల్ఎల్ఎంలో కన్వీనర్ కోటాలో 876 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 709 సీట్లను కేటాయించారు. మొత్తంగా 6724 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. అందులో 5747 సీట్లను కేటాయించారు. గత ఏడాది కంటే 3 సంవత్సరాల కోర్సులో కొన్ని సీట్లు పెరగగా.. 5 సంవత్సరాల కోర్సులో కొన్ని సీట్లు తగ్గాయి. ఇక ఎల్ఎల్ఎంలో గత ఏడాది కంటే సీట్లు పెరిగాయి. అయితే ఇవి మొత్తం సీట్లా? లేకపోతే మొదటి ఫేజ్ నాటికి ఉన్న కన్వీనర్ కోటా సీట్లా? అనేది స్పష్టత లేదు. ఈ ఏడాది ఎన్ని కాలేజీలకు అనుమతి ఇచ్చారు అనేది కూడా ప్రకటనలో స్పష్టం చేయలేదు. గత ఏడాది 3 సంవత్సరాల లా కోర్సులో 23 కాలేజీల్లో 4049 సీట్లు కన్వీనర్ కోటాలో ఉండగా.. ఈ ఏడాది 4064 సీట్లు ఉన్నట్టు ప్రకటించారు. అంటే గత ఏడాది కంటే కేవలం 15 సీట్లు మాత్రమే పెరిగాయి. ఇక 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో 18 కాలేజీల్లో 1818 సీట్లు కన్వీనర్ కోటాలో ఉన్నాయి.. కానీ ఈ ఏడాది 1784 సీట్లు ఉన్నట్టు ప్రకటించారు. అంటే 34 సీట్లు ఈ ఏడాది తగ్గాయి. పీజీ లాకోర్సుకు సంబంధించి గత ఏడాది 15 కాలేజీల్లో 758 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. ఈ ఏడాది 876 సీట్లు అందుబాటులో ఉన్నట్టు ప్రకటించారు. పీజీ లా కోర్సులో ఈ ఏడాది 118 సీట్లు పెరిగాయి.

**లాసెట్ అధికారులకు తొందరెక్కువ!**

లాసెట్-2022 అడ్మిషన్ల అధికారులకు తొందరెక్కువ. ఈ ఏడాది రాష్ట్రంలోని లా కాలేజీలకు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) అనుబంధ గుర్తింపును ఇవ్వకముందే అర్హులైన అభ్యర్థుల నుంచి వెబ్ ఆప్షన్లను తీసుకున్నారు. ఇక ఇప్పుడు సీట్ అలాట్‌మెంట్ చేసిన తరువాత కూడా అందరూ విద్యార్థులు కాలేజీల్లో చేరే వరకు కూడా ఆగకుండా ఈ నెల 30 నుంచే క్లాసులను ప్రారంభించాలని నిర్ణయించారు. మొదటి ఫేజ్‌లో సీట్లు పొందిన అభ్యర్థులు ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి ఈ నెల 28 నుంచి డిసెంబర్ 3 వరకు అవకాశం ఇచ్చారు. కానీ క్లాసులను మాత్రం ఈ నెల 30 నుంచే ప్రారంభించనున్నట్టు లాసెట్ అడ్మిషన్ల కన్వీనర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. విద్యార్థులందరూ కాలేజీల్లో చేరే వరకు(డిసెంబర్3) ఆగలేనంత అర్జెట్ ఏముందో తెలియదు కానీ.. ఈ నెల 30 నుంచే క్లాసులను ప్రారంభించనున్నట్టు ప్రకటించారు. ఈ విషయం లాసెట్ కమిటీ ఛైర్మన్, ఉస్మానియా యూనివర్సిటీ వీసీకి అలాగేఆల్ సెట్స్‌కి ఛైర్మన్ అయిన తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌కి తెలుసో లేదోతెలియదు.. తెలిసికూడా ఇలా వ్యవహారిస్తున్నారో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా దేశ ప్రజలందరికీ కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** భారత రాజ్యాంగం ఆమోదం పొందిన నవంబర్ 26న జరుపుకునే 'రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా తెలంగాణ ప్రజలకు,దేశ ప్రజలందరికీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుడు,భారతరత్న డాక్టర్ బిఆర్ ఆంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం... కుల,మత,వర్గ,వర్ణ,ప్రాంత వివక్షకు అతీతంగా,దేశ పౌరులందరినీ సమానంగా పరిగణిస్తుందనీ సిఎం అన్నారు. ప్రపంచ లిఖిత రాజ్యాంగాలలో భారత రాజ్యాంగానిది ప్రథమ స్థానం అని సిఎం అన్నారు. మనుషులందరూ సమానమనే విశ్వమానవ సమానత్వ సిద్ధాంతాన్ని భారత రాజ్యాంగం ప్రతిఫలిస్తుందని సిఎం తెలిపారు. సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేసే దిశగా, రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ అందించిన ఆర్టికల్ 3ను అనుసరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ స్ఫూర్తితోనే పాలన, కొనసాగిస్తుందని సిఎం అన్నారు. అంబేడ్కర్ మహాశయుని పేరును తెలంగాణ సచివాలయానికి నామకరణం చేసి రాష్ట్ర ప్రభుత్వం ఘన నివాళి అర్పించిందన్నారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా హైదరాబాద్‌లో 125 అడుగుల ఎత్తయిన అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పుతున్నామన్నారు. తెలంగాణలోని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ, మహిళా వర్గాలు,పేదల సాధికారత,ఆత్మగౌరవం కోసం పలు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలవడంలో రాజ్యాంగ స్ఫూర్తి ఇమిడి ఉన్నదని సిఎం అన్నారు. పలు ప్రాంతాలు,భాషలు, మతాలు,సంస్కృతి సంప్రదాయాలతో కూడి,భిన్నత్వంలో ఏకత్వం ఫరిడవిల్లే భారత దేశ సమైక్యతను,రాజ్యాంగం అందించిన లౌకికవాద,సమాఖ్య వాద స్ఫూర్తిని కాపాడుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని సిఎం కెసిఆర్ పునరుద్ఘాటించారు.

# ఏదీ బ్రహ్మోత్సవ 'బహుమానం'!

## నెలన్నర రోజులు దాటినా ఉలుకూపలుకు లేని టిటిడి, ఉద్యోగులకు చెల్లింపులపై రకరకాల అపోహాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సాక్షాత్తు బ్రహ్మదేవుడే స్వయంగా కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామికి జరిపించే తొమ్మిదిరోజుల బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు తరలి వచ్చే అశేషభక్తజనానికి చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది తలెత్తకుండా సౌకర్యాలు కల్పించడంలో టిటిడి యంత్రాంగం(ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది) అహర్నిశలు సేవలందిస్తారు. ఈ బ్రహ్మోత్సవాల రోజుల్లో ఆలయంలో మూలవిరాట్టుదర్శనంతో బాటు మాఢవీధుల్లో రోజుకు రెండు వాహనసేవలను వీక్షిం చేలా సకల సౌకర్యాలు కల్పించడంలో ఉద్యోగుల పాత్ర కీలకం. సంవత్సరంలో అన్ని రోజులు, ప్రత్యేక పర్వదినాల్లో సేవలందించడం ఒక ఎత్తయితే బ్రహ్మోత్స వాలు జరిగే ఆ తొమ్మిదిరోజులు భక్తులకు అందించే సేవలు మరో బాధ్యతతో కూడుకుంటాయి. అంతటి విశిష్టత ఉన్న ఆ రోజుల్లో రాత్రి,పగలుకష్టించి సేవలందించిన అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే బహుమానం ప్రకటించడం ఆనవాయితీ. ఐదారుదశాబ్దాలనుంచి బ్రహ్మోత్సవ బహుమానాన్ని ఉద్యోగులకు టిటిడి యాజ మాన్యం చెల్లిస్తుంది. ఇలా తిరుమల తిరుపతితో బాటు పరిసరాల్లోని ఆలయాల్లో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ ఈ బహుమానం వేతనంతోబాటు చెల్లిస్తారు. ఇదీ ఏటా జరిగే తంతు. అయితే గత రెండు సంవత్సరాల ...గా కరోనా కారణంగా బ్రహ్మోత్సవాలు మాఢవీధుల్లో నిర్వహించక పోవడం, స్వామివారి ఆదాయానికి భారీగా గండిపడటంతో బహుమానం చెల్లించలేకపోయింది. ఈ ఏడాది తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య గత తొమ్మిదినెలలుగా అనూహ్యంగా రెట్టింపుకావడం, భక్తులు ముడుపులుగా చెల్లించే కానుకల హుండీ ఆదాయం దాదాపు వెయ్యికోట్ల రూపాయలపైమాటగానే చేకూరింది. ఈ నేపథ్యంలో గత అక్టోబర్ 5వతేదీ తిరుమలలో వెంకన్న బ్రహ్మోత్సవాలు అంగరంగవైభవంగా విజయవంతంగా ముగిశాయి. ఆ తరువాత బ్రహ్మోత్సవ బహుమానం టిటిడి యాజమాన్యం ప్రకటించాల్సి ఉంది. అయితే ఈ ఏడాది ఉద్యోగ సంఘాల్లో బ్రహ్మోత్సవ బహుమానంపై అపోహాలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అధికారుల తీరుతో తిరుమలకొండపై బ్రహ్మోత్సవాలు జరిగాయని, కొండపై భక్తులకు సేవలందించిన ఉద్యోగులు, సిబ్బందికి మాత్రమే బహుమానం చెల్లిస్తే బావుంటుందనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ తీవ్రంగా చర్చజరుగు [illegible] చెబుతున్నారు. కానీ బ్రహ్మోత్సవాలు తిరుమలకే పరిమితం కాదని, తిరుపతిలోనూ ఉద్యోగులు పలు రకాలుగా ప్రణాళికప్రకారం విధులు నిర్వహిస్తారనేది ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో టిటిడిలో ఇదివరకు ఎలాంటి ఆనవాయితీ అమలుచేశారో అదే ప్రకారం బ్రహ్మోత్సవ బహుమానం చెల్లించాలనే వాదన వినిపిస్తున్నారు.

**బహుమానంపై తర్జనభర్జనలు!**

సాధారణంగా ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే టిటిడి యాజమాన్యం బహుమానంపై ఓ ప్రకటన చేస్తుంది. అయితే ఈ ఏడాది నెలన్నరరోజులుపైగానే కావస్తున్నా ఇప్పటి వరకు బ్రహ్మోత్సవ బహుమానం చెల్లింపుపై ప్రకటన వెలువరించకపోవడం వెనుక అపోహాలు వ్యక్తమవుతున్నాయి. టిటిడిలో ప్రస్తుతం 6,500 మంది వరకు శాశ్వత ఉద్యోగులు, సిబ్బంది, 12వేలమంది వరకు కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఉన్నారు. శాశ్వత ఉద్యోగులకు 16వేల రూపాయలు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి 8వేల రూపాయలు బహుమానం చెల్లిస్తారు.

అయితే ఇప్పటికే బ్రహ్మోత్సవ బహుమానం మంజూరు విషయంపై టిటిడి ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు కన్వీనర్లు గోల్కొండ వెంకటేశం, జి.వెంకటరమణారెడ్డి, జె.భాస్కర్, ఎం.ప్రసాదరావు, ఎస్.కల్పన,ఎం.నాగార్జున తది తరులు ఏకంగా టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిని కలసి విజ్ఞప్తి చేశారు. టిటిడిలో తిరుమల,తిరుపతిలో ఉన్న ఉద్యోగులందరికీ బహుమానం వర్తింపజేయాలని కోరారు. దీనిపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

అయితే త్వరగా బ్రహ్మోత్సవ బహుమానం ప్రకటన చేసి అపోహాలు తొలగించాలని కోరుతు న్నారు. ఇప్పటికే టిటిడి ఉద్యోగులకు,విశ్రాంత ఉద్యోగులకు బ్రహ్మోత్సవ కానుకగా ఒక పెద్ద లడ్డు, ఒక వడ కూడా అందించారు.



## రాందేవ్ బాబాపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాందేవ్ బాబాపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీభవన్ వద్ద రాందేవ్ బాబా దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వరలక్ష్మితో పాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీతారెడ్డి మాట్లాడుతూ ఒక బాబా పేరు పెట్టుకుని మహిళలను ఇలా మాట్లాడటం చాలా దారుణంగా ఉందన్నారు. ఆయనపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రాందేవ్ బాబాపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## కేంద్ర ప్రీ బడ్జెట్ సమావేశానికి మంత్రి హరీష్‌రావు ఎందుకు వెళ్లలేదు?

### బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ

**హైదరాబాద్, నవంబరు 26 ప్రభాతవార్త:** కేంద్ర ఆర్థిక మంత్రి శుక్రవారం నిర్వహిం చిన ప్రీ బడ్జెట్ సమావేశానికి తెలంగాణ ఆర్థిక మంత్రి హరీష్‌రావు ఎందుకు వెళ్లలేదని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమ ప్రశ్నించారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న నిధుల విషయంలో అనునిత్యం అబద్దాలతో కేంద్రాన్ని బదనాం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజంగా వారు చెప్పేవి నిజాలైతే అవే అంశాలు మీటింగ్‌కు వెళ్లి ప్రస్తావించవచ్చు కదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం ఇస్తున్న నిధులు, కార్పోరేషన్లు ఇస్తున్నటువంటి అప్పుల విషయంలో కూడా చర్చలో పాల్గొనకుండా ముఖం చాటేయడంతో మీ అసలు స్వరూపం తెలంగాణ ప్రజలకు తెలిసిపోయిందన్నారు. ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు వెళ్లకుండా తూతూమంత్రంగా లేఖరాయడం బాధ్యతరాహిత్యం కదా అన్నారు. హరీష్‌రావు రాసిన లేఖలో దేశ ద్రవ్యోల్బణం గురించి మాట్లాడారన్నారు. కానీ దేశంలోనే అత్యధిక ద్రవ్యోల్బన రేటు తెలంగాణలో 8.82 శాతం ఉందన్నారు. దానికి గురించి ప్రస్తావించలేదన్నారు.ఇప్పటికైనా మీ అసమర్థత రాష్ట్ర ఆర్థిక సంక్షోభానికి ఒప్పుకుని కేంద్రంతో అన్ని విషయాలు నిజాయితీగా చర్చించి కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి అన్నారు.

## ప్రజాప్రతినిధులు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలి

### బోయినపల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్26:** ప్రజలు, ప్రజాప్రతినిధులు రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దళిత,గిరిజన,మైనారిటీ అడ్వకేట్స్ సంఘాల ప్రతినిధులు శనివారం మంత్రుల నివాసంలో వినోద్‌కుమార్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం వల్లే దేశంలో ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులు పడ్డాయని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారత రాజ్యాంగానికి అత్యంత గౌరవ స్థానం ఉందని, ఈ ఘనత రాజ్యాంగ నిర్మాతలకు,ముఖ్యంగా బిఆర్ అంబేద్కర్‌కు దక్కుతుందని వినోద్‌కుమార్ తెలిపారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1 ప్రకారం ఇండియా,దటీజ్ భారత్ షెల్ బీ ఏ యూనియన్ ఆఫ్ స్టేట్స్ అని స్పష్టంగా పేర్కొందని, రాష్ట్రాల సమూహామే భారత దేశం అని స్ఫూర్తి రాజ్యాంగంలో ఉందని వినోద్‌కుమార్ వివరించారు. అయితే కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రస్తుత బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను యధేచ్ఛగా కాల రాస్తోందని,గతంలో పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇదే పద్ధతిని అనుసరించిందని వినోద్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇటీవల కాలంలో అనుసరిస్తున్న చర్యలు రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ప్రస్తుత దేశ పరిస్థితులను పరిగణలోకి తీసుకుని యువత మేల్కొని రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు.

## త్వరలో 10 పోర్టుల రాష్ట్రంగా ఎపి: విజయసాయి

**విశాఖపట్నం, నవంబరు 26, ప్రభాతవార్త:** పారిశ్రామిక ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలుస్తోందని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శనివారం పలు అంశాలు వెల్లడించారు. దేశంలో అత్యధిక ఎగుమతి, దిగుమతులు నిర్వహించే 10 పోర్టులు ఉన్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీర ప్రాంత అభివృద్ధి, పోర్టుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టిసారించడం ద్వారా ఈ ఘనత సాధ్యపడిందని అన్నారు.

**ఎపి సిఎం ఎంఎస్ యాప్‌తో పట్టణాల్లో రోడ్డుసమస్యలకు చెక్**

పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించే లక్ష్యంతో నిర్మాణాత్మక వ్యవస్థ ఏర్పాటుపై జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పారదర్శకత, సాంకేతికతకు పెద్దపీట వేసే జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇందుకోసం ఏపీ సీఎం ఎంఎస్ పేరిట ప్రత్యేక యాప్‌ను రూపొందిస్తోందని అన్నారు. ఈయాప్ ద్వారా నగరాలు, పట్టణాల్లో రోడ్డు సంబంధిత సమస్యలపై ప్రజలు ఫోటో తీసి అప్లోడ్ చేయగానే నిర్దిష్ట వ్యవధిలోగా మరమ్మతులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటుందని అన్నారు. నెల రోజుల్లో ఏపీ సీఎం ఎంఎస్ యాప్ అందుబాటులోకి రానుందన్నారు. రాజాంగ దినోత్సవం సందర్భంగా భారతరాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సేవలు శనివారం దేశ ప్రజలందరూ గుర్తు చేసుకున్నారని, ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కోనసీమ జిల్లాకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరుపెట్టి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఆమహనీయునిపై ఉన్నగౌరవాన్ని చాటి చెప్పిందని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా చిన్న పిల్లల్లో రోజు రోజుకీ పెరుగుతున్న మీజిల్స్ వ్యాధి కేసులు అందోళన కలిగించే అంశమని విజయసాయిరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు వైద్య నిపుణులతో టీంలు, కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.

# విజయం బిజెపిదే

≫ బిజెపి ఇప్పటి నుంచే వాటిని ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సంసిద్ధమవుతోంది. ఇటీవల టిఆర్ఎస్ విస్తృత సమావేశంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లబోమని సిఎం సిఎం కెసిఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. కెసిఆర్ వెళ్లమని చెప్పారంటే అందుకు విరుద్ధంగానే చేస్తారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్,జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ఇతర నేతలు మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. ఒకవేళ ఎన్నికలు అసెంబ్లీ నిర్ణీత కాల వ్యవధి ప్రకారమే జరిగినా ఇంకా ఏడాది సమయమే ఉన్నందున ఎన్నికలకు అన్ని విధాలుగా సిద్ధమయ్యేలా కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తోంది. రాష్ట్రంలో 119 నియోజకవర్గాల్లో సామాజిక సమీకరణలు,ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థుల బలాబలాలు,ఇతర అంశాలపై అధ్యయనం పూర్తి చేసినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో గెలుపే ప్రాతిపదికగా అభ్యర్థుల పేర్లను అధిష్ఠానం పరిశీలిస్తోంది. పార్టీకి బలమైన అభ్యర్థులు లేనిచోట్ల ఇతర పార్టీల నుంచి చేరికలను వేగవంతం చేయాలని నిర్ణయించింది. నియోజకవర్గ ప్రముఖులతో పాటు ఇతర పార్టీల్లోని ద్వితీయ శ్రేణి నాయకులపైనా ప్రత్యేక దృష్టి నిలిపింది.

రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కీలకంగా మారిన రిజర్వ్‌డ్ ఎస్సీ-19,ఎస్టీ-12 సీట్లపైనా స్పెషల్ ఫోకస్ పెట్టింది. తెలంగాణలో 50శాతానికి పైగా వెనుకబడిన తరగతులు,ఓబీసీలకు చెందిన వారున్నందున,ఈ వర్గాలకు చెందిన మెజారిటీ ఓట్లను సాధించాలని భావిస్తోంది. అన్ని అసెంబ్లీ స్థానాల్లో వివిధ కులాల వారీగా ఉన్న ఓటింగ్ శాతం ఆధారంగా ఆ వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నాలు ప్రారంభించింది. వీరితో పాటు మొత్తం జనాభాలో 50శాతానికి పైగా ఉన్న మహిళల ఓటు బ్యాంక్‌ను ఆకర్శించేందుకు ఎన్నికల వ్యూహాలు సిద్ధం చేస్తోంది. దుబ్బాక,హుజురాబాద్ ఉప ఎన్నికల్లో,జిహెచ్ఎంసీ ఎన్నికల్లో అన్యూహ విజయాలు సాధించి మునుగోడు ఉప ఎన్నికల్లో ఓడినా టిఆర్ఎస్‌తో ఢీ అంటే ఢీ అనే స్థాయిలో పట్టుదలతో పోరాడి మంచి సాధించగలిగినందుకు బిజెపి అధిష్ఠానం సంతృప్తిగానే ఉంది. ఇదే స్ఫూర్తితో అసెంబ్లీ ఎన్నికలకు దూకుడుగా వెళ్లాలని, రాష్ట్రంలో టిఆర్ఎస్‌కు బిజెపినే ప్రత్యామ్నాయం అని చాటేందుకు రెడీ కావాలని నాయకత్వం నిర్ణయించింది. పార్టీకి అనుకూలంగా సామాజిక మాధ్యమాలను మరింత ప్రభావపూరితంగా ఉపయోగించుకునే పనిలో పడింది.

# ఎపిలో 6511 పోలీసు ఉద్యోగాల భర్తీ

## హోంగార్డులకు కేటగిరీల వారీగా 5 నుంచి 25% రిజర్వేషన్లు

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలీస్‌శాఖలో భారీగా ఉద్యోగాలను భర్తీ చేయనున్నది.ఇందుకు సిఎం జగన్ అనుమతిని ఇచ్చారు.ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి జగన్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రచరిత్రలో తొలి సారిగా పోలీసు నియామకాల్లో హోంగార్డులకు రిజర్వేషన్లు కల్పించారు.

సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్),ఎపీఎస్పీ, ఎస్ఏఆర్‌సీపీఎల్,కానిస్టేబుళ్ల పోస్టుల ఎంపికలో వారికి రిజర్వేషన్ కల్పిం చారు. అంతేకాకుండా పోలీసుశాఖల కమ్యూనికేషన్లు, ఫిట్టర్- ఎలక్ట్రీషియన్, మెకానిక్స్, డ్రైవర్ పోస్టుల నియామకాల్లోను రిజిర్వేషన్లు కల్పించారు.ఈ రిజర్వేషన్లు పురుష,మహిళా హోంగార్డులకు వర్తిస్తాయి. ఆయా కేటగిరిలను అనుసరించి 5 నుంచి 25శాతం వరకు రిజర్వేషన్లు హోంగార్డులకు వర్తిస్తాయి. రాష్ట్రంలోని 6,511 పోలీస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ మొదలు పెట్టనున్నట్లు ముఖ్యమంత్రి జగన్ హోంశాఖ అధికారుల సమావేశంలో ప్రకటిం చారు. నియామక ప్రక్రియను త్వరగా ప్రారం భించాలని అధికారులకు సూచించారు. ఒకటి.రెండు రోజుల్లో దీనికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు హోంశాఖ వర్గాలు తెలిపాయి. పోలీసు పోస్టుల భర్తీ కోసం డిసెంబర్‌లో దరఖాస్తుల స్వీకరించి, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో రాత పరీక్ష, ఫిజికల్ టెస్టులు నిర్వహించనున్నట్లు సమాచారం.

అభ్యర్థులు పూర్తి వివరాలకు హెచ్‌టిటిపిఎస్://పిఎస్‌సి.ఎపి.జిఒవి.ఐఎన్/ వెబ్‌సైట్ చూడవచ్చనని అధికార వర్గాలు తెలిపాయి.పోలీసుశాఖలో 387 సివిల్ ఎస్ఐ పోస్టులు,96 ఏపీఎస్పీ ఎస్ఐ పోస్టులు,3508 సివిల్ కానిస్టేబుల్ పోస్టులు,2520 ఏపీఎస్పీ కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తారు.ఎస్ఐ పోస్టులకు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి బ్యాచిలరర్ఘ డిగ్రీ ఉత్తీర్ణత అర్హతగా ఉంటుంది.కానిస్టేబుల్ పోస్టులకు ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులవ్వాలన్నారు.

# ఎపిలో ఆరుగురు ఐఎఎస్ అధికారుల బదలీ

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తాజా ఆరుగురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.శనివారం ఆ మేరకు ఉత్తర్వులను జారీ చేసింది.ఎన్,తేజ్‌భరత్‌ను తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరుగా బదిలీ చేసింది. చామకూరి శ్రీధర్‌కు సీసీఎల్ఏలో విజిలెన్స్ జాయింట్ సెక్రటరి పోస్టింగ్ ఇచ్చింది.అపరాజితసింగ్‌ను కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు అప్పగించింది. మహేష్‌కుమార్‌ను పంచాయతీరాజ్ శాఖ అదనపు కమీషనర్‌గా బదిలీ చేసింది.

టీ. నిశాంతిను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమించింది. ఎన్,మౌర్యను సాధారణ పరిపాలన శాఖ రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

## ఎపి కొత్త సిఎస్‌గా అరమణే!

**విజయవాడ, నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రధాన కార్యదర్శిగా గిరిధర్ అరమణే పేరు తెరమీదకు వచ్చింది.1988 ఐఎస్ బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం రక్షణశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారుజ ఈ మేరకు గిరిధర్‌ను రిలీవ్ చేయాలని కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం.ఇప్పటికే శనివారం సీఎంతో జగన్ గిరిధర్ అరమణ బేటీ అయ్యారు.రక్షణ శాఖ కార్యదర్శిగా ప్రస్తుతం పనిచేస్తున్న దిశలో ఆయన సమావేశానికి సంబంధించి వచ్చిన కథనాలకు భిన్నంగా ఆయన కాబోయే ఏపీ సిఎస్ అవుతున్నారనే వార్తలు బలీయంగా ప్రచారంలోకి వచ్చారు. మొదట ఈ పదవికి మున్సిపల్‌శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మిని నియమిస్తారనుకున్నారు.అయితే అనారోగ్య కారణాలు,అధికారం చేపట్టిన కొద్ది కాలంలోనే ఆమె పదవి విరమణ చేయాల్సివుంది.జవహర్‌రెడ్డి విషయంలో అనారోగ్య సమస్య లేకున్నా,పదవి విరమణ గడువు దగ్గరగా ఉందంటున్నారర.ఈ సమస్య జవహర్‌కు ఎదురవుతున్న దృష్ట్యా సీఎం జగన్ గిరిధర్ అరమణే ప్రతిపాదనపై ఉన్నట్లు సమాచారం.

## ఎపి పాలనపై విమర్శలు మానుకోవడం శ్రేయస్కరం

**రాజవొమ్మంగి, నవంబరు 26, ప్రభాతవార్త:** రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం సమన్యాయ పాలనను అందిస్తుంటే ప్రతిపక్షపార్టీ ప్రభుత్వపాలనపై విమర్శలు పనిగా పెట్టుకుందని మానుకోకపోతే ప్రజలు బుద్ధిచెబుతారని రంపచో డవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో స్థానిక యంపిడిఓ కార్యాలయ సమీపంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసారు. అనంతరం జరిగిన పాత్రికేయులు సమా వేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నవరత్నాలతో ప్రతీ ఇంటా సంక్షేమం కోరుతూ పథకాలను అవినీతికి అవకాశం లేకుండా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలో జమచేసే పద్ధతిని ఈప్రభుత్వ పాలనలో ప్రారంభమైందన్నారు. అనంతరం రాజవొమ్మంగిలో రూ.20 లక్షలు నిధులుతో సిసి నిర్మాణ పనులు, జెడ్డంగిలో సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అద్యక్షతన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

# భారత రాజ్యాంగం ప్రపంచంలోనే ప్రామాణికం

## ఎపి గవర్నర్ హరిచందన్




అంబేద్కర్‌కు నివాళిని అర్పిస్తున్న గవర్నర్ హరిచందన్

**విజయవాడ,నవంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అత్యంత ప్రామాణిక విలువలు కలిగిన అత్యుత్తమ రాజ్యాంగం భారతదేశానికి ఉందని గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. ప్రపంచంలో చెక్కు చెదరని ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశం ఇతర దేశాలతో చక్కటి దౌత్య సంబంధాలను కలిగి ఉన్నాయన్నారు. రాజ్యాంగం ఇచ్చిన స్ఫూర్తితోనే ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత సాహసోపేతంగా ప్రపంచ యుద్ధాన్ని నియంత్రించారన్నారు. రష్యా,ఉక్రెయిన్ దేశాల నడుమ జరుగుతున్న యుద్ధాన్ని ఇతర దేశాలు భాగస్వామ్యం కాకుండా నియంత్రించగలిగా రన్నారు. రష్యా మనకు సుదీర్ఘకాలం నుంచి మిత్రదేశంగా ఉందని,చైనా ప్రతికూల ఆలోచనలతో ఉందన్నారు.అయినప్పటికి ప్రధాని మోడీ తటస్థగా వ్యవహరించారన్నారు. సంక్షోభ పరిస్థితుల్లో సైతం రష్యా,ఉక్రెయిన్ దేశాల అధ్యక్షులతో ఆయన మాట్లాడగలిగారన్నారు. యుద్ధానికి దూరంగా భారత్‌దేశం తటస్థవైఖరితో ఉందన్నారు.

విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో ఏపీ ప్రభుత్వం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ వేడుకల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, సిఎం జగన్ నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ స్ఫూర్తిదాయక ప్రసంగం చేస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలిచిందన్నారు. పౌరుల హక్కులు నిర్భయంగా నిర్భీతిగా నిజాయితీగా నిలద్రొక్కునేందుకు రాజ్యాంగం దోహదపడింద న్నారు. స్వేచ్ఛగా భావ ప్రకటనను చేసుకునే అంశాలను వెల్లడించారు.70దశకంలో దేశంలో చోటు చేసుకున్న జయప్రకాశ్‌నారాయణ ప్రజా స్వామిక ఉద్యమం, జనతా పార్టీ నేతృత్వంలో మొర్జాజీదేశాయ్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం వంటి ప్రజాస్వామిక వ్యవస్థలోని మార్పులను గవర్నర్ హరిచందన్ తన ప్రసంగంలో ప్రస్తావించారు.

# ధమాకా నుంచి డు డు. సాంగ్



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరావు నక్కి, మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ భామ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టిజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తు న్నారు.. ఇప్పటికే విడుదలైన ధామా కా పాటలు, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్‌తో సినిమాపై భారీ అంచనాలు పెంచాయి.. ధమాకా నుంచి విడుదలైన డు డు సాంగ్ ప్రోమో పాటపై అంచనాలు పెంచింది. శనివారం పూర్తి పాటను విడుదల చేశారు. బీమ్స్ సిసి రోలియో ఈ పాటను మాస్ మహారాజా రవితేజ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చే ఎక్స్‌ట్రార్డినరీ మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. ఈపాటలో రవితేజ స్టైలిష్ డ్యాన్స్ మూమెంట్, స్వాగ్ మైండ్ బ్లోయింగ్‌గా ఉన్నాయి.. రామ జోగయ్యశాస్త్రి సాహిత్యం ఈచిత్రంలో రవితేజ పవర్‌ఫుల్ రోల్‌ని తెలియ జేస్తోంది.. ఈ పాటను పృధ్వీ చంద్ర ఫెంటాస్టిక్‌గా అలపిం చారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్లపై రూపొందుతోంది.. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డిసెంబర్ 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'ఎపి04 రామాపురం' ట్రైలర్ విడుదల

ఆర్‌ఆర్ క్రియేటివ్ క్రియేషన్స్ పతాకంపై ఎస్‌వి శివరెడ్డి సమర్పణలో రామ్‌జాక్కల, అకిల ఆకర్షణ, సిఎన్‌రాజ్, సునీల్ మల్లెం, నటీనటులుగా హేమ రెడ్డి దర్శకత్వంలో రామ్‌రెడ్డి అంధూరి నిర్మించిన చిత్రం ఎపి04 రామాపురం.. ఈసినిమా టైటిల్, మోషన్ పోస్టర్లను ప్రముఖ సినీ, రాజకీయ నాయకులు ఆవిష్కరించారు.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రసాద్ ల్యాబ్స్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, జెస్సీలతపాటునటుడు పృధ్వీ పాల్గొన్నారు. నిర్మాత



మాట్లాడుతూ, చిన్నసినిమా పెద్ద సినిమా అని కాకుండా మా సినిమాను ఎంకరేజ్ చేయటానికి వచ్చిన అందరికీ థాంక్స్ అన్నారు. మాకున్న చిన్న బడ్జెట్‌లో ఈసినిమాను చేశామని, ఇంకొంచెం ఎక్కువ డబ్బులు ఉటే ఇంకా మంచి సినిమా తీసేవాళ్లమన్నారు.. మా సినిమాను ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, 19 ఏళ్ల అపుడు సినిమా రాయటం స్టార్ట్‌చేశానని, 23 ఏళ్లకు డైరెక్షన్ చేశానన్నారు. సినిమా ఇండస్ట్రీలో సపోర్ట్ ఉండదని అంటారని, కానీ నా సినిమా కోసం ఇంతమంది వచ్చి ఎంకరేజ్ చేశారని అందుకు చాలా పెద్ద థాంక్స్ అన్నారు. కార్యక్రమంలో బిగ్‌బాస్ ఫేం సోహెల్, నటుడు పృధ్వీరాజ్, బిగ్‌బాస్ జెస్సి, హీరో నందు తదితరులు మాట్లాడారు.

# వచ్చేనెల్లో రాబోతున్న 'పంచతంత్రం'

డాక్టర్ బ్రహ్మానందం, స్వాతిరెడ్డి , సముద్రఖని రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, నరేష్ అగస్త్య, దివ్య ద్రిష్టి ,వికాస్‌ముప్పల తదితరులు నటిస్తున్న యాంథాలజీ పంచతంత్రం.. టికెట్ ఫ్యాక్టరీ ఒరిజినల్స్ పతాకాపలై అఖిలేష్ వర్దన్, సృజన్ యరబోలు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి హర్ష పులిపాలక దర్శకత్వం వహిస్తున్నారు.. డిసెంబర్ 9న ఈచిత్రం గ్రాండ్‌గా రిలీజ్‌కానుంది.. శనివారం ఈసినిమాట్రైలర్‌ను స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న విడుదల చేసి యూనిట్‌కు అభిందనలు తెలిపారు. పంచతంత్రం ట్రైలర్ ను గమనిస్తే.. ఇది 5 జ ంటలకు సంబం ధించిన కథ అని అర్థమవుతుంది. డాక్టర్ బ్రహ్మానందం ఈ అయిదు కథలకు పంచేంద్రియాలు అనే పేరుపెట్టి తన కోణంలో స్టార్ట్‌చేస్తారని ట్రైలర్‌ను చూస్తే తెలుస్తోంది.. జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఉంటాయి.. సంతోషాలే కాదు, బాధలు కూడ వస్తుం టాయి.. అలా వచ్చినపుడు మనం వాటిని ఎలా స్వీకరించాం.. మన పనులను ఎంత బాధ్యతగా పూర్తిచేస్తూ ముందుకెళ్లామనేది కథాంశం అని క్లియర్‌గా తెలుస్తుంది.. సినిమాలో మనకు కన్పించబోయే అయిదు జంటలకు ఒక్కో కథ.. ఒక్కోరకమైన ప్రయాణం.. అవన్నీ ఎలాంటి ముగింపుతో ఎండ్ అయ్యాయనే పంచతంత్రం సినిమా ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా హార్ట్ టచింగ్ ఎమోషన్స్‌తో ముందుకు సాగుతుంది.. ప్రతి కథలో మన చుట్టూ ఉన్న సమాజాన్ని అందులో వ్యక్తుల వ్యక్తిత్వాలను దర్శకుడు హర్ష ఎంతో అర్థవంతంగా ముందుకు తీసుకెళ్లినట్టు తెలుస్తోది.. ఇలాంటి ఫీల్‌గుడ్ యాంథాలజీని దర్శకుడు ఎలా ట్రీట్ చేశారనే ఎగ్జయిట్‌మెంట్ కూడ కలుగుతుంది..విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది.







# లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా 'నేనెవరు'

కౌశల్ క్రియేషన్స్ పతాకంపై భీమి నేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నేనెవరు.. యువ ప్రతిభాశాలి నిర్ణయ్ పల్నాటి దర్శకత్వంలో లవ్ అండ్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా ఈచిత్రంరూపొందుతోంది..

ఈచిత్రానికి పూనమ్ చంద్, కుమావత్, కిరణ్‌కుమార్ మోటూరి సహనిర్మాతలు. ప్రముఖ ఎడిటర్ దివంగత కోలా భాస్కర్ తనయుడు కోలా బాలకృష్ణ హీరోగా, సాక్షిచౌదరి హీరోయిన్‌గా నటిస్తు న్నారు. తనిష్క్ రాజన్, గీత్ షా,భాహుబలి ప్రభాకర్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తు న్నారు. రాధ గోపీ తనయుడు ఆర్‌జి సారధి ఈచిత్రం ద్వారా సంగీత దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రం డిసెంబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతోది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చిది.. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. లవ్, సస్పెన్స్ అండ్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందింది.. ఈచిత్రం కచ్చితంగా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి పంచుతుందని దర్శకుడు నిర్ణయ్ పల్నాటి తెలిపారు.. హీరో కోలా బాలకృష్ణ, దర్శకుడు నిర్ణయ్, సంగీత దర్శకుడు ఆర్‌జి సారధిలకుచాలా మంచి పేరు తెస్తుందని నిర్మాతలు భీమినేని శివప్రసాద్, తన్నీరు రాంబాబు పేర్కొన్నారు. ఈచిత్రంలోరాజా రవీంద్ర, దిల్ రమేష్, డిఎస్ రావు, తాగుబోతు రమేష్, వేణు, సుదర్శన్‌రెడ్డి, నీరజ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.



# మాస్ కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్: హీరో విష్ణు విశాల్

**హీరో విష్ణు విశాల్ హీరోగా చెల్ల అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా 'మట్టికుపస్తీ'.. ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్.. ఆర్‌టి టీమ్ వర్క్స్ , విష్ణువిశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరో విష్ణు విశాల్ మీడియాతో మాట్లాడారు.**



**'మట్టి కుస్తీ' గురించి చెప్పండి?**

మట్టి కుస్తీ భార్యభర్తల ప్రేమకథ.. భార్యభర్తల మధ్య జరిగే ఇగో కుస్తా కథలో కుస్తీ స్పోర్ట్స్ కూడ భాగంగా ఉంటుంది.. కేరళలో మట్టికుస్తీ అనే స్పోర్ట్ ఉంది. ఇందులో హీరోయిన్ కేరళ అమ్మాయి.. అలా ఈచిత్రానికి మట్టికుస్తా. అనే పేరుపెట్టాం.. పెళ్లి తర్వాత భార్యభర్తలకు కొన్ని అంచనాలు ఉంటాయి.. ఆ ంచాలను అందుకోలేనపుడు ఇగోలు మొదలవుతాయి.. మట్టికుస్తీ అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీఎంటర్‌టైనర్. స్పోర్ట్స్ కూడ లైట్ హార్టెడ్‌గా ఉంటుంది. సినిమాచాలా వినోదాత్మకంగా ఉంటుంది. మట్టికుస్తా నా కెరీర్‌లో మొదటి అవుట్ అండ్ అవుడ్ మాస్ కమర్షియల్ మసాలా ఫిల్మ్..

**స్పోర్ట్స్ 20 నిమిషాలే ఉంటుందా?**

ఇందులో చాలా సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఉంటాయి.. స్పోర్ట్స్ ఇరవై నిమిషాల కంటే ఎక్కువే ఉంటుంది.. ఇందులో నేను కబడ్డీ ప్లేయర్‌ని, కానీ కుస్తా ఆటకు వెళ్తాను.. అలా ఎందుకు వెళ్లాల్సి వచ్చిందో.. సినిమా చూసినపుడు ఇది చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది.. మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ బలంగా ఉంటాయి.. ట్రైలర్‌లో వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్లి చేయమని చెప్పారు.. కానీ రెండు అబద్ధాల ఆడి ఈ పెళ్లి చేశాం.. అని డైలాగ్ ఉంటుంది.. ఈ రెండు అబద్ధాలు మీకు సినిమా చూసినపుడు తెలుస్తాయి. ఈసినిమా ట్రైలర్ కట్ చేయటం నా కెరీర్‌లో పెద్ద సవాల్‌గా అన్పించింది.. సర్‌ప్రైజ్ రివీల్ చేయకుండా కంటెంట్‌ను చెప్పటం ఒక ఛాలెంజ్.. ఫస్ట్‌ఉలక్ నుంచి ట్రైలర్ విడుదల చేయటం వరకు చాలా జాగ్రత్తలు తీసుకున్నాం.. ఫస్ట్‌లుక్ చూస్తే ఇది స్పోర్ట్స్ మూవీ అన్పించింది.. తర్వాత ఒక్కొక్కటిగా రివీల్ చేస్తూ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచి థియేటర్‌లో చూడాలనే ఆసక్తిని కల్గించే ప్రయత్నంచేశాం..

**భార్య భర్తల నేపథ్యం అంటే హాస్యానికి కూడ అవకాశం ఉంటుంది కదా?**

మట్టికుస్తీలో కూడ చాలా కామెడీ ఉంది.. ఒక రిలేషన్‌షిప్‌లో ఉన్నపుడు కచ్చితంగా ఇగో ఉంటుంది.. అయితే ఇందులో ఆడ, మగ సమానమని చెప్పే సందేశం కూడ ఉంది.. అయితే దీన్ని ఒక సందేశంలా కాకుండా వినోదాత్మకంగా చెప్పాం.. మహిళా ప్రేక్షకులు కూడ ఈచిత్రాన్ని చాలా ఇష్టపడతారు..

**రవితేజ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

ఎఫ్ఐఆర్ సినిమాను తెలుగులో విడుదల చేసే సమయంలో ఒక ఫ్యామిలీ ఫ్రెండ్ ద్వారా రవితేజగారిని కలిశాను. నేను చేసే సినిమాలు రవితేజ గారికిచాలా నచ్చాయి.. ఎఫ్ఐఆర్ ట్రైలర్ ఆయనకు చాలా బాగా నచ్చింది. ఆసినిమాను ప్రజెంట్ చేశారు. ఆ సమయంలోనే తక్వాత ఏం చేస్తున్నావని అడిగారు. ఇపుడు ఈ లైన్ చెప్పాను.. అది వినగానే కచ్చితంగా విజయం సాదిస్తుందని ప్రొడ్యూస్ చేస్తా నని అన్నారు. అలా జర్నీ మొదలైంది.. రవితేజగారు నన్ను ఎంతో నమ్మారు.. 14ఏళ్లుగా తమిళ ఇండస్ట్రీలో ఉన్నాను.. ఏదైనా ఒక ప్రాజెక్టు గురించి ఎవరినైనా కలిస్తే నా బిజినెస్, మార్కెట్ గురించిమాట్లాడేవారు. కానీ రవితేజ గారు ఒక్క మీటింగ్‌లో నన్ను సంపూర్ణంగా నమ్మారు. ఆయన నమ్మకం నాకు ఎంతో కాన్ఫిడెన్స్ ఇచ్చింది.. ఆయనకి మనసులో ఎపుడూ ప్రత్యేకస్థానం ఉంటుంది.

**డ్రీమ్‌రోల్స్ ఏమైనా ఉన్నాయా?**

క్రికెటర్‌గా చేయాలని ఉంది.సూపర్‌హీరో పాత్ర చేయాలని ఉంది.

**ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీపై తమిళ ఇండస్ట్రీ దృష్టికోణం ఎలా ఉంది?**

ప్రతి ఇండస్ట్రీకి ఒ యూనిక్ నెస్ ఉంటుంది.. బాహుబలితో తెలుగు సినిమా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది.ఆర్ఆర్ ఆర్, పుష్ప, కేజీఎఫ్, కాంతారా, విక్రమ్, సిఎస్ 1 ఇలా అన్ని పరిశ్రమల నుంచి మంచి చిత్రాలు వస్తున్నాయి. ఇపుడు సౌత్‌లో గొప్ప వాతావరణం ఉంది. సౌత్ గురించి మాట్లాడుకోవటం చూస్తున్నాం.

**కొత్త సినిమాల గురించి?**

నా నిర్మాణంలో ఇంకా మూడు చిత్రాలు ఉన్నాయి. మోహన్‌దాస్ చిత్రం చిత్రీ కరణలోఉంది.. సత్య జ్యోతి దర్శకత్వంలో ఓ సినిమా ఉంటుంది. జనవరిలో మరోసినిమా ప్రకటన వస్తుంది. అంతే కాకుండా రజనీకాంత్‌గారి లాల్ సలాం చిత్రంలో నటిస్తున్నా.

# వరుస ప్రాజెక్టుల్లో యంగ్ హీరో



టాలీవుడ్ యంగ్ సెన్సేషన్ హీరో కిరణ్ అబ్బవరం ఇపుడు వరుస హిట్ చిత్రాలతో కెరీర్‌లో అడుగులు వేస్తున్నారు.. 2019లో 'రాజావారు రాణిగారు'తో ఎంట్రీ ఇచ్చిన ఈ హీరో ఆ సినిమా మంచి హిట్ అందుకోవటంతో యువతను ఆకట్టుకున్నారు. 2021లో కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఎస్‌ఆర్ కల్యాణ మండపం బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు రాబట్టుకుంది.కాగా ఈ ఏడాదిలో ప్రేమకథ. కమర్షియల్ సినిమా తర్వాత ఆయన కాన్సెప్ట్ బేస్డ్‌థ్రిల్లర్ సెబాస్టియన్ పిసి 524ను ప్రయత్నించారు. ఇందులో ఆయన నైట్ బ్లైండ్ పోలీసు పాత్రలో ఆకట్టుకున్నారు. ఆ తర్వాత సమ్మతమే, హిట్ అందుకుంది.. ఈచిత్రం మల్టీప్లెక్స్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది.. సెప్టెంబర్‌లో విడుదలైన నేను మీకు బాగా కావాల్సి నవాడిని విడుదలైంది. మైత్రీ మూవీ మేకర్స్, గీతా ఆర్ట్స్, ఏఎం రత్నం, ఏషియన్ సినిమాస్ వంటి బ్యానర్లలతో ఆయన లైనప్‌ను పరిశీలిస్తే తెలుస్తోంది.. 2023లో ఫుల్ బిజీగా వరుస ప్రాజెక్టులను లైన్‌లో పెట్టారాయన.. కాగా వినరో భాగ్యము విష్ణకథపై అందరి దృష్టి ఉంది. దీని తర్వాత మరో 2 సినిమాలు విడుదలకు సిద్ధమవుతున్నాయి..

# 'ఇంటింటి రామాయణం' టీజర్



ప్రముఖ తెలుగు ఓటిటి 'ఆహా'కు తోడుగా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ చేతులు కలిపింది. వీరి కాంబినేషన్‌లో రూపొందిన తెలుగు ఒరిజినల్ ఫిల్మ్ ఇంటింటి రామాయణం.. ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఆహాలో డిసెంబర్ 16 నుంచి స్ట్రీమింగ్‌కానుంది.. ఈ మూవీ టీజర్‌ను తాజాగా విడుదల చేశారు.. ప్రముఖ దర్శకుడు మారుతి ఈసినిమాకు షో రన్నర్‌గా వ్యవహరించారు. టీజర్ లాంచ్ సందర్భంగా మారుతి మాట్లాడారు.. ఆహాలో ఇంతకు ముందు త్రీ రోజెస్‌ను రూపొందించిన సంగతి తెలిసిందే అన్నారు. ఆ అనుభవంతో చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఇంటింటి రామాయణంను రూపొందించినట్టు తెలిపారు. ఈ కథ మీ హృదయానికి హత్తుకోవటమే కాకుండా, మీరు ప్రేమించిన వ్యక్తుల్లో గడిపిన మధుర క్షణాలను గుర్తుకుతెస్తుందన్నారు.. నేటి రోజుల్లో మన వ్యక్తిగత జీవితాల్లోని భావోద్వేగాలను ఎమోజీల రూపంలో వ్యక్తంచేస్తున్నామని, కానీ ఆహాలో రాబోతున్న ఈ ఇంటింటి రామాయణం సినిమాను వీక్షించేటపుడు మీ ఇంటి సభ్యులకు ఫోన్‌చేసి మాట్లాడతారన్నారు.. ఒకవేళ వారు ఇతర ప్రాంతాల్లో ఉంటే వెంటనే టికెట్ బుక్ చేసుకని వెళ్లి వారిని కలుసుకుకోవాలనే కోరిక కలుగుతుందన్నారు. అంత సరళంగా అందరికీ అర్థమయ్యేలా ఉండటమే ఈసినిమాకు ప్రధాన బలం అన్నారు.. మనం ఇది వరకు చూసిన గ్రామీణ మధ్యతరగతి జీవిత కథలను ప్రతిబింభించే సినిమాయే ఇంటింటి రామాయణం అన్నారు.. కరీంనగర్ నేపథ్యంలో సినిమా తెరకెక్కిందన్నారు. ఇప్పటికే ఆహా క్యాటలాగ్‌లో ఎన్నో విలువైన చిత్రాలున్నాయని, వాటి సరసన ఇంటింటి రామాయణం కూడ చేరనుందని అన్నారు. డిసెంబర్ 16నుంచి అందరూ వీక్షించవచ్చని అన్నారు.



# ఎవరో ఏదో అనుకుంటారని కూర్చోవద్దు..



**నలభయ్యో పడిలోకి అడుగు పెట్టగానే పెద్దరికం వచ్చేస్తుంది. ఏం చేయాలన్నా 'ఎవరేమనుకుంటారో' అని వెనకడుగు వేసేవారే ఎక్కువ. డాక్టర్ ఓగిరాల వెంకట ఇందిర మాత్రం అలా కాదు. యాభై దాటాక చదువులు మొదలు పెట్టారు. 58 ఏళ్ల వయసులో భరతనాట్యం నేర్చుకుని పోటీ పడుతూ ప్రదర్శనలు ఇస్తున్నారు. అభిరుచి ఉంటే చాలు.. సాధించడానికి వయసు అడ్డు కాదంటున్న ఆవిడ ప్రస్థానాన్ని తెలుసుకుందాం..**

పుట్టింది కృష్ణాజిల్లా, నందిగామ. మా నాన్న ఆదాయపన్ను అధికారిగా రాజమహేంద్ర వరంలో పనిచేశారు. దీంతో నా చదువంతా అక్కడ, కాకినాడల్లోనే. రంగరాయ మెడికల్ కాలేజ్‌లో వైద్యవిద్య పూర్తిచేసి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అక్కడ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందిస్తున్నా. చిన్నప్పుడు శాస్త్రీయ నృత్యం కొన్నాళ్లు నేర్చుకున్నా. కానీ చదువుకు ఇబ్బందని పక్కన పెట్టేశా. తర్వాత కొనసాగించే వీల్లేక పోయింది. కొన్నేళ్ల క్రితం నాకు ఆర్థరైటిస్‌తో నడకా కష్టమైంది. దీంతో ఫిజియోథెరపీ తప్పనిసరైంది. వ్యాయామం మనసుకీ ఆనందాన్నిస్తే మంచిదని భరతనాట్యం మీద దృష్టిపెట్టా. అప్పటికి నాకు 58 ఏళ్లు. గురువు పెదిరెడ్డ వరలక్ష్మి దగ్గర శిక్షణకు చేరా. కొద్దికాలంలోనే ప్రదర్శనలూ ప్రారంభించా. ఈ నాలుగేళ్లలో మన రెండు రాష్ట్రాల్లో 40కు పైగా ప్రదర్శనలూ ఇచ్చా.

**సమన్వయం తెలికే !...** ఇప్పుడు నాకు 62 ఏళ్లు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ సర్జన్ ఆర్ఎంఒగా చేస్తున్నా. ఉండేదేమో కోరుకొండ. రోజూ ఫలానా సమయానికే, ఇన్ని గంటలు సాధన.. ఇలా నిబంధనలు పెట్టుకోను. ఎప్పుడు ఖాళీ దొరికితే అప్పుడు సాధన చేస్తుంటా. శిక్షణనీ కొన సాగిస్తున్నా. ఎక్కడికి ప్రదర్శన కోసం వెళ్లినా మావారు లక్ష్మాజీరావు నావెంట ఉండాల్సిందే. ఆయనది రాజమండ్రి. బ్యాంకు మేనేజర్‌గా చేశారు. ఈ వయసులో భలే చేస్తు న్నారిని అందరూ పొగుడుతుంటారు. అందుకున్న పురస్కారాలూ ఎన్నో! జానపద నృత్యోత్సవంలో ఎక్స్‌లెన్స్ అవార్డు, హైదరాబాద్‌లో మహా నంది నాట్య ఉత్సవాల్లో శివనంది, తిరుపతి నృత్యోత్సవంలో నాట్య మంజరి పురస్కారాలు మాత్రం ప్రత్యేకం. ఒకసారి రాజమహేంద్రవరంలో 100 గంటల నిర్విరామ నృత్యోత్సవం నిర్వహించారు. దీనిలో డ్యాన్స్ ఆగకుండా ఒకరి తర్వాత ఒకరు అందుకుంటూ కొన సాగిస్తారు. అందులో నేనో అరగంట నృత్యం చేయడం మర్చిపోలేని అనుభూతి. అప్పటికి నాకు 59 ఏళ్లు !



**వెనకబడొద్దని ...** వయసు అంటూ వెనకడుగు వేస్తాం కానీ.. అదసలు అడ్డే కాదు. మా ఇద్దరు పిల్లలూ వైద్యులే! అమ్మాయి పుట్టాక నాకు మెడిసిన్‌లో సీటొచ్చింది. కోర్సు మధ్యలో బాబు పుట్టాడు. వీళ్లను చూసుకుంటూనే చదువుకున్నా. పిల్లలిద్దరి పెజలయ్యాక నేనూ మళ్లీ చదువు కొనసాగించా. 52 ఏళ్ల వయసులో ఎండి చేశా. 55 ఏళ్లకు ఎంబిఎ చదివా. మంచి గైనకాల జిస్ట్‌గా నాకు చుట్టుపక్కల పేరుంది. ఏదైనా కష్టమైన కేసులు వచ్చినప్పుడు దాని గురించి మా పిల్లలతోనూ చర్చిస్తుంటా. కాలంతో పరుగులు తీస్తున్న రోజులివి. వాళ్ల ఆధునిక ఆలోచనలకు తగ్గట్టుగా సాగాలంటే అందుకు తగ్గ పరిజ్ఞానం తప్పని సరి. పైగా అప్పటివరకూ వాళ్లకు నేనే మార్గదర్శి, వాళ్లతో సమానంగా సాగాలంటే నేనూ నేర్చుకుంటూనే ఉండాలి. వెనకబడిపోకూడదు అనిపించింది. అందుకోసమే ఎండి చేశా. గతంలో నేర్చుకున్నవన్నీ వైద్యాంశాలే! ఆసుపత్రి నిర్వహణ గురించి తెలుసుకోవాలనిపించి హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఎంబిఎ చేశా. భవిష్యత్తులో సొంత ఆసుపత్రి ప్రారంభించే ఆలోచనా ఉంది. కుటుంబ ప్రోత్సాహం వల్లే కోరుకున్నవన్నీ చేయగలుగుతున్నా. మా అమ్మకి 80 ఏళ్లు. నేను నర్తిస్తోంటే చాలా ఆనందిస్తుంది. ఒకే జీవితం మరి.. సాధించాలిగా ! మీరూ.. ఏదైనా చేయాలనిపిస్తే ధైర్యంగా చేసేయండి. ఎవరో ఏదో అనుకుంటారని కూర్చోవద్దు. ఎవరికైనా నేనిచ్చే సలహా ఇదే! ❑

# తక్షణ శక్తికి తాగేయండి !




**కాస్త అలసటగా అనిపించినా, తలనొప్పిగా ఉన్నా ఓ కాఫీ తాగేయాలనిపిస్తుంది కదూ! ఆరోగ్యం దృష్ట్యా వ్యాయామాన్ని తప్పనిసరి చేసుకుంటున్న అమ్మాయిలెందరో! ఆ తర్వాతే ఓపికంతా ఆవిరైపోయినట్టు అనిపిస్తుంది. అలా జరగొద్దంటే వ్యాయామానికి ముందు కాఫీ తాగేయాలట! అయితే దానికి కొన్నింటిని జోడించాలి.**

**కాఫీ షేక్..** బాగా పండిన అరటి పండును తీసుకొని దానిక ఇకప్పు పాలు, స్పూను చొప్పున కోకో పౌడర్, ఆల్మండ్ బటర్, కొన్ని చుక్కల వెనీలా ఎసెన్స్ కలిపి మిక్సీ పట్టేయండి. తీపి కావాలనుకుంటే బెల్లం లేదా తేనె కలపొచ్చు. దీన్నో పెద్ద గ్లాసు తీసుకోండి. దీని ద్వారా పొటాషియం, ఫైబర్, ప్రొటీన్‌తోపాటు కావాల్సిన శక్తి అందుతుంది. చక్కెరల స్థాయిల అదుపులో ఉండటమే కాక గుండె ఆరోగ్యానికీ మేలు చేస్తుంది.

**నెయ్యి, కొబ్బరినూనె..** చిక్కని లేదా కొవ్వులేని పాలతో కాఫీ చేసుకోవాలి. దానికి స్పూను చొప్పున కొబ్బరినూనె, నెయ్యి కలిపితే సరి. ఇది శక్తిస్థాయుల్ని పడిపోకుండా చేయడమే కాదు. ఆకలినీ అదుపులో ఉంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిల్నీ అదుపు చేయగలదు. అయితే వ్యాయామం తర్వాత పోషకాలతో కూడిన అల్పాహారాన్ని తీసుకోవడం మర్చిపోవద్దు.

**చాక్లెట్‌తో...** చల్లని బ్లాక్ కాఫీకి తేనె, డార్ , చాక్లెట్ కలిపి మిక్సీ పట్టేస్తే సరి. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. రక్తపోటును దరిచేరనీయవు. తక్షణ శక్తినీ ఇచ్చి చురుగ్గా ఉండేలానూ చేస్తాయి. డొపమైన్ విడుదలయ్యేలా చేసి, ఆనందంగానూ ఉంచుతాయి. ❑

# బాధ్యతలు నేర్పితేనే బరువు తగ్గేది..



**మహిళలే ఎక్కువగా మల్టీటాస్కింగ్ చేస్తుంటారు. ఇటు ఇంట్లో, అటు ఆఫీసులో.. అన్ని పనులూ తలకెతుతకుని చేసే క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలంటే ఈ చిట్కాలు పాటించండి.**

**ప్రణాళికలో..** రోజూ ఇంట్లో, ఆఫీసులో ఏ పనులు చేయాలో ముందు తెలిసి ఉంటుంది. వాటిని ఎలా పడితే అలా కాకుండా ప్రణాళికాబద్ధంగా ప్రాధాన్య క్రమంలో పూర్తి చేయండి. దీనివల్ల సమయం ఆదా అవుతుంది. ఒత్తిడి లేకుండా పనీ పూర్తవుతుంది.

**అన్నీ మీరే వద్దు...** ఇల్లాలిగా అన్ని పనులూ సక్రమంగా జరగాలని కోరుకోవడం సహజమే. కానీ, అన్నీ మీరే చేయాలనుకోవద్దు. ఇతర కుటుంబ సభ్యులకూ కొన్ని బాధ్యతలు అప్పగిచండి. ముఖ్యంగా ఎవరి వ్యక్తిగత పనులను వారే చేసుకునేలా చూసుకోండి. అప్పుడే వారికీ అలవాటవుతాయి. మీ పనీ సులవవుతుంది.

**విరామం తీసుకోండి..** పని ఒత్తిడి ఎక్కువగా ఉన్నా, అసహనం, కోపం, చిరాకు వంటివి వేధిస్తున్నా కొంత విరామం తీసుకోండి. సేద తీరండి. ఉల్లాసం కలిగించే ప్రదేశాలకు వెళ్లండి. స్నేహితుల అనుభవాలు తెలుసుకోండి. సామాజిక మాద్యమాల్లో ఉడే నెట్‌వర్క్‌ల్లో చేరి. తోటి వారితో అభిప్రాయాలు పంచుకోండి. ఇవన్నీ మీకు కొంత భారాన్ని తగ్గిస్తాయి. తిరిగి కొత్త ఆలోచనలతో మరింత పక్కా ప్రణాళికలతో పనులు చేపట్టండి. అప్పుడే ఒత్తిడి తగ్గుతుంది. ❑

# పిల్లలకూ కావాలి వ్యాయామం !



**ఈ రోజుల్లో పిల్లలు జంక్‌ఫుడ్ తీసుకోవడం ఎక్కువైంది. శారీరక శ్రమ తక్కువైంది. ఫలితంగానే ఊబకాయం. ఇది ఆత్మన్యూ నతతో పాటు అనారోగ్య సమస్యలకూ మూలం కావొచ్చు. అందుకే క్రమం తప్పక వ్యాయామం చేయాలంటున్నారు నిపుణులు.**

- తీసుకున్న ఆహారానికి తగ్గ శ్రమ శరీరానికి ఉండాలి. అందుకే పిల్లల్ని రోజూ ఓ గంట కచ్చితంగా ఆడుకోనివ్వండి. ఉదయమో సాయంత్రమో ఓ గంట ఈత, తాడాట, వాలీబాల్, బాస్కెట్‌బాల్, దాగుడు మూతలు ఇలా ఒకటేమిటి ఒళ్లు అలిసేలా ఏది ఎంచుకున్నా అది చక్కని వ్యాయామమే.
- వ్యాయామం అనగానే బరువు లెత్తడమో, పరుగులు తీయడమో మాత్రమే కాదు. పిల్లలు ఎక్కువ సేపు కూర్చునే ఉండకుండా చూడండి. చిన్నారులు కాసేపు ఆడుకుంటాము అనగానే కొందరు వారి వెనకాలే పడుతూ.. పడిపోతావు, ఎగరకూ, దూకకూ అని ఆంక్షలు పెడుతుంటారు. అలా చేయొద్దు. వారిని స్వేచ్ఛగా చెమటలు పట్టే వరకూ ఆడనివ్వండి. అలానే రోజూ స్కూలు నుంచి వచ్చాక ఓ అరగంట సైకిల్ తొక్కమనండి. తాడాట ఆడించండి. ఇవన్నీ ఒత్తిడినీ తగ్గిస్తాయి. శరీరానికి వ్యాయామాన్ని అందిస్తాయి.
- పెద్దలకే కాదు.. పిల్లలకోసమూ ఇప్పుడు జిమ్‌లు వచ్చేశాయి. ఆసక్తి ఉంటే వాటిలో చేర్పొచ్చు. అలాకాక ఇంట్లోనే కసరత్తులు చేయిస్తాం అంటారా? వారి కోసం ఇండోర్ జిమ్ సెట్స్ వచ్చాయి. జిమ్నాస్టిక్ రింగ్, క్లైంబ్ లేడర్ వంటివెన్నో ఇందులో ఉన్నాయి వాటితో సరదాగానే శారీరక శ్రమ చేయించొచ్చు. సులువుగా బరువు తగ్గుతారు. అయితే, వీటితో పాటు.. ఆహార ప్రణాళిక కూడా పక్కాగా ఉండేలా చూసుకోండి. సమతులాహారం అందించాలి. అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉంటారు. ❑



# ఈ క్యాండిల్స్‌తో ఆహ్లాదం.. ఆరోగ్యం..

**మనసుని ఆహ్లాద పరిచే సువాసనలతో, చూడచక్కని ఆకృతుల్లో ఆకట్టుకుంటాయి సుగంధ కొవ్వొత్తులు (సెంటెడ్ క్యాండిల్స్), వీటి ఉంచి వచ్చే పరిమళాలు ఆరోగ్య ప్రయోజనాల్నీ అందిస్తాయట. మరి అవేంటో చూద్దామా.**

**లావెండర్ క్యాండిల్..** ఇది చక్కని సూసన మాత్రమే అందిస్తుందని అనుకుంటాం. కానీ ఈ కొవ్వొత్తుల నుంచి వచ్చే లావెండర్ పరిమళం ఒత్తిడి, కుంగుబాటు, అలసట, తలనొప్పి నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తుంది. నిద్రలేమితో బాధపడే వారికి ఇది చక్కని పరిష్కారం చూపుతుందంటారు నిపుణులు. ఇందుకోసం దీన్ని వెలిగించి పడకగదిలో పెట్టుకుంటే చాలు.



**దాల్చిన చెక్క క్యాండిల్...** దాల్చిన చెక్క క్యాండిల్ నుంచి వచ్చే ఘాటైన తియ్యనైన వాస గదిని సువాసభరితం చేస్తుంది. మనసు ఉల్లాసంగా ఉండడంతో పాటు ఏకాగ్రత కూడా పెరుగుతుంది. దాల్చిన చెక్క వికారానికి చక్కని పరిష్కారం దీన్ని పనిచేసే ప్రదేశంలో వెలిగిస్తే ఒత్తిడి అదుపులో ఉంటుంది.



**పుదీనా క్యాండిల్...** ఈ కొవ్వొత్తుల్ని గదిలో అక్కడక్కడా పెట్టడం వల్ల మెదడు పనితీరు చురుగ్గా ఉంటుంది. పిల్లలు చదువకునే చోట ఉంచితే మంచిది.




**మల్లె క్యాండిల్...** దీన్నుంచి వచ్చే సువాసన భావోద్వేగాలను అదుపులో ఉంచి, ఒత్తిడిని తగ్గిస్తుంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల్ని అదుపు చేయడంలోనూ ఈ కొవ్వొత్తి ఎంతో మేలు చేస్తుంది.



**గులాబీ క్యాండిల్...** నిద్రలేమి సమస్యతో బాధపడేవారు ఈ గులాబీ సూసనల కొవ్వొత్తుల్ని వెలిగిస్తే మనసు ఆహ్లాదంగా ఉంటుంది. తలనొప్పి అదుపులోకి వస్తుంది. ❑



# ముక్కుపై బ్లాక్ హెడ్స్..



**ముఖ సౌంద ర్యాన్ని దెబ్బతీసే సమస్యల్లో బ్లాక్ హెడ్స్ ఒకటి. ఇవి ఎక్కువగా ముక్కు మీద కనిపిస్తూ ఉంటాయి. మళ్లీ మళ్లీ వస్తూ ఆందోళన కలిగిస్తాయి. అయితే ఇంట్లో ఉండే వస్తువులతో సహజ సిద్ధంగా వీటిని తొలగించుకోవచ్చు. ఎలాగంటే**

- చిటికెడు పసుపును పచ్చి పాలలో కలిపి, ముఖానికి రాసుకోండి. కాసేపటి తరువాత కడిగెయ్యండి.
- ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడాను రెండు టేబుల్ స్పూన్ల నీటితో కలపండి. ఆ మిశ్రమాన్ని బ్లాక్ హెడ్స్ ఉన్న చోట పూయం డి. పదిహేను నుంచి ఇరవై నిమిషాల తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేసుకోండి.
- కోడిగుడ్డు లోని తెల్ల సొనను ఒక టేబుల్ స్పూన్ తేనెలో కలపండి. దాన్ని ముఖా నికి రాసుకోండి. పూర్తిగా ఎంపిన తరువాత నీటితో కడగండి.
- ఒక టేబుల్ స్పూన్ గ్రీన్ టీ ఆకులను నీటితో కలిపి చిక్కటి ముద్దలా చెయ్యండి. దాన్ని బ్లాక్ హెడ్స్ ఉన్న ప్రదేశంలో పూసి, ఇరవై నిమిషాలు అలాగే ఉం చండి అనంతరం గోరు వచ్చెని నీటితో ముఖం కడుక్కోండి. ఇలా కొన్ని రోజులు చేస్తే బ్లాక్ హెడ్స్‌ను పూర్తిగా తొలగించు కోడమే కాదు, మళ్లీ రాకుండా నివారించుకోవచ్చు. ❑

# మినపప్పు నేతి గారెలు



**కావలసినవి:**
మినపప్పు-4 కప్పులు, పచ్చిమిర్చి-10, పచ్చికొబ్బరి తురుము-ఒక టీస్పూను, అల్లం ముద్ద- 5 టీస్పున్లు, నెయ్యి-తగినంత, దాల్చినచెక్క-రెండు, లవంగాలు-2, ఉప్పు-తగినంత, నల్ల మిరియాలు- ఒకటీస్పూను, జీలకర్ర: ఒక టేబుల్ స్పూను.

**తయారు చేయువిధానం :**
- ముందుగా మినపప్పును మూడు గంటలపాటు నీళ్లలో నానపెట్టాక, మిక్సీలో వేసి మెత్తగా చేయాలి
- మిక్సీలో నూనె మినహా మిగతా పదార్థాలన్నీ జతచేసి మెత్తగా చేసి, రుబ్బుకున్న మినప్పిండిలో వేసి బాగా కలపాలి. - స్టౌ వెలిగించి పాన్ పెట్టి తగినంత నెయ్యివేసి కాచాలి.
- గారెలు వేసే ముందు ఉప్పు జతచేయాలి
- పిండిని కొద్దికొద్దిగా తీసుకుంటూ, ప్లాస్టిక్ పేపర్‌పై గారెలుగా ఒత్తి, కాగిన నేతిలో వేసి బంగారు వర్ణం వచ్చేంతవరకు వేయించి, పేపర్ మీదకు తీసుకోవాలి. (అల్లం చట్నీతో తింటే రుచిగా ఉండమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మంచిది). ❑

## చెలి చిట్కా



జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది. ❑


# శివోహం

ఆధ్యాత్మికం

శివం అంటే శుభం అని అర్థం. శివుడు అంటే శుభాన్ని కలిగించేవాడు. శుభం అంటే సుఖం. శంకరుడు అంటే సుఖాన్ని కలిగించేవాడు. పాలసముద్రం నుంచి హాలాహలం ఆవిర్భవించినప్పుడు లోకాలన్నీ భయకంపితాలై హాహాకారాలు చేస్తుంటే శివుడు ఆ ఘోర విషాన్ని అరచేతిలోకి తీసుకొని ఆనందంగా తాగాడు. తనకు వెలుపల ఉన్న లోకాలకు, తనకు లోపల ఉన్న లోకాలకు ఇబ్బంది కలగకుండా దాన్ని తన కంఠ ప్రదేశంలో నిలుపుకొన్నాడు. ఇతరుల ఇబ్బందిని తొలగించడం మన పని అయినట్లయితే. మనం ఆ పనిని చేసి తీరవలసిందే. వారికి వచ్చిన ఇబ్బందిని తీర్చవలసిందే ఇదీ శివతత్వం!

శివుడు అభిషేక ప్రియుడు. భక్తిప్రపత్తులతో ఒక్క ఉద్ధరిణెడు నీళ్ల తీసుకొని 'హరహర మహాదేవ'! అంటూ శివలింగం మీద పోస్తే చాలు. ఒక్క మారేడు దళాన్ని తీసుకొని 'ఓం నమశ్శివాయ'! అంటూ శివలింగం మీద ఉంచితే చాలు-శివుడు పొంగిపోతాడు. అతగాడి కోరికలనన్నింటినీ తీరుస్తాడు. మనవద్దకు వచ్చిన వ్యక్తి ఎంత విలువైన వస్తువులను తెచ్చాడనేది కాదు. ఎంత ఆప్యాయతతో తెచ్చాడనేది ప్రధానం. మనం చూడవలసింది అర్థాన్ని కాదు. ఆత్మీయతనే. ఇదీ శివతత్వం!

శివుడు రుద్రుడు. అపరిమితమైన అగ్రహం కలవాడు. అదే శివుడు పరమ శాంతమూర్తి కూడా! శివుడి పాలనేత్రంలో భయంకరమైన అగ్ని ఉన్నది. తలమీద చల్లని వెన్నెలను కురిపించే చంద్రుడున్నాడు. మన్మథుడు తన మీద బాణంవేసిన సమయం లో శివుడు కాలాగ్ని రుద్రుడ య్యాడు. తన మూడో కంటిమంటతో అతణ్ని భస్మీపటలం చేశాడు. మన్మథుడి భార్య రతి దీనంగా ప్రార్థించగానే చల్లబడ్డాడు. ఆమెకు పతిభిక్ష పెట్టారు. కోపమనేది మనిషికి చాలా సహజ మైన లక్షణం.



దీర్ఘక్రోధం పనికిరాదు. ఇరుగుపొరుకు నష్టాన్ని కలిగించే క్రోధం అసలు పనికిరాదు. పశ్చాత్తాపం చెందినవారిని క్షమించే గుణం ఉండాలి. ఇదీ శివతత్వం. ❑






# రెండో వన్డేపైనే టీమిండియా ఫోకస్

## నేడు హామిల్టన్‌లో భారత్ వర్సెస్ కివీస్

**హామిల్టన్:** న్యూజిలాండ్‌తో భారత్ తలపడే రెండో వన్డే మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఆక్లాండ్ వేదికలో తొలిమ్యాచ్‌లో ఏడు వికెట్ల తేడాతో ఓడిన భారత్ రెండో వన్డేపై కన్నేసింది. సిరీస్‌లో నిలవాలంటే గబ్బర్‌సేన ఈమ్యాచ్ గెలవాలి. అలాగే కివీస్‌జట్టుకూడా తొలిమ్యాచ్ విజయంతో మంచి జోరుమీదుంది. రెండోమ్యాచ్‌గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసంచేసుకోవాలని చూస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం గండం పొంచి ఉంది. ఇపుడు రెండో వన్డే ఆదివారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కానున్నది. దీనితో హామిల్టన్‌లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. మైదానంలో హైటెక్‌డ్రైనేజి వ్యవస్థ ఉంది. ఉష్ణోగ్రతలు 16 డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతుండగా గంటకు 17 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. హామిల్టన్ సెడెన్‌పార్క్ పిచ్ బ్యాటింగ్‌కు సానుకూలంగా ఉంటుంది. ఈ గ్రౌండ్ బ్యాటర్లకు మంచిదే. ఇక్కడ సగటు స్కోరు 240గానే ఉంది. ఇటీవలే నెదర్లాండ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో కివీస్ 333 పరుగుల భారీస్కోరు చేసింది. మైదానం బౌండరీలు చిన్నగా ఉండటం బ్యాటర్లకు కలిసొస్తుంది. 2020 నుంచి మూడు వన్డేలుజరిగాయి. వీటిలో రెండుసార్లు 330కిపైగా స్కోరుచేసారు. ఒకసారి టీమిండియా 347 పరుగులుచేసింది.

భారత్‌పరంగా తుదిజట్టులో శిఖర్‌ధావన్, శుభ్‌మన్‌గిల్, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్‌యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్, సంజూశాంసన్, వాషింగ్టన్‌సుందర్, శార్దూల్‌ఠాకూర్, దీపక్‌చాహర్, ఉమ్రాన్ మాలిక్, అర్ష్‌దీప్‌సింగ్, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు. న్యూజిలాండ్ జట్టులో ఫిన్ అలెన్ దేవాన్ కాన్వే, కేన్ విలియమ్సన్; టామ్ లాథమ్, డారిల్‌మిచెల్, గ్లెన్‌ఫిలిప్స్, జేమ్స్‌నీషమ్, మిచెల్ వాంట్నర్, టిమ్‌సౌథీ, మ్యాట్‌హెన్రీ, లాకీ ఫెర్గుసన్‌లు ఉన్నారు.



# భార్య గెలుపుకోసం రంగంలోకి జడేజా

**అహ్మదాబాద్:** గాయంతో భారత జట్టుకు దూరం అయినా స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్రజడేజా తన భార్య గెలుపు బాధ్యతలు భుజానకెత్తుకున్నాడు. గుజరాత్ అసెంబ్లీకి జడేజా భార్య రివాబా జడేజా బిజెపి అభ్యర్థిగా జామ్‌నగర్ నార్త్ నియోజకవర్గంనుంచి పోటీలో ఉంది. ఆమెకు మద్దతుగా ఇపుడు జడేజా నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారంచేస్తున్నాడు. జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో జడేజా శనివారం తన సతీమణితోకలిసి ప్రచారంలో పాల్గొన్నాడు. ఆరుర్యాలీల్లో బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరాడు. అయితే జడేజా సోదరి నైనా కాంగ్రెస్ తరపున పోటీచేస్తోంది.



వదినామరదళ్లపోటీ జామ్‌నగర్ నార్త్‌నియోజకవర్గంలో మరింత ఎన్నికల వేడిని పెంచింది. ఎన్నికల ప్రచారంలో చిన్నపిల్లలను వాడుతోందని వదిన రివాబాజడేజాపై నైనా విమర్శలు చేస్తోంది. కాంగ్రెస్‌తరపున నైనా పార్టీ టికెట్ ఆశించినా కాంగ్రెస్ హైకమాండ్‌మాత్రం బిపిందర్‌సింహ్ జడేజావైపే మొగ్గుచూపించారు. ఆయన గెలుపుకోసం నైనా తీవ్రంగా కృషిచేస్తోంది. రివాబా జడేజా రాజకీయ మూలాలున్న మహిళే. కాంగ్రెస్‌కు చెందిన హరిసింగ్ సోలంకి మేనకోడలు. 2016లో రవీంద్రజడేజాను పెళ్లాడింది. 2019 లోక్‌సభ ఎన్నికలకుముందు బిజెపిలోచేరింది. ఆమె ఆస్తుల విలువ రూ.97 కోట్లుగా వెల్లడించింది. ఇపుడు ఈమె గెలుపు జడేజాకు సైతం ప్రతిష్టాత్మకంగామారడంతో ఎన్నికల ప్రచారంలోముమ్మరంగా పాల్గొంటున్నాడు.



# ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్సీ రేసులో ముగ్గురు!

**ముంబయి:** ఐపిఎల్ 2023 సీజన్‌కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌కు కొత్త కెప్టెన్ ఎవరవుతారన్నది ఇప్పటినుంచే అంచనాలు జోరందుకున్నాయి. వచ్చేనెల 23వ తేదీ మినీవేలం జరగనున్న తరుణంలో ముందుగానే కెప్టెన్సీపై ఆలోచనలు అవివేకమే అయినా సోషల్‌మీడియాలో కెప్టెన్సీపై జోరుగా కథనాలు వెల్లడవుతున్నాయి. దక్షిణాఫ్రికా ప్లేయర్ ఎయిడెడ్‌మార్‌క్రమ్, భువనేశ్వర్‌కుమార్, రాహుల్ త్రిపాఠిల పేర్లు ఎక్కువ వినిపిస్తున్నాయి. వీరిలో మార్క్‌రమ్‌పేరుపైనే ఎక్కువ ప్రచారం జరుగుతోంది.

గడచిన కొంతకాలంగా నిలకడగా ఆడుతున్న మార్‌క్రమ్‌అయితే జట్టుకు విజయాలు తీసుకురాగలడన్న అంచనాలతో ఆరెంజ్ ఆర్మీ మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఇంగ్లండ్‌ప్లేయర్ బెన్‌స్టోక్స్ పేరుకూడా విస్తృతంగా వినవస్తోంది. ఆతడిని వేలంలో కొనుగోలుచేస్తే సన్‌రైజర్స్ కెప్టెన్సీ ఆతడికే మేనేజ్‌మెంట్ అప్పగిస్తుందని సమాచారం.

# ఫుట్‌బాల్ నయాహీరో రిచర్లిసన్!

**దోహా:** బ్రెజిల్ ఫార్వార్డ్‌ప్లేయర్ రిచర్లిసన్‌పేరు ఇపుడు ప్రపంచం మొత్తంమారుమోగుతోంది. ఇక్క ఖతర్నాక్ బైసికల్ కిక్‌తో ఆయువ ప్లేయర్ అందరి కళ్లలోపడ్డాడు. ఫుట్‌బాల్‌లో ఎబిసిడికూడా తెలియనివాళ్లుకూడా ఆతడిగురించే మాట్లాడుతున్నాడు. స్టార్‌ప్లేయర్ నెయ్‌మార్ గాయంతో జట్టుకు దూరం కావడంతో బ్రెజిల్ జట్టులోకి వచ్చిన రిచర్లిసన్ తొమ్మిదినిమిషాల వ్యవధిలోనే రెండు గోల్స్‌కొట్టి ఫుట్‌బాల్ నయాహీరోగా అవతరించాడు. ఈ రెండు గోల్స్‌లో ఆతడు కొట్టిన బౌసికల్ కిక్ అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ ఒక్కగోల్‌తో రిచర్లిసన్ ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో లియోనల్‌మెస్సీ, నెయ్‌మార్ సరసన చేరిపోయాడు. రిచర్లిసన్ కుటుంబం గురించి ఆరాతీస్తున్నారు. బ్రెజిల్‌లోని నోవా వెనిసియా స్లమ్‌లో పుట్టిన ఆతడికి అన్నీ కష్టాలే. తండ్రి దినసరికూలీ, తల్లి చిన్న పనులుచేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటోంది. స్నేహితుల్లో ఎక్కువమంది స్మగ్లర్లు. రిచర్లిసన్‌మాత్రం తల్లికి సాయం చేసేందుకు ఐస్‌క్రీమ్‌లు చాక్లెట్లు అమ్మి, కార్లుకూడా కడిగేవాడు. తండ్రి ప్రోత్సాహంతో రిచర్లిసన్ ఫుట్‌బాల్‌వైపు వచ్చాడు. ఆతడి ఆటతీరుచూసిన ఓ వ్యాపారవేత్త మెనిరో క్లబ్‌లోచేర్పించాడు. ఆతడిని 60 మిలియన్‌పౌండ్లువెచ్చించి టొటోన్‌హామ్ దక్కించుకుంది. బ్రెజిల్ తరపున ఇప్పటివరకూ 39 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 19 గోల్స్ కొట్టాడు.





# ట్యునీషియాపై ఆస్ట్రేలియా గెలుపు

**దోహా:** ఫిఫా ఫుట్‌బాల్‌ప్రపంచకప్‌లో సంచలనప్రదర్శనలు రికార్డవుతున్నాయి. అర్జంటీనాపై సౌదీ అరేబియా గెలుపు, జర్మనీపై జపాన్‌జట్లు గెలిచి సంచలనం సృష్టించాయి. ఆస్ట్రేలియా ఫుట్‌బాల్‌జట్టుకూడా శనివారం తనకంటే బలమైన జట్టు ట్యునీషియాపై విజయం సాధించింది. గ్రూప్డఇలోభాగంగాజరిగిన ఈమ్యాచ్‌లో ఆస్ట్రేలియా 1:0గోల్ తేడాతో ట్యునీషియాపై నెగ్గింది. గ్రూప్‌డిలో జరిగిన తొలిపోరులో ఆస్ట్రేలియా ఫ్రాన్స్ చేతిలో ఓడింది. అయితే తాజా గెలుపుతోగ్రూప్‌డిలో ఆస్ట్రేలియా మూడు పాయింట్లతో రెండోస్థానానికి పెరిగింది. ఆట ఆరంభంలో ఆస్ట్రేలియా ప్లేయర్లు దూకుడు ప్రదర్శించారు. ఫ్రాన్స్‌పై ఆరంభంలోనే గోల్‌చేసినట్లే ఇక్కడ కూడా గోల్‌సాధించారు. 23వ నిమిషంలో లెఫ్ట్‌ఫ్లాంక్‌నుంచి గూడ్‌విన్ ఇచ్చినపాస్‌ను హెడర్‌తో గోల్‌పోస్టులోకి పంపిన మిచెల్‌డ్యూక్ ఆసీస్‌కు ఆధిక్యం తెచ్చాడు. తర్వాత ఇరుజట్లుకూడా గోల్‌కోసం పలుమార్లు ప్రయత్నించాయి. దాంతో తొలి అర్ధభాగం 1:0తో ముగిసింది. రెండో అర్ధభాగంలో ట్యునీషియా దూకుడు చూపించింది. పదేపదే ఆస్ట్రేలియా డీబాక్స్‌లోకి చొచ్చుకువచ్చి గోల్‌కోసం ప్రయత్నించింది. ఆసీస్ దుర్భేధ్యమైన డిఫెన్స్ ట్యునీషియా గోల్‌చేసే ఛాన్స్‌లన్నీ అడ్డుకుంది. చివరిపదినిమిషాల్లో అయితే ట్యునీషియా అటాకింగ్ ఆటతో కొనసాగింది. అదేసమయంలో ఆసీస్ పూర్తి డిఫెన్స్‌కేమొగ్గుచూపించింది. ట్యునీషియాకు కొన్నిసార్లు గోల్‌చేసే ఛాన్స్ వచ్చినా ఆసీస్ గోల్‌కీపర్ వాటిని అడ్డుకున్నాడు. రాత్రి మరో మూడు మ్యాచ్‌లున్నాయి. గ్రూప్‌సిలో పోలండ్‌తో సౌదీ అరేబియా, గ్రూప్‌డి మ్యాచ్‌లో డెన్మార్క్‌తో ఫ్రాన్స్, అర్ధరాత్రి మ్యాచ్‌లో అర్జంటీనాతో మెక్సికోజట్లు తలపడనున్నాయి.

# పేటిఎం దరఖాస్తు తిరస్కరించిన ఆర్‌బిఐ

**ముంబై, నవంబరు 26:** చెల్లింపు అగ్రిగేటర్‌గా పనిచేయడానికి లైసెన్స్ కోసం పేటిఎం పేమెంట్స్ సర్వీసెస్ (పిపిఎస్ఎల్)దరఖాస్తును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తిరస్కరించింది. పిపిఎస్ఎల్ తన పిఎ దరఖాస్తును 120 రోజులలోపు తిరిగి సమర్పించవలసి ఉంటుందని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. ఇన్వెస్ట్‌మెంట్ కోసం అవసరమైన ఆమోదం పొందడం అవసరం ఆర్‌బిఐ తన లేఖలో చేయలేదని కంపెనీ పేర్కొంది. దీనిపై పేటిఎం స్పందించింది. అవసరమైన అనుమతులను సకాలంలో స్వీకరించి, దరఖాస్తును మళ్లీ సమర్పించగలమని మేము ఆశిస్తున్నామని కంపెనీ తెలిపింది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, కంపెనీకి 100 మిలియన్ కెవైసి కస్టమర్లు ఉన్నారు. ఇది ప్రతి నెలా 0.4మిలియన్ల వినియోగదారులను యాడ్ చేసుకుంటుంది. మేము 8 మిలియన్‌లకు పైగా ఫాస్ట్‌ట్యాగ్ యూనిట్‌లను జారీచేసిన అతిపెద్ద ఫాస్ట్‌ట్యాగ్ జారీదారుగా కూడా ఉన్నామని వెబ్‌సైట్ పేర్కొంది. చెల్లింపు అగ్రిగేటర్ కస్టమర్ల నుంచి చెల్లింపు సాధనాలకు ఆమోదించడం ద్వారా వ్యాపారులు, ఇ-కామర్స్ సైట్‌లకు చెల్లింపు సేవలను అందిస్తుంది. ఇందులో భాగంగా కస్టమర్ల నుంచి వచ్చిన నిధులను పూల్ చేసి, నిర్ణీత సమయం తర్వాత వ్యాపారులకు బదలీ చేస్తారు. నగదు, చెక్కుల లావాదేవీలు, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ టచ్ పాయింట్‌ల వంటి ఏకీకృత చెల్లింపు ఎంపికలను సులభతరం చేయడంతో పాటు, వ్యాపారులకు నేరుగా బ్యాంకుతో ఖాతాలను సెటప్ చేయాల్సిన అవసరం లేకుండా బ్యాంకు బదలీలను అనుమతించడం వంటి సేవలలో ఉన్నాయి.



# సెకనుకు వెయ్యి డాలర్లు ఈ కంపెనీల రాబడులు!

**వాషింగ్టన్, నవంబరు 26:** ప్రపంచ పెద్దన్నగా కొనసాగుతున్న అమెరికాలో కంపెనీల ఆదాయం కూడా అదే స్థాయిలో ఉంది. ధనికుల సంపాదన, సామాన్యుల ఆదాయాల మధ్య వ్యత్యాసం చూస్తే ఔరా అనిపిస్తుంది. పెద్ద కంపెనీలు సెకనుకు ఎంతో సంపాదిస్తాయో తెలిస్తే నోరెళ్ల పెడతాం. అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ ఆర్థిక సాంకేతిక సంస్థ టిపాల్టీ అమెరికా కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఆపిల్, గూగుల్ ప్రతి సెకనుకు దాదాపు వెయ్యి డాలర్లు సంపాదిస్తున్నాయి. అంటే రోజుకు సుమారు 100 మిలియన్ డాలర్లకుపైగా సంపాదిస్తున్నాయి. ఇదే సమయంలో సగటు అమెరికన్ కార్మికుడు తన జీవితకాలంలో 1.7 మిలియన్ డాలర్లు సంపాదిస్తున్నట్లు అధ్యయనం వెల్లడించింది. ఐఫోన్ మేకర్ ఆపిల్ ప్రతి సెకనుకు సుమారు 1,820 డాలర్లను ఆర్జిస్తోంది. భారత్ కరెన్సీ ప్రకారం దాదాపు రూ.1.58 లక్షలు. ఈ లెక్కన కంపెనీ రోజుకు 15.7 మిలియన్ డాలర్లు అంటే రూ.1,282 కోట్ల లాభాన్ని సాదిస్తూ మొదటి స్థానంలో నిలిచింది. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ రెండో స్థానంలో ఉంది. ఈ కంపెనీ సెకనుకు 1,404 డాలర్లు అంటే రూ.1.14 లక్షల రూపాయలు సంపాదింస్తుంది. ఇక మూడవ స్థానంలో భారతీయుడు సుందర్ పిచాయ్ నేతృత్వంలో నడుస్తున్న గూగుల్ 1చ277 డాలర్లను సంపాదిస్తోంది. దీని తర్వాత స్థానంలో ఉన్న ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా సెకనుకు 924 డాలర్లను సాధిస్తోంది. ఈ జాబితాలో టాప్-10 స్థానాల్లో ఒక్క భారతీయ కంపెనీ కూడా లేదు. అయితే ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ సెకనుకు 213. 60 డాలర్లను ఆర్జిస్తూ 40వ స్థానంలో నిలిచింది. 72వ స్థానంలో టాటాలకు చెందిన టిసిఎస్, 93వ స్థానంలో దేశీయ ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు నిలవడం విశేషం.

# వాణిజ్యం

**వాషింగ్టన్, నవంబరు 26:** ఈ మధ్యకాలంలో ఎలాన్ మస్క్ ఏదో ఒక విధంగా రోజూ వార్తల్లో నిలుస్తున్నారు. నా రూటే సెపరేటు అన్నట్లు ఆయన వ్యవహరిస్తున్నారు. ఒకరిని అనుకరించకుండా, తనదైన బాటలో ఆయన అడుగులు వేస్తుంటారు.

## ట్విట్టర్ యాప్ తొలగిస్తే ఆలోచిస్తా: ఎలాన్‌మస్క్

అందుకే ప్రపంచ మేధావుల్లో ఒకడిగా ఆయనకు గుర్తింపు కూడా ఉంది. ఇటీవలే రూ.3.6 లక్షల కోట్లకు ట్విట్టర్‌ను కొనుగోలుచేసిన మస్క్ దాన్ని రైట్ ట్రాక్‌లో పెట్టే పనిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ట్విట్టర్‌లపై ఓ యూజర్ ఆసక్తికరమైన ప్రశ్న సంధించగా, మస్క్ అదే విధంగా బదులిచ్చారు. గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ స్టోర్ నుంచి ట్విట్టర్ యాప్‌ను తొలగిస్తే ఏం చేస్తారు అని ఒక కస్టమర్ నుంచి మస్క్‌కు ప్రశ్న ఎదురైంది. కొత్త ఫోన్‌ను మార్కెట్ పరిచయం చేస్తారా అని అడిగారు. అలా జరగదని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. కానీ మరో ఇతరచాయిస్ లేనప్పుడు నేను ప్రత్యామ్నాయ ఫోన్‌ను తీసుకొస్తాను అని మస్క్ సమాధానమిచ్చారు. దీనికి నథింగ్ కంపెనీ వ్యవస్థాపకుడు కార్ల్ పీ స్పందించారు. మస్క్ తదుపరి ఏంచేస్తారో చూడాలన్న ఆసక్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. గూగుల్, ఆపిల్ తమ యాప్ స్టోర్లలో లాంచ్ చేసే యాప్ డెవలపర్లనుంచి లోగడ 30శాతం కమీషన్ తీసుకునేవి, తర్వాత 15శాతానికి తగ్గించాయి. దీన్ని ఎలాన్‌మస్క్ గతంలో విమర్శించారు.




# స్థిరంగా బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 26:** బులియన్ మార్కెట్లో శనివారం స్థిరత్వం కనిపించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్, గోల్డ్ ఫ్యూచర్ ట్రేడింగ్స్‌లో 22 క్యారెట్లు, 24 క్యారెట్ల బంగారం ధరలో పెద్దగా మార్పులేవీ చోటు చేసుకోలేదు. చెన్నైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.48,850గా నమోదవగా, 24 క్యారెట్ల ధర రూ.53,290గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, ఢిల్లీలో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640గా నమోదైంది. తిరువనంతపురంలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640ల మేర పలుకుతోంది. పుణెలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640, వడోదరలో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700, అహ్మదాబాద్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,300, 24 క్యారెట్ల ధర రూ.52,700లుగా నమోదయ్యాయి. జైపూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,400, 24 క్యారెట్ల ధర రూ.52,800, విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర రూ.52,640 మేర నమోదైంది. పాట్నాలో 22 క్యారెట్ల ధర రూ.48,280, 24 క్యారెట్ల ధర రూ.52,670, నాగ్‌పూర్‌లో 22 క్యారెట్ల ధర రూ.48,250, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయలుగా, విశాఖ పట్నంలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయలు, 24 క్యారెట్ల ధర 52,640రూపాయలుగా నమోదైంది. అమరావతిలో 22 క్యారెట్ల ధర 48,250 రూపాయల, 24 క్యారెట్ల ధర 52,640 రూపాయల మేర నమోదయ్యాయి.



# 'హెచ్‌డిఎఫ్‌సి'ల విలీనంలో పెరుగుతున్న జాప్యం




**ముంబై, నవంబరు 26:** హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి దేశ కార్పొరేట్ చరిత్రలో విలీనం కానున్న విషయం విదితమే. అయితే ఈ విలీనానికి మరో 8 నుంచి 10 నెలల సమయం పట్టే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి హెచ్‌డిఎఫ్‌సి ఛైర్మన్ దీపక్ పరేఖ్ విలీనంపై ఓ ప్రకటన చేశారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు తన ఫ్లాగ్‌షిప్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌తో విలీనాన్ని వచ్చే యేడాది సెప్టెంబర్ నాటికి పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం షేర్‌హోల్డర్ల ఆమోదం కోసం హెచ్‌డిఎఫ్‌సి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశాయి. ఈ సమావేశంలో విలీనంపై చర్చించారు. 2022 ఏప్రిల్ 4న విలీనం ప్రకటన రాగా ఈ రెండు కంపెఈనల విలీనానికి 12 నుంచి 18 నెల సమయం పట్టొచ్చని తెలిపాయి. గత పద్ధతులు, గత ట్రెండ్‌లను పరిగణనలోకి తీసుకుంటే విలీన తేదీ ప్రకటించడానికి సుమారు 8 నుంచి 10 నెలల సమయం పడుతుందని మేము నమ్ముతున్నామని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ శశిధరన్‌జగదీశన్ చెప్పారు. హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్ మెరుగైన మూలధన సమృద్ధి నిష్పత్తి ద్వారా ఈ విలీనం కొత్త సంస్థ మూలధన సమృద్ధి నిష్పత్తిని 0.20నుంచి 0.30 శాతం పెంచడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. హెచ్‌డిఎఫ్‌సికి చెందిన 1.61లక్షలమంది ఉద్యోగుల జాబితాలో 3,500మందికిపైగా ఉద్యోగులు చేరుతారని, కొద్దిమంది మినహా దాదాపు హెచ్‌డిఎఫ్‌సిలోని 508 శాఖలు కూడా విలీనం కానున్నాయని తెలిపారు.

# డిసెంబర్‌లో బ్యాంకు సెలవులు

**న్యూఢిల్లీ, నవంబరు 26:** ప్రతి నెలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్యాంకుల సెలవులను ప్రకటిస్తుంటుంది. బ్యాంకు లావాదేవీలు జరిపే వినియోగదారులు ముందస్తుగా సెలవులను గమనించి ప్లాన్ చేసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు సెలవులను గమనించి ముందస్తు ప్లాన్ చేసుకోవడం ద్వారా మీ సమయం వృధా కాకుండా ఉంటుంది. వచ్చే నెల డిసెంబర్‌లో 13 రోజుల పాటు బ్యాంకులు మూసి ఉండనున్నాయి. బ్యాంకులు మూసి ఉన్నా ఆన్‌లైన్ సర్వీసు కొనసాగుతోంది. ఇంటర్నెట్ బ్యాంకింగ్, యుపిఐద్వారా చేసే పని సులభంగా చేయవచ్చు. 4 ఆదివారాలు కాకుండా, డిసెంబర్‌లో వచ్చే సెలవుల్లో రెండవ, నాలుగవ శనివారాలు కూడా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంకు ప్రతి నెలా బ్యాంకుల సెలవులు జాబితాను విడుదల చేస్తుంటుంది. డిసెంబరు 3 శనివారం సెయింట్ జేవియర్స్ ఫీస్ట్, గోవాలో బ్యాంకు మూసివేత. డిసెంబర్ 4 ఆదివారం. డిసెంబరు 10 రెండో శనివారం దేశ వ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబరు 12 సోమవారం పా-టాగన్ నెంగ్మింజ సంగం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 18 ఆదివారం. డిసెంబర్ 19 సోమవారం గోవా విమోచన దినం, గోవాలో బ్యాంకులు బంద్. డిసెంబరు 24 నాలుగవ శనివారం దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసి ఉంటాయి. డిసెంబర్ 25 ఆదివారం. డిసెంబరు 26 సోమవారం క్రిస్మస్, లాసంగ్, నమ్సంగ్-మిజోరం, సిక్కిం, మేఘాలయలో సెలవు. డిసెంబరు 29 గురువారం గురు గోవింద్ సింగ్ జి పుట్టిన రోజు ఛండిగఢ్‌లో బ్యాంకు మూసివేత. డిసెంబరు 30 శుక్రవారం యు కియాంగ్ నంగ్బా మేఘాలయలో సెలవు. డిసెంబరు 31 శనివారం నూతన సంవత్సర వేడుకలు మిజోరంలో సెలవు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.